


# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

గురువారం 23-10-2025 పేజీలు: 20











# ఎముకలు బలహీనపడితే ప్రమాదమే



**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** శరీరంలో ఎముకలు బలహీనపడితే శరీరంలో లైకల్యాలకు దీరితీసే ప్రమాదం ఉందని గీతం ఆసుపత్రి జిమ్సర్ వైద్యనిపుణులు పేర్కొన్నారు. ఆస్టియొఫోరోసిస్ గా వైద్యపరిభాషలో పిలిచే ఎముకల వ్యాధిపై గీతం ఆసుపత్రి, జిమ్సర్ ఆధ్వర్యంలో బుధవారం తేది 22.10.2025న నిర్వహించిన ఉచిత వైద్య శిభిరంలో వైద్యులు ప్రసంగించారు. గీతం ఆసుపత్రి ఆర్థోపెడిక్ విభాగం నిపుణుడు డాక్టర్ హరీష్ మాట్లాడుటూ ఏటా తమ విభాగంలో చికిత్సకు వచ్చే 20 శాతం మందిలో ఎముకల వ్యాధి (ఆస్టియొఫోరోసిస్) ని గుర్తించి చికిత్స అందిస్తున్నామన్నారు. వృద్ధులలో 37 శాతం మంది, మహిళలలో 33.1 శాతం మంది దేశంలో ఈ వ్యాధి కారణంగా ఎముకలు బలహీనపడి పెళుసుగా మారడాన్ని గుర్తించారని తెలిపారు. వైద్యులను సకాలంలో సంప్రదించడం ద్వారా వ్యాధి తీవ్రత పెరగకుండా చూడవచ్చునని ఆయన వెల్లడించారు.ప్రపంచ ఆస్టియొఫోరోసిస్ దినోత్సవ సందర్భంగా గీతం ఆసుపత్రి తో పాటు నగరంలోని పెదజాలరి పేటలో గల పట్టణ ఆరోగ్య కేంద్రంలోనూ ఉచితంగా ఎముకల కు ఉచిత పటుత్వ పరీక్షలు బోన్ మినరల్ డెన్సిటీ నిర్వహించారు. దాదాపు లంద మందికి పైగా ఈ శిభిరాలకు హాజరయ్యారు.

# సిబ్బంది కొరతను అధిగమించే చర్యలు

**- ప్రజారోగ్య సంరక్షణే ఫుడ్ సేఫ్టీ అధికారుల లక్ష్యం కావాలి**

**- శాసన సభాపక్ష ఫిర్యాదుల కమిటీ ఛైర్మన్ రఘురామ కృష్ణరాజు**

**- త్వరలో విశాఖపట్టణం ప్రాంతీయ లేబొరేటరీ**



**విశాఖ సిటీ, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** ప్రజారోగ్య సంరక్షణకు అనుగుణంగా ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని బలోపేతం చేస్తున్నట్లు శాసన సభాపక్ష ఫిర్యాదుల కమిటీ కృషి చేస్తుందని కమిటీ ఛైర్మన్, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు పేర్కొన్నారు. విశాఖపట్టణం జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ లో అధికారులతో సమావేశమై వివిధ అంశాలపై చర్చించిన శాసన సభాపక్ష కమిటీ చర్చించింది. అనంతరం ఛైర్మన్ మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని బలోపేతం చేయడంపై సమీక్షించిన అంశాలన్నీ శాసనసభ స్పీకర్, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. రాష్ట్రంలో ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచేందుకు, ఆహార భద్రత ప్రమాణాలను పెంచేందుకు ఉద్దేశించిన రెండు కీలక అంశాలపై కమిటీ అధికారులతో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. ఫుడ్ సేఫ్టీ విభాగంలో సిబ్బంది కొరత ఎక్కువగా ఉందన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రస్తుతం కేవలం 25% సిబ్బంది మాత్రమే ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత నాలుగు ల్యాబరేటరీలు ఇంకా పూర్తిస్థాయిలో పనిచేయడం లేదని, వాటిని యుద్ధ ప్రాతిపదికన ఆపరేషన్ లోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు. మంచినీరు, పాల ఉత్పత్తుల కల్తీని పరీక్షించేందుకు ల్యాబ్ సదుపాయాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. ఫుడ్ సేఫ్టీ ఇండెక్స్ లో ప్రస్తుతం దేశంలో 29వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని వచ్చే ఏడాది కనీసం 15వ స్థానానికి, ఆపై టాప్ 5 లోకి తీసుకురావాలని కమిటీ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. తక్షణ చర్యల్లో భాగంగా గ్రామ, వార్డు సచివాలయాలలో పనిచేస్తున్న అర్హత కలిగిన వారిని ఈ విభాగంలోకి తీసుకోవడం, ఖాళీల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయడంపై సమావేశంలో చర్చించామన్నారు. రాబోయే వారం పది రోజుల్లో అధికారులు సమర్పించే డీటెయిల్డ్ ప్రపోజల్ ను స్పీకర్‌కు ఇచ్చి, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఛైర్మన్ పేర్కొన్నారు.

హీమోఫీలియా అనే సమస్యతో బాధపడుతున్న కొద్దిమందికి చికిత్స అందించడంలో ఇబ్బందులు గుర్తించామని, ఈ చికిత్సను డేకేర్లోకి తీసుకురావడం, కేజీహెచ్ లో వసతులను మెరుగుపరచడంపై చర్చ జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కటి సుమారు రూ.50వేలు విలువ చేసే ఆర్.8, ఆర్.9 ఇంజెక్షన్లు, మోనో క్లోనల్ యాంటీబయోటిక్స్ ను ఉచితంగా అందిస్తున్నందున, వాటిని సమర్థవంతంగా నిర్వహించడంపై కేజీహెచ్ సూపరింటెండెంట్, డాక్టర్లతో చర్చించి తగిన ఆదేశాలిచ్చినట్లు ఛైర్మన్ వివరించారు. నవంబర్ మొదటి వారంలో విశాఖపట్నంలో మొట్టమొదటి రీజనల్ ఫుడ్ ల్యాబరేటరీ ప్రారంభం కానుందని, స్టాఫ్ రిక్రూట్‌మెంట్ గురించి కలెక్టర్‌తో మాట్లాడామని, విశాఖపట్నం అంతర్జాతీయ వేదికగా అభివృద్ధి చెందుతున్నందున, ఆ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రతి మూడు నెలలకు ఒకసారి పిటిషన్స్ కమిటీ సమావేశాలు విశాఖపట్నంలోనే నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఆహార కల్తీ నివారణ, ఫుడ్ సేఫ్టీని బలోపేతం చేయడంపై మీడియా వర్గాలు కూడా తమ అమూల్యమైన అభిప్రాయాలను, సూచనలను కమిటీ దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఫుడ్ సేఫ్టీకి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. సమావేశంలో కమిటీ సభ్యులు, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, కొణతాల రామకృష్ణ పాల్గొన్నారు.

# బంగారం వెండి ధరలు తగ్గుతాయని ముందే చెప్పిన ప్రముఖ జ్యోతిష్యుడు



**విశాఖపట్నం, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** జ్యోతిష్య శాస్త్రంలో నవగ్రహాల సంచారాన్ని పరిశీలన చేయగా 2025 నవంబర్ నేల నుంచి యుద్దాలు, గొడవలు సమస్యపోయి ప్రశాంత వాతావరణం నేల కోనే అవకాశాలు ఉన్నాయని రాబోయే గోచారం పరిశీలన ద్వారా తెలుస్తుంది అని ప్రముఖ వాస్తు మరియు జ్యోతిష్య పండితులు విశ్వకర్మ బ్రహ్మశ్రీ లక్కోజు శివరామ తెలిపారు. ఇది తాత్కాలికం అయినప్పటికి వెండి బంగారం. నిత్య అవసరాల సరుకులు ప్రజలకు అందుబాటులోకి రావచ్చును గతంలో నేను గ్రాము బంగారం 8 వేలు చిల్లర వున్నప్పుడు ఒక ఛానల్ ఇంటర్వ్యూ ద్వారా బంగారం వెండి పెరుగుతాయి చెప్పానని అలాగే 8 వేలు ఉన్న గ్రాము బంగారం 13 వేలు అయ్యిందని యుద్ధాలు తగ్గుతాయి అని శాంతి యుత పరిష్కార దిశగా అడుగులు పడతాయని తాను చెప్పినట్లు హమాస్'-ఇజ్రాయిల్ శాంతి ఒప్పందం జరిగినదని అలాగే రష్యా-ఉక్రెయిన్ శాంతి ఒప్పంద దిశగా అడుగులు పడే అవకాశాలు వుండవచ్చునని తద్వారా బంగారం వెండి ధరలు భారీగా తగ్గే అవకాశాలు ఉన్నాయని శివరామ ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసారు.

# 24 గంటల్లో అదృశ్యమైన బాలుడు కేసు ఛేదించిన పోలీసులు

**వన్ టౌన్ సీఐ జీడీ బాబు పరివేక్షణ లో కేసులో పురోగతి**

**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)**



విశాఖ పాత పట్నం పోలీసుల పనితీరు మరోసారి రుజువైంది. అదృశ్యమైన 15 ఏళ్ల బాలుడ కేసును 24 గంటల్లో ఛేదించారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బంది పనితీరు పై ప్రజలు..బాధితులు హర్షం వ్యక్తం చేశారు. బుక్కా వీధి చెందిన 15 ఏళ్ల బాలుడు ఇంట్లో నుంచి అలిగి వెళ్లిపోయాడని వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీనితో సీఐ జి డి బాబు వెంటనే స్పందించి ట్రైనింగ్ ఎస్సై వినయ్ కుమార్ ఈ కేసుని అప్పగించారు.విచారణ మొదలు పెట్టిన పోలీసులు 24 గంటల్లో బాలుడిని అతను తల్లిదండ్రులకు అప్పగించారు.అదృశ్యమైన బాలుడు తిరిగి రావడంతో సీఐ జీడీ బాబు కు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేసారు.

# వాడబలిజ కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** వాడబలిజ కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాడబలిజ మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర హోంశాఖ మాత్యులు వంగలపూడి అనిత, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందిని టీ సాయి బలరాం తెలిపారు. తీర ప్రాంతంలో అధిక జనాభా కలిగిన సముద్రమే ఆధారంగా బతికే వాడబలిజ కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి తో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకోవడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు, మంత్రులను కలిసిన వారిలో రాష్ట్ర నాయకులు చింతకాయల ముత్యాలు, కోడ వెంకటరమణ, బొంది కాశీ విశ్వనాథ్, గోసాల తాతారావు, తిత్తి సాయబలం, మెరుగు నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# వార్డు సమస్యలు పరిష్కరించాలని మేయర్ కి వినతి

**●శారదనగర్ కాలనీ త్రాగునీటి సమస్యలు పరిష్కారం కొరకు వాటర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలి**

**●రాజీవ్ గృహకల్ప కాలనీ లో ప్రధాన రహదారులను పునరుద్ధంచాలి**

**●ఎన్టీఆర్ హుదూద్ కాలనీలా త్రాగునీటి సమస్యకు పరిష్కారానికి పైప్ లైన్ లు వేయాలి ●5 వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత**



**మధురవాడ, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** వార్డు లో త్వరితగతిన చేపట్టవలసిన అభివృద్ధి పనులకు వెంటనే నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు కు కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు మొల్లి హేమలత బుధవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వార్డు లో పూర్తిగా పాడైపోయిన ప్రధాన రహదారుల న్నిటినీ వెంటనే పూర్తిచేయాలని అలాగే శారద నగర్ కాలనీలో కొండ పై భాగంలో ఉండే నివాసితులకు త్రాగునీరు చేరు కోవడం లేదని కావున వెంటనే కొండ పై భాగంలో వాటర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని, ఎన్టీఆర్ హుదూద్ కాలనీ ప్రజలకు స్వచ్ఛమైన జీవీఎంసీ త్రాగునీరు అందించడానికి వెంటనే పైప్ లైన్ లు వేయవలసిన అవసరం ఉందని, శివశక్తి నగర్ కాలనీ చివరన వర్షపు నీరు పోయే విధంగా అక్కడ విఆర్సిసి కాలువను నిర్మించాలని, వార్డులో దశాబ్దాల క్రితం వేసిన రోడ్డులను కాలువలను త్వరితగతిన పునర్నిర్మించాల్సిన అవసరం ఉందని, రాజీవ్ గృహకల్ప కాలనీలో యుజీడీ సమస్యను వెంటనే పరిష్కరించాలని తదితర అంశాలను వివరిస్తూ మేయర్ పీలా శ్రీనివాసరావు కు వినతి పత్రం అందజేశారు. వెంటనే మేయర్ స్పందించి సంబంధిత అధికారులకు ఈ వార్డు అభివృద్ధి పనులపై వెంటనే అంచనాలు సిద్ధం చేసి పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారని కార్పొరేటర్ హేమలత తెలియ జేశారు.

# సిఐఐ భాగస్వామ్య సదస్సుకు నగరాన్ని సుందరీకరించండి

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ రోడ్డు, సిరిపురం రోడ్డు, భాగస్వామ్య సదస్సు జరుగు ప్రధాన వేదిక ప్రాంతం, శాంతి ఆశ్రమం లాసెన్స్ బే కాలనీ ప్రధాన కాలువ, పార్క్ హోటల్ జంక్షన్, వైఎంసిఏ, ఆర్కే బీచ్ జంక్షన్ , ఆర్కే బీచ్ ప్రాంతం తదితర ప్రాంతాలలో రోడ్లు, ఫుట్పాతులు మరమ్మతులు, పెయింటింగులు, సెంటర్ మీడియన్లు, ఐలాండ్ లలో పచ్చదనం, అభివృద్ధి, లైటింగ్, వాల్ పెయింటింగ్స్ తదితర పనులను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తో కలిసి పర్యటిస్తూ పరిశీలించారు. ఈ పరిశీలన అనంతరం ప్రధాన కార్యదర్శి విశాఖ జిల్లా కలెక్టర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ , ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రాజశేఖర్, జీవీఎంసీ, వీఎమ్ఆర్డిఏ ఉన్నతాధికారులు, జోనల్ కమిషనర్లతో కలిసి వి ఎం ఆర్ డి ఎ కార్యాలయం సమావేశం మందిరంలో సి ఐ ఐ భాగస్వామ్య సదస్సు అభివృద్ధి పనులు, జీవీఎంసీ, వి ఎం ఆర్ డి ఎ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ప్రధాన కార్యదర్శి భాగస్వామ్య సదస్సు పనుల వివరాలను తెలుపమని కోరగా జీవీఎంసీ కమిషనర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నవంబర్ 14,15 తేదీల్లో నిర్వహించనున్న సదస్సుకు సంబంధించి సిటీ బ్యూటిఫికేషన్ కమిటీ ఏర్పాటు చేశామని, అవసరమైన చోట పలు రోడ్లను కొత్తగా ఏర్పాటు చేయడం, కొన్ని రోడ్లను, ఫుట్పాత్లను, సెంటర్ మీడియన్లను, ట్రాఫిక్ ఐలాండ్ లను , రోడ్డు లేన్ మార్కింగ్, లైటింగ్, పెయింటింగు, వాల్ పెయింటింగ్, హార్టికల్చర్ పనులను, అవసరమగు మరమ్మత్తు పనులను చేపట్టడం జరిగిందని, సదస్సు ప్రధాన వేదిక పార్కింగ్ స్థలాల్లో, ఆవరణలో మొబైల్ టా టాయిలెట్లను , నీటి సరఫరాను, గార్బేజు, డంపర్ బిన్నులను, మూడు షిఫ్ట్ లలో వర్కర్లను ఏర్పాటు చేయడం జరిగినదని, బీచ్ తీర ప్రాంతంలో స్వీపింగ్ మిషన్లను ఏర్పాటు చేశామని అక్టోబర్ నెలాఖరుకు అన్ని పనులను పూర్తి చేస్తామని ప్రధాన కార్యదర్శి కి కమిషనర్ వివరించారు.

# గూగుల్ డేటా సెంటర్‌పై రాజకీయ రగడ

⇨ గూగుల్ డేటా సెంటర్ రాకతో విశాఖ రూపు రేఖలు మారతాయి ఎన్డీయే పక్షం ⇨ డేటా సెంటర్ రాకలో కలుషితం కానున్న వాతావరణం విపక్షం ⇨ గూగుల్ రాకతో లక్షల ఉద్యోగాలు కల్పన అధికారపక్షం ⇨గూగుల్ డేటా లో డేటా తప్ప ఉద్యోగాలు సున్నా విపక్షం ⇨విశాఖ లో వేడెక్కిన గూగుల్ డేటా రాజకీయం ⇨అన్ని విధాలుగా తిప్పికొడుతున్న కూటమి పార్టీ పెద్దలు ⇨గూగుల్ డేటా సెంటర్ ను నిరశిస్తున్న అమెరికా వాసులు




6వ పేజీలో

## క్రీడా పోటీలలో సత్తా చాటిన సెవెంత్ డే అడ్వెంటిస్ట్ హై స్కూల్ విద్యార్థులు

☆ బెస్ట్ డిస్ప్లేన్ అవార్డు సొంతం చేసుకున్న సెవెంత్ డే స్కూల్
☆ అండర్ 17 ఫైనల్లో ఖోఖో లో విజయం సాధించిన విద్యార్థిని లు




6 లో

(విశాఖ స్పోర్ట్స్ : మేజర్ న్యూస్)

ఎస్ జి ఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలలో ఎం వి పి కాలనీకి చెందిన సెవెంత్ డే అడ్వెంటిస్ట్ హై స్కూల్ విద్యార్థులు తమ సత్తా చాటారు. కోచ్ శశి భూషణ్ మరియు భవానీ పర్యవేక్షణలో ఈ స్కూలు విద్యార్థులు సుమారుగా అన్ని క్రీడాంశాలలో అద్భుతంగా రాణించారు. అటు స్కూల్ యాజమాన్యం ఇస్తున్న ప్రోత్సాహంతో విద్యార్థులు క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ స్కూలుకు మరింత గుర్తింపును తీసుకువచ్చారు. బెస్ట్ డిస్ప్లేన్ అవార్డు సొంతం చేసుకున్నారు. దీనితో స్కూల్ ప్రత్యేకతను పెంచారు. ఈ క్రీడా ల్లో సెవెంత్ డే స్కూల్ విద్యార్థి విద్యార్థినిలు దాదాపు పలు క్రీడా లో విజయం సాధించారు. ఈ క్రీడా పోటీలలో జిల్లాల గల అనేక స్కూల్స్ పోటీపడిగా సెవంత్ డే స్కూల్ విద్యార్థులు అన్ని స్కూలు విద్యార్థులతో సుమారుగా అన్ని క్రీడా అంశాలలో పోటీపడి అద్భుత ప్రతిభ పాటవాలను ప్రదర్శించి తమ స్కూలుకు ప్రతిష్టాత్మక గుర్తింపు తీసుకువచ్చారు.

## సైబర్ నేరగాళ్లపై సీపీ ఉక్కు పాదం..



● సిపి ఆదేశాలతో జల్లెడ పడుతున్న సైబర్ క్రైం పోలీసులు ● పక్కా సమాచారంతో పోలీసుల దాడులు ● అనేకమంది అంతరాష్ట్ర కెట్టుగాళ్ళు కు అరదండలు ●ఎక్కువ డబ్బు ఆశ చూపి జనాలను మోసగిస్తున్న నేరగాళ్లు ●తాజాగా మరో నలుగురు బెట్టింగ్ నిర్వాహకుల సహాయకుల అరెస్టు ● లోతుగా విచారణ చేస్తున్న పోలీసులు ●మరి కొందరి నేరగాళ్ల కోసం వేట.. ●సైబర్ క్రైం పోలీసుల పనితీరు పై సీపీ హర్షం

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్ యాప్స్ వంటి సైబర్ నేరాలపై పోలీసులు ఎప్పటికప్పుడు ప్రజలను హెచ్చరిస్తున్నప్పటికీ సైబర్ నేరస్తుల చేతిలో ప్రజలు మోసపోవడం జరుగుతుంది. సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడినవాళ్లు తామ మోసపోయామని తెలిసిన తర్వాత పోలీసులను ఆశ్రయించడం జరుగుతుంది. బ్యాంక్ ఖాతా,ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు ఇలాంటి వివరాలు సైబర్ నేరస్థులకు చెప్పి చాలామంది మోసపోతున్నారు.

ఆశ చూపిస్తే వాటికి ఆకర్షితులు అవుతున్నారు. (తరువాయి 6వ పేజీలో)

## బంగ్లా బందీలుగా 8 మంది విశాఖ మత్స్యకారులు..!

- ఫిషింగ్ హార్బర్ లో ఎంపీ శ్రీ భరత్ ముందు కుటుంబ సభ్యుల కన్నీటి పర్వం



**విశాఖపట్నం, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం కేంద్రంగా వేట సాగిస్తున్న ఫిషింగ్ బోటు ఐఎన్డీ-ఏపీ- వీ5-ఎంఎం 735 ఈ నెల 13వ తేదీన ఫిషింగ్ హార్బర్ నుండి 8 మంది సిబ్బందితో చేపల వేటకు సముద్రంలోకి వెళ్ళింది. ఢిగా ఏరియా సమీపంలో చేపలు పడుతుండగా ప్రధాన ఇంజిన్ మరమ్మతుకు లోనైంది. అధిక గాలి మరియు సముద్రం ఉబ్బిన కారణంగా పడవ సిబ్బంది యాంకర్‌ను దింపారు, ఆపై అధిక గాలి మరియు నీటి ప్రవాహం కారణంగా పడవ బంగ్లాదేశ్ బోర్డర్ వైపునకు వెళ్ళింది. (తరువాయి 6వ పేజీలో)

## సిఐఐ భాగస్వామ్య సదస్సుకు నగరాన్ని సుందరీకరించండి



■ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి ■ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

అంతర్జాతీయ వేదికగా విశాఖలో త్వరలో జరుగనున్న సిఐఐ భాగస్వామ్య సదస్సు కు విశాఖ నగరాన్ని సుందరీకరించాలని, సంబంధిత అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విశాఖ నగరానికి విచ్చేసి భాగస్వామ్య సదస్సుకు సంబంధించిన అభివృద్ధి పనులను విమానాశ్రయం రోడ్డు, నేషనల్ హైవే, తాటి చెట్ల పాలెం జంక్షన్ నుండి రైల్వే న్యూ కాలనీ, తెలుగు తల్లి ఫ్లైఓవర్ వంతెన మీదుగా, (తరువాయి 2వ పేజీలో)




## కొత్తగా ఉపాధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి : ఏపిడి రమామణి



**బొబ్బిలి, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకంపై స్థానిక ఏపీ డి రామామణి స్థానిక ఎంపీడీవో రవికుమార్ ఆధ్వర్యంలో ప్లానింగ్ ప్రాసెస్ పై సమావేశం బుధవారం నిర్వహించారు. అందు ఎక్కడెక్కడ ఉపాధి పనులు కొత్తవి పెట్టవలసినవి పై సూచనలు జారీ చేయడమైనది. అదేవిధంగా ప్లానింగ్ ప్రాసెస్ త్వరితగతిని పూర్తి చేయవలసింది గా ఏపిడి మేడం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పి. రవికుమార్, ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ మద్యానికి కళ్లెం.. సురక్ష యాప్..

### – అక్రమ మద్యపాన నివారణే ప్రభుత్వ ధ్యేయం

### – ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ బంగార్రాజు



**భోగాపురం, అక్టోబర్ 22: మేజర్ న్యూస్ : కల్తీ మద్యానికి కళ్లెం వేసేందుకు** కూటమి ప్రభుత్వం ఒక ప్రత్యేక యాప్ అందుబాటులో తీసుకొచ్చిందని ఏపీ మార్ఫ్డ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు తెలియజేశారు. భోగాపురం మండల కేంద్రంలో వైన్ షాప్ వద్దకు వెళ్లి అక్రమ మద్యపాన నివారణ కొరకు ప్రజా భద్రత ప్రచార కార్యక్రమంలో భాగంగా మద్యం నాణ్యతను యాప్ ద్వారా స్కాన్ చేసి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో భోగాపురం మండల పార్టీ అధ్యక్షులు శ్రీ కర్రోతు సత్యన్నారాయణ, క్లస్టర్ ఇంచార్జిలు పిడుగు తోటరావు, దాసరి అప్పలస్వామి, ఏఎంసీ డైరెక్టర్ గరి వెంకటరమణ, ఎంపీటీసీ ప్రతినిధి కోరాడ తాతారావు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ బొడ్డ హరిబాబు, తెలుగు యువత లోకేష్ బాబు, యూనిట్ ఇంచార్జి రమణబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

## బాధితునుకు ఆర్థిక సాయం అందించిన బేబీ నాయన



**తెర్లాం, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ :** ఇటీవల బొంగు పేటలో పిడుగు పాటుకు గురై ఆవు మృతి చెందిన సంఘటన తెలిసిందే బాధితుడు మరిచర్ల ఆదినారాయణ కు బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ ఆర్ కె కె రంగారావు బేబీ నాయన బుధవారం తన ఇంటికి వెళ్లి 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుందో లేదో తెలియదు గాని ఆపద జరిగిన ప్రమాదంలో నష్టపోయిన క్షణాల మీద హాజరై ఆ కుటుంబాన ఓదార్చడమే కాకుండా ఆర్థిక సాయం అందజేస్తున్న ఏకైక ఎమ్మెల్యే మన బేబీ నాయనా అని చెప్పక తప్పదు. ఇవే కాకుండా ఆరోగ్య సమస్యలతో అనేక విధాలుగా బాధపడుతున్న ఎన్నో బాధిత కుటుంబాలును కాపాడేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కోట్ల రూపాయలు ఆర్థిక సాయాన్ని మంజూరు చేయించి ఆ కుటుంబాన్ని ఆదుకునే ఘనత మన బేబీ ఆయనకే దక్కుతుంది అనడంలో ఏమాత్రం సందేహం లేదు. బొబ్బిలి నియోజకవర్గ ప్రజలు ఎంతో అదృష్టవంతులు బొబ్బిలి రాజ వంశీయులలో అతి చిన్న వయసులో ప్రజాసేవ చేయడంలో ఆదుకోవడంలో అన్నింట మిన్నగా ఉన్న మన బేబీ నాయన సేవల ప్రశంసనీయం .ఇది రాష్ట్రమంతటా నలుమూలల వ్యాపించిన విషయమని చెప్పక తప్పదు.

ఈ సందర్భంగా బాధ్యత కుటుంబాన్ని ఓ దార్చి ప్రభుత్వం నుంచి ఏ విధమైన నష్టపరిహారం వస్తుందో దానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన ఆ పాడి రైతు యజమానికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన వెంట బొబ్బిలి ఏఎంసి చైర్మన్ నర్సిపల్లి వెంకట నాయుడు అలాగే తెలుగు యువత రాష్ట్ర వాణిజ్య విభాగాల కార్యదర్శి నర్సుపల్లి వెంకటేశ్వరరావు తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అమరపు సురేష్ పలు గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు అతని వెంట ఉన్నారు.

# సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

### – వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మహంతి



**నెల్లిమర్ల, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ :** ఆరోగ్య రంగంలో వస్తొన్న నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సెంచూరియన్ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి పిలుపునిచ్చారు. బుధవారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఎక్స్ ప్లోరింగ్ ఇన్నేవేషన్స్ ఇన్ ఇమేజింగ్ అండ్ కార్డియేవాస్క్యులర్ కేర్ 2025 అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సును ఆయన లాంఛనంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు సాంకేతికతలో వస్తొన్న మార్పులను తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా న్యూక్లియర్ మెడిసిన్ అండ్ రేడియాలజీ నిపుణురాలు డాక్టర్ బి.వసుంధర మాట్లాడుతూ రేడియాలజిలో తీసుకోవాల్సిన భద్రత, రేడియోగ్రాఫిక్ పరీక్షలు తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరో వక్త డాక్టర్ బొడ్డపాటి ప్రశాంత్ అప్లికేషన్స్ ఆఫ్ న్యూక్లియర్ మెడిసిన్ ఇమేజింగ్ మోడాలిటీస్ అనే అంశంపై వివరించారు. స్విమ్స్ నుంచి వచ్చిన మరో వక్త డాక్టర్ బోధరాజు సూర్య రేఖ-ఎక్స్‌రే ఇమేజింగ్ మోడాలిటీస్ మీద వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, డిప్యూటీ రిజిస్ట్రార్, రేడియాలజీ విభాగాధిపతి డాక్టర్ ఆసిఫ్, డీన్ విజయ్ బాబు, డాక్టర్ నూకరాజు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సబ్జెక్టు ఉండదు.. ఏదో మాట్లాడాలి ఇది వైసీపీ తీరు : కళా



**చీపురుపల్లి, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ :** ఏ సబ్జెక్టు పై మాట్లాడాలో తెలియక ఏదో ఒకటి మాట్లాడాలని నక్కలు వరడలుగా మారిన చందాన వైసీపీ నాయకులు అరుస్తున్నారని శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు విమర్శించారు. చీపురుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం స్థానిక కల్యాణమండపంలో ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఇదేళ్ల లో విశాఖ, రాష్ట్రాభివృద్ధికి, వైసీపీ నాయకుడు జగన్ ఏమీ చేసాడని, ఇప్పుడు వస్తున్న పెట్టుబడులను చూసి ఓర్వలేక ఏదో ఒక రకంగా ప్రశ్నిద్దామని చూస్తున్నరన్నారు. సొంత తల్లి, చెల్లికి చూడలేని జగన్ ఇక రాష్ట్ర ప్రజలకి ఏం చేస్తారని ప్రశ్నించారు. విశాఖ ను అభివృద్ధి చెయ్యకపోగా ఋషి కొండకు గుండుగీయించి భార్య పిల్లలతో ఉండేందుకు రూ.450 కోట్ల ప్రభుత్వ నిధులతో భవంతిని నిర్మించుకున్న జగన్ రోకలి పై తలపాగా చుట్టాలని చూస్తున్నారంటు ఎద్దేవా చేశారు. విశాఖలో రూ.8 లక్షల కోట్లతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో సుందర నగరంగా అభివృద్ధి చెందడంతో పాటు రాష్ట్రానికి ఆదాయం, లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. చంద్రబాబు సంఖస్థాపన చేసిన విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఇదేళ్లలో జగన్ ఎందుకు పూర్తి చెయ్యలేకపోయారన్నారు. మరో ఏడాదిలో ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి వస్తుందన్నారు.

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు మాట్లాడుతూ తాను నిర్మించిన మెడికల్ కళాశాలలను ప్రయివేటు పరం చేస్తున్నారని చెబుతున్న జగన్ అమరావతి లోని ఎయిమ్స్, మెడికల్ కళాశాలను ఎందుకు అభివృధి చెయ్యలేదని ప్రశ్నించారు. విశాఖపట్నం లో వస్తున్న గూగుల్ సంస్థ గోదాం అంటున్న వైసీపీ మరి ఇదేళ్ల కాలంలో జిల్లాకో గోదాం ఎందుకు తేలేకపోయిందన్నారు. మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు, టీడీపీ నాయకులు కె త్రిమూర్తులురాజు తదితరులు మాట్లాడారు. అనంతరం కమిటీ చైర్మన్ రేగాన రామారావు, వైస్ చైర్మన్ వి శ్రీరాములు, డైరెక్టర్ లతో ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో చీపురుపల్లి, గరివిడి మండలాల టీడీపీ, జనసేన నాయకులు రామచంద్రుడు, బలరాం, ఎస్ సురేష్ బాబు, వి శ్రీనివాసరావు, పెద్ది వెంకటేష్, మార్కెట్ కమిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావుని కొత్త కమిటీ ఘనంగా సత్కరించింది.

## ఘనంగా సాహసం స్వచ్ఛంద సంస్థ 9వ వారికోత్సవ వేడుకలు



**లక్కవరపు కోట అక్టోబర్ 22, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ లో సాహసం స్వచ్ఛంద సంస్థ 9 వ వారికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ విద్యాభివృద్ధి కోసం పాటుపడుతున్న సాహసం స్వచ్ఛంద సంస్థ చేస్తున్న పలు సేవాకార్యక్రమాలను ఎమ్మెల్యే కొనియాడారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ " సాఫ్ట్ వేర్ రంగంలో ఉంటూ సమాజ సేవ చేయాలనే లక్ష్యంతో మాచవరపు గణేష్ ఇలాంటి సంస్థని నడపడం అభినందనియమని కొనియాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను చదువులో రాణించే విధంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే సాహసం ట్రస్ట్ని ప్రారంభించడం మెచ్చుకొదగిన విషయంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. సాహసం స్వచ్ఛంద సంస్థ అధినేత మాచవరపు గణేష్ మాట్లాడుతూ " ఈరోజు దాదాపు 3 లక్షల రూపాయల వ్యయంతో కూడిన సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని అందులో భాగంగా స్పోర్ట్స్ 2024 -25 స్కాలర్షిప్, మెమంటోస్, సర్టిఫికెట్స్, మెడల్స్, ప్రాజెక్ట్ చైత్రలో భాగంగా లక్ష రూపాయలు, ప్రభుత్వ ఆసుపత్రి కీ ఫర్నిచర్, మారిక స్కూల్ మెటీరియల్ కొరకు 50,000 అలాగే ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి చేతులు పైన దత్తత తీసుకున్న పాఠశాలలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు..ఇటువంటి ఎమ్మెల్యే దొరకడం నియోజకవర్గ ప్రజలు చేసుకున్న అదృష్టమని సంస్థ చైర్మన్ గణేష్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ అధాడ మోహన్ రావు, వేణు గోపాల్ గారు, ఎం ఈ ఓ చలుమూరి కూర్మారావ్,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కూటమిపై అన్నివర్గాల్లో వ్యతిరేకత

**– ఇంటింటా రేషన్ పంపిణీ ఆగింది**
**– మద్యం పంపిణీ మొదలైంది**
**: డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య**




**నరసన్నపేట, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** జలుమూరు మండలం యలమంచిలి గ్రామంలో యలమంచిలి – అక్కురాడ క్లస్టర్ పరిధి అలాగే అల్లాడపేట గ్రామంలో అల్లాడ – అల్లాడపేట– సైరిగాం క్లస్టర్ పరిధి రచ్చబండ (కార్యకర్తలతో కృష్ణచైతన్య) కార్యక్రమం లో పాల్గొన్న యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య. ఈ కార్యక్రమం లో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా విఫలం అయ్యింది అని అన్ని వర్గాల్లో తిరుగుబాటు మొదలైందని అన్నారు . గ్రామాల్లో రేషన్ బండి ద్వారా ఇంటింటికి రేషన్ ఇచ్చే ప్రక్రియ నిలుపుదల చేసి కూటమి ప్రభుత్వం ఇంటింటికి మద్యం సరఫరా చేస్తుందని విమర్శించారు . ప్రతి గ్రామం లో బెల్ట్ షాపులు నిర్వహించి అధిక ధరలకు మద్యం అమ్మకాలు చేపడుతున్నారు అని అన్నారు . ప్రభుత్వ మెడికల్ కాలేజ్ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ వాన గోపి , జిల్లా ఉప అధ్యక్షులు బగ్గు రామక్రిష్ణ, జిల్లా కార్యదర్శి మెజ్జాడ శ్యామలరావు,మండల అధ్యక్షులు కనుసు సీతారాం,నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు ధర్మాన జగన్ మోహన్, మండల బూత్ కమిటీ అధ్యక్షులు పైడి విటల్ రావు ,మండల మహిళా అధ్యక్షురాలు తర్ర మాధవి,మండల ఆర్.టి.ఐ విభాగం అధ్యక్షులు పొన్నాడ ముసలి నాయుడు, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు నవిరి పోతయ్య, మండల క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ముకళ్ళ రాజారావు , మండల కల్చరల్ విభాగం అధ్యక్షుడు పిట్ట వరప్రసాద్ ,మండల ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు నాగం గిరిబాబు ,మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు బుద్దల శ్రీనివాస్,మండల రైతు విభాగ అధ్యక్షులు చెంచల జోగారావు, మండల పంచాయతీ రాజ్ అధ్యక్షులు బోర సింహాచలం,మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు దువ్వరపు ప్రసాద్ ,మండల సోషల్ మీడియా అధ్యక్షులు కర్రి అయ్యప్ప, మండల వికలాంగుల విభాగం అధ్యక్షులు రావాడ మురళి ,మండల వాలంటీర్ సెల్ అధ్యక్షులు పట్ట సుమతి ,సర్పంచ్లు కళ్యాణం చిన్నమ్మడు , ధర్మాన రమణమూర్తి , కూన వెంకటరమణ ,బుర్లె అసిరమ్మ , చల్ల రామమూర్తి నాయుడు,ఎంపిటిసి మెజ్జాడ భాస్కరరావు , మండల యూత్ ఉప అధ్యక్షులు కళ్యాణం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి నడుపూరు గోవింద , మాజీ ఎంపిటిసి సోమినేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచార ఆర్భాటం తప్ప అమలెక్కడ..?

**– తగ్గని రేట్లు ప్రశ్నించిన అధికారులు**
**– జీఎస్టీ 2.0 అమలులో అధికారుల నిర్లక్ష్యం**
**– ప్రభుత్వ ఆశయం, పేదల ఆశ తీరని సోద**
**– పర్యవేక్షణ కరువు వినియోగదారులకు బరువు**

**నరసన్నపేట, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జీఎస్టీ 2.0 సవరణ ద్వారా కేవలం రెండు రకాలైన స్లాబులు నిర్ణయించింది. దీనివల్ల సామాన్య ప్రజలకు మీరు జరుగుతుందని తగ్గించిన పనులు ప్రజలకు ఉపశమనం కలిగిస్తాయని జీఎస్టీ 2.0 పేరుతో అధికారులు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు సభలు సమావేశాలు నిర్వహించి ప్రచార ఆర్భాటం చేశారు. దీంతో ప్రజలు తమ వినియోగ వస్తువులపై ఎంతో భారం తగ్గుతుందని కొంత ఉపశమనం కలుగుతుందని భావించారు. వాస్తవంగా నరసన్నపేట పట్టణంలో జీఎస్టీ 2.0 ఫలాలు ప్రజలకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రచార ఆర్భాటంలో ఉన్న చొరవ అమలులో అధికారుల చూపడం లేదని భావం ప్రజల నుండి వ్యక్తం అవుతుంది. కొన్ని రకాలైన వస్తువులపై 18 శాతం, కొన్ని రకాల వస్తువులపై ఐదు శాతం జీఎస్టీ మాత్రమే నిర్ణయించింది. వాస్తవముగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గడిచిన నెల రోజుల క్రిందట సెప్టెంబర్ 22 నుండి స్లాబులు అమలు అవుతాయని చెప్పింది. దేశవ్యాప్తంగా ప్రజలందరికీ ముందే దీపావళి వచ్చిందంటూ కూటమి పాలకులు, అధికారులు రోజూ ఏదో ఒక ప్రచారాన్ని చేస్తూ జీఎస్టీ తగ్గటం నెలరోజుల ముందే దీపావళి వచ్చిందంటూ ప్రసంగాలు చేశారు. కానీ వాస్తవం చూస్తే అందుకు పూర్తి విరుద్ధంగా ఉందని వినియోగదారులు మండి పడుతున్నారు. ప్రజల ఆహార పదార్థాల విషయానికి వస్తే వీటిపై ఐదు శాతం జీఎస్టీ మాత్రమే వసూలు చేయాల్సి ఉండగా అది అమలు కావడం లేదు. ఎవరైనా ప్రశ్నిస్తే ఇది పాత స్టాక్ అని కొత్త స్టాకు వచ్చాక జీఎస్టీ అమలవుతుందని నెల రోజులుగా వినియోగదారులకు చెప్పుకోస్తూ దోచు కుంటున్నారు. అధికారులు తగ్గిన జీఎస్టీ 2.0 ను ఎందుకు తగ్గించడం లేదు అనే విషయాన్ని పరిశీలించవలసి ఉంది. జీఎస్టీ ప్రచార ఆర్భాటం చేసే పాలకులు అధికారులు వాటి అమలుపై దృష్టి సారించి ప్రజలకు మేలు కలిగేలా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. జీఎస్టీ అమలుపై అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగానే వినియోగదారులు భారీ ఎత్తున మోసపోతున్నారు. ఎక్కడ ఎటువంటి తగ్గింపు వినియోగదారులకు దక్కడం లేదు. ప్రచారంలో ఉన్న శ్రద్ధ అమల్లో చూపాలని, జీఎస్టీ అధికారులు వాణిజ్య సముదాయాలు, వ్యాపారాల నిర్వహించే కార్యకలాపాలపై దృష్టి సారించాలని ప్రజలు వేడుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం అందించిన జీఎస్టీ ఫలాలు సామాన్యుడికి అందేందుకు అధికారులు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.




## రద్దు చేసిన బస్ సర్వీసులు పునరుద్ధరించండి

**– ఆర్టీసీ కాంప్లెక్స్ లో సీపీయం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా**

**కొత్తూరు, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** రద్దు చేసిన ఆర్టీసీ బస్ సర్వీసులు పునరుద్ధరించి గ్రామీణ పాంతాలకు బస్ సౌకర్యం కల్పించాలని కోరుతూ బుధవారం ఆర్టీసీ కాంప్లెక్స్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం ఆర్టీసీ అధికారులకు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాదరావు ఆధ్వర్యంలో వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తూరు పరిసర గ్రామీణ ప్రాంతాలకు పల్లెవెలుగు బస్ సర్వీసులు లేకపోవడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అందువల్ల రద్దు చేసిన గ్రామీణ బస్ సర్వీసులు పునరుద్ధరించి ప్రజలకు బస్ సౌకర్యం కల్పించాలని నిరసన కారులు డిమాండ్ చేశారు. మహిళలకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం,రద్దు బస్ సర్వీసులు పునరుద్ధరిస్తే గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగం పడుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో చేసిన గొట్టిపల్లి –పాలకొండ , పూతికవలస –హడ్డు బంగి, ఆర్ కె పురం –అంగూరు, కడుము –శ్రీకాకుళం, కొత్తూరు –టెక్కలి, కొత్తూరు –పాతపట్నం, తదితర బస్ సర్వీసులు పునరుద్ధరించడం అత్యవసరమని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నేతలు నిమ్మక అప్పన్న , దుర్గారావు, జమ్మయ్య, రమేష్, గణపతి, సిటు నేతలు పనస రమేష్, సూర్యనారాయణ, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.






## మెట్ల ర్యాంపు నిర్మాణంలో జాగ్రత్త వహించాలి

**– పింక్ టాయిలెట్ ను పరిశీలించిన**
**: జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం, అక్టోబరు 22, మేజర్‌న్యూస్:** రోడ్డు వైపు ఉన్న మెట్ల నిర్మాణం చేసినపుడు జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. మహిళా కళాశాల వద్ద నిర్మిస్తున్న పింక్ టాయిలెట్ ను బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి ఆయన పరిశీలించారు. మరుగుదొడ్లుకు వచ్చే మహిళలకు పరిశుభ్రత పై పలు సూచనలు ఉండాలని ఆదేశించారు. మరుగుదొడ్లలో ఏర్పాటు చేసిన సీలింగ్, నిర్మాణం పనులను నిషితంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సూర్యచంద్రరావు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్, మౌలిక సదుపాయాల కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సంతృప్తి చెందేలా అర్జీల పరిష్కారంలి

**– రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు**
**– 'ప్రజాదర్బార్'లో వినతుల స్వీకరణలి**



**కోటబొమ్మాళి, అక్టోబరు 22, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన అర్జీలను ప్రజలు సంతృప్తి చెందేలా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఈ మేరకు మంగళవారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్'లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వచ్చిన వినతులు పరిశీలించి సంబంధిత అధికారులకు ఫోన్‌లో మాట్లాడి పలు సూచలను జారీ చేశారు. అధికారులు సమస్యను పరిష్కరిస్తారనే నమ్మకంతో ప్రజలు వినతులు సమర్పిస్తారని, అందుకు తగ్గట్టుగానే అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు పదే పదే అర్జీలు సమర్పించే అవసరం లేకుండా ఆయా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో పలుప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. గత ప్రభుత్వంలో ఐదేళ్లపాటు అనేక సమస్యలు పేరుకుపోయి ఇప్పుడు వాటి పరిష్కారం కోసం ప్రజలు పోటెత్తుతున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. ఐదేళ్లుగా ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో వస్తున్న విజ్ఞాపనలు చూస్తే అర్థమవుతోందని, తమ బాధలు చెప్పుకోవడానికి పెద్ద సంఖ్యలో వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, పీఏసీఎస్ ఛైర్మన్ వెలమల విజయలక్ష్మి, నాలుగు మండలాల తెలుగు దేశం పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరగాళ్లపై సీపీ ఉక్కు పాదం..

**(మొదటి పేజీ తరువాయి)**

సైబర్ మోసాలకు గురైతే వెంటనే పోలీసులను సంప్రదించకుండా తాత్సారం చేస్తున్నారు. చాలామంది తెలియక తమ వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవడం వల్ల అవి సైబర్ నేరగాలకు ఎర గా ఉపయోగపడతాయని పోలీసులు చెబుతున్నారు. పదేపదే ఫోన్ చేసి విసిగిస్తే మీకు అందుబాటులో ఉన్న పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు. మొబైల్ ఫోన్‌కు గుర్తు తెలియని నంబర్ల నుంచి ఫోన్ చేసి బ్యాంకు లోన్లు ఇప్పిస్తామని చెబితే నమ్మి మోసపోవద్దని హెచ్చరిస్తున్నారు.

**క్రికెట్ బెట్టింగ్ ముఠా సహాయకులని అరెస్ట్..**

తాజాగా క్రికెట్ బెట్టింగ్ కేసులో విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు కొందరని అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. వీరు అమాయకులను తప్పు త్రోవ వైపునకు మల్లిస్తున్నారు.వీరు బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహించకుండా భగ్నం చేసే కార్యక్రమంలో బాగంగా విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్. శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు ఇదివరకే కొంత మంది ముద్దాయిలని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించగా, లోతయిన దర్యాప్తు లో బాగంగా మరో నలుగురు ముద్దాయిలను అత్యంత సాంకేతిక నైపుణ్యంతో చాకచక్యం గా పట్టుకొని రిమాండ్ కి తరలించారు. జుడ్జి ఈ నలుగురికి 15 రోజులు జుడీష్యల్ రిమాండ్ విధించారు, వీరి వద్ద నుంచి బెట్టింగ్ కి వినియోగిస్తున్న మొబైలు ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**మాయమాటలతో ప్రజలను మోసగిస్తూ..**

అమాయక ప్రజలకు మాయ మాటలు చెప్పి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి,డబ్బుల ఆశ చూపించి,వాళ్ళ దగ్గర ఉన్న డబ్బు అంత ఖాళీ చేసే బెట్టింగ్ వెబ్ సైట్ లలో డబ్బు పెట్టేలాగా అలవాటు చేస్తూ జీవితాలను నాశనం చేస్తున్న వారిని అదుపు చేసే ప్రక్రియ లో భాగంగా విశాఖ సిటీ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్స్ చేంజ్ 666 అనే అక్రమ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు సమయంలో అదిక లాభాల ఆశతో అదే యాప్‌లో నిరంతరం బెట్టింగ్ ఆడుతూ, ఇతరులకు కూడా ఈ బెట్టింగ్ విధానం చెప్పి, తన స్వంత ఐడి ద్వారా ఇతరులను బెట్టింగ్‌లో పాల్గొనించేవారని నిర్ధారించుకొని ముద్దాయిలు అయిన

అనకాపల్లి, రాంబిల్లి మండలం, లోవపాలెం గ్రామానికి చెందిన గనగళ్ల బంగార్రాజు(31), విజయనగరం జిల్లా, దత్తి రాజేరు మండలం, భూపాల రాజపురానికి చెందిన మేడిశెట్టి రాజు( 38), గడిదేశి ఈశ్వరరావు ( 39) వ్యక్తుల పై పత్యేకమైన నిఘా పెట్టి, సాంకేతిక పరిజ్ఞానంతో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది.

**వెలుగులోకి మరికొంత సమాచారం..**

ఈ ముద్దాయిల ద్వారా మరి కొంత మంది బెట్టింగ్ నిర్వహిస్తున్న బుకీల గురుంచిసమాచారం వెలుగులోకి వచ్చింది, వారిని, బెట్టింగ్ ఆడుతున్నటువంటి జూదగాల్లను ప్రత్యేక బృందాల ద్వారా పట్టుకుని అరెస్టు చేయడం జరుగుతుందని పోలీసులు తెలియజేస్తున్నారు.ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ బెట్టింగ్లలో తక్కువ డబ్బుల పెట్టుబడికి ఎక్కువ లాభాలు వస్తాయని ప్రజలకు ఆశ చూపించి లక్షల రూపాయలు కొల్లగొట్టడం జరుగుతుందని, అందువలన ప్రజలెవరు కూడా బెట్టింగ్ గేమ్స్ జోలికి వెళ్ళకుండా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎవరైనా ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ బెట్టింగ్ నిర్వహించిన, నిర్వహిస్తున్న వారికి సహకరించిన, లేదా బెట్టింగ్ లో పాల్గున్న మీ పై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నారు. సైబర్ క్రైమ్ పిర్యాదుల కొరకు సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్, లేదా టోల్ ఫ్రీ నెంబర్: 1930 లేదా కమిషనర్ ఆఫ్ పోలీస్: 7995095799 వారికి కాల్ చేసి ఫిర్యాదు చేయగలరని తెలిపారు.

# క్రీడా పోటీలలో సత్తా చాటిన సెవెంత్ డే అడ్వెంటిస్ట్ హై స్కూల్ విద్యార్థులు



**(మొదటి పేజీ తరువాయి)**

అండర్ - 17 అబ్బాయిలు కేటగిరీ వాలీబాల్ లో - ఎం వశికర్, రాఘవ.. ఖో-ఖో లో- కె చరణ్ తేజ, జి సోహన్, ఎం సాత్విక్, జి అభిరామ్... బ్యాడ్మింటన్ లో ఎం వశికర్.. కబడ్డీ లో - బి రాఘవ, ఎల్ సత్య వర్ధన్, జి సోహన్..అథ్లెటిక్స్ లో 100 మీటర్ల జి సోహన్, 200 మీటర్లలో కె చరణ్ తేజ.. షాట్‌పుట్ - బి రాఘవ, వై క్రాంతి , డిస్కస్ త్రో - వశీకర్, సత్య వర్ధన్ లు రాణించారు.

అలాగే అండర్- 17 అమ్మాయిలు కేటగిరీ..వాలీబాల్ లో - కె అనిత గ్రేస్, బి యస్విని, హెఫిజిబా.. చెస్ లో- పిఎస్ ఎస్ లాస్య, అభినయ కీర్తి.. బ్యాడ్మింటన్ లో - కె అనిత గ్రేస్.. కబడ్డీ లో - ఓ పావని, ఎం అభినయ కీర్తి, జె ఇంద్రాక్షి.. అథ్లెటిక్స్ లో 100 మీ - కె అనితా గ్రేస్ , 200 మీ - కె అనితా గ్రేస్ అలాగే జె ఇంద్రాక్షి , షాట్‌పుట్ లో జె ఇంద్రాక్షి.. ఖో-ఖో లో కె అనిత గ్రేస్, ఆర్ శిరీష, జె జాష్మిత, జె ఇంద్రాక్షి, షేక్ ఫర్హా, బి థెరిసా, అభినయ కీర్తి, ఎ భవ్య, ఓ పావని, షేక్ అమీనా అద్భుత ప్రతిభ కనబరిచారు.

**విజేతలకు ప్రశంసలు..**

హై స్కూల్ స్తాయి గేమ్స్ లో వివిధ స్కూల్స్ తో పోటీపడి సుమారుగా అన్ని క్రీడ అంశాలలో అద్భుత ప్రతిభ కనబరిచిన సెవెంత్ డే అడ్వెంటిస్ట్ హై స్కూల్ విద్యార్థులకు పలువురు ప్రశంసలు అందజేస్తున్నారు. అటు చదువులోనూ రాణిస్తూ అలాగే కల్చరల్ ఈవెంట్స్ లలో రాణిస్తూ ఇటు క్రీడ అంశాలలో కూడా అద్భుత ప్రతిభ పాఠవాలను ప్రదర్శిస్తున్నారని పలువురు కొనియాడారు. ప్రతి గేమ్ లో కూడా ప్రత్యర్ధులను సమర్ధవంతంగా ఎదుర్కొంటూ వరుసగా విజయాలు సాధించారంటూ అటు స్కూల్ ప్రిన్సిపాల్ వి నవీన్ కుమార్, హెడ్ మాస్టర్ వి జాస్లిన్ అభినందనలు తెలియజేసారు.



# బంగ్లాదేశ్ బందీలుగా 8మంది మత్స్యకారులు...

**(మొదటి పేజీ తరువాయి)**

దీంతో పడవను బంగ్లాదేశ్ మెరైన్ పోలీసులు పట్టుకుని వారి అదుపులో ఉంచుకొన్నారు.ఈ నేపథ్యంలోబోటు ఓనర్ వడ్డాది సత్యనారాయణ బుధవారం రాత్రి విశాఖ హార్బర్ లో మాట్లాడుతూ పడవ బంగ్లాదేశ్ ప్రాంతానికి ఫిషింగ్ కోసం వెళ్లలేదని దురదృష్టవశాత్తు ఇంజిన్ మరమ్మతు కారణంగా పడవను బంగ్లాదేశ్ బోర్డర్ వైపుకు తిప్పారని పేర్కొన్నారు. అయితే ఆదేశ మెరైన్ పోలీసులు బోటును స్వాధీనం చేసుకొన్నారని సిబ్బందిని కూడా తమ కష్టడీలో ఉంచుకొన్నారని పేర్కొన్నారు. సిబ్బందితో పాటు బోటును విడిపించాలని ఆయన మత్స్యశాఖ అధికారులను కోరారు. పడవలో ఉన్న మత్స్యకారుల వివరాలు ఇలా ఉన్నాయి. మరుపిల్లి చిన్న అప్పన్న(డ్రైవర్) లస్కర్లు సురపతి రాము, మరుపిల్లి రమేష్, మరుపల్లి చిన్న అప్పన్న మరుపిల్లి ప్రవీణ్,నక్కా రమణ వాసుపిల్లి సీతయ్య,సూరాడ అప్పల కొండ ఉన్నారు.బోటు ఓనర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాష్ట్ర మరపడవల సంఘం తక్షణమే స్పందించింది.ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని, బంగ్లాదేశ్ ప్రభుత్వంలోని భారత రాయబారి ద్వారా పడవ మరియు సిబ్బందిని విడుదల చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ మేకనైజ్డ్ ఫిషింగ్ బోటు ఆపరేటర్స్ అసోసియేషన్ బుధవారం రాత్రి పార్లమెంట్ సభ్యులు ఎం. శ్రీ భరత్ ను కలిసి వాస్తవ పరిస్థితులను వివరించింది.దీనిపై భరత్ మాట్లాడుతూ ఈ విషయాన్ని విదేశీ వ్యవహారాల మంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామన్నారు.ఎంపీని కలసిన వారిలో అసోసియేషన్ అధ్యక్షులు మైలపల్లి లక్ష్మణరావు,ఉపాధ్యక్షులు గరికిన పరశురాముడు కార్యదర్శి మున్నం బాలాజీ మరియు సిబ్బంది కుటుంబసభ్యులు ఉన్నారు.తమ వారికోసం కుటుంబ సభ్యులు చేసిన రోదనలు మిన్నంటాయి.

# గూగుల్ డేటా సెంటర్ పై రాజకీయ రగడ

**విశాఖ సిటీ, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్:** విశాఖపట్నంలో అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు ఎపి ప్రభుత్వంతో ఒప్పందం వేళ అధికార పక్షం సంబరాలు చేసుకుంటూ ఉండగా విపక్షం మాత్రం డేటా సెంటర్ పేరుతో ప్రజల ఆస్తులు కట్టబెట్టడమే అంటూ పెదవి విరుస్తున్నారు. ఝిన వంతులు కూడా తలో ఆలోచనతో ఉన్నారు. ఇలా పలువురు పలు రకాల వాదనలు వినిపించడంతో ప్రజలు అయోమయంలో ఉన్నారు. గూగుల్ రాకతో అధికార పక్షం నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గూగుల్ డేటా గ్లోబల్ డేటా అంటూ పెద్దయెత్తున ప్రచారం చేస్తుంది. విపక్షం మాత్రం ఈ సెంటర్ పట్ల అమెరికాలో నిరసనలు మిన్నంటాయి ప్రజలు ఆలోచించాలని కోరుతుంది. మరికొంతమంది విపక్షనాయకులు తమ హయామం లోనే గూగుల్ డేటా సెంటర్ కు పునాదులు పడ్డాయి అంటున్నారు.

**మేధావి వర్గం:**

ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న మేధావి వర్గంలో కొంతమంది డేటా సెంటర్ పేరుతో వందల ఎకరాల భూములను అప్పనంగా కట్టబెట్టడం కాకుండా వేల కోట్ల రూపాయల రాయితీలు ఇవ్వడాన్ని తప్పుపడుతున్నారు. ఇన్ని రాయితీలు తీసుకున్న కంపెనీ యెన్ని ఉద్యోగాలు ఇస్తుంది.ఎక్కడవారికి ఇస్తుంది అని అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. మాజీ సిబిఐ డైరెక్టర్ జెడి లక్ష్మీ నారాయణ వంటివారు డేటా సెంటర్ రావడం వలన అందులు ఆనేక విభాగాలు ఉంటాయి. వాటిలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని చెబుతున్నారు. సెంటర్ రావడంతో చుట్టూ ఉన్న ప్రాంత అభివృద్ధితో పాటు పరిశ్రమ పై ఆధార పడ్డ చిన్నచిన్న పరిశ్రమలు రాబోతున్నాయని వాదన వినిపిస్తున్నారు.

**విపక్షం వాదన:**

డేటా సెంటర్ నిర్మాణం వలన చుట్టు ప్రక్కల గ్రామాలన్నీ రేడియేషణకు గురువుతాయని వాదిస్తున్నారు. డేటా సెంటర్ నుండి వెలువడిన వేడి సిగ్నల్ రేడియేషన్ తో అత్యధిక మంది రోగాల బారిన పడతారని వాదిస్తుంది. అమెరికాలో ప్రజలు అమాయకులేమి కారణి ఈ రేడియేషన్ కారణంగానే అక్కడ డేటా సెంటర్స్ ఏర్పాటును వ్యతిరేకిస్తున్నారని ఆ పార్టీ నేతలు చెప్పుకొస్తున్నారు. నాలుగు ఇండ్ల మధ్యలోనే ఒక సెల్ టవర్ యేర్పాటు చేస్తే గగ్గోలు పెట్టే మనం ఇంత 4పెద్ద డేటా సెంటర్ గ్రామాల మధ్య ఏర్పాటుచేయడం ప్రభుత్వానికి తగదని చెబుతున్నారు. చంద్రబాబు నాయుడు విజనరీ అనే డాంబికాలకు పోయి ప్రజల ప్రాణాలతో చెలగాటం అదొద్దని హెచ్చరిస్తున్నారు. డేటా సెంటర్ కోసం ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వం యెంత రేడియేషన్ వెలువడుతుంది. ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు యెన్ని వస్తాయి స్పష్టమైన అవగాహన లేదంటున్నారు. రేడియేషన్ ప్రభావం ఎన్నిగ్రామలపై ఉంటుందో కూడా చెప్పలేకపోతున్నారని విమర్శ చేస్తున్నారు.

**ఇప్పటికే స్థానిక నేతల భూ దందా:**

గూగుల్ డేటా సెంటర్ మాట ఏటున్నా దాని పేరు చెప్పి ఆనందపురం మండలం తర్లువాడా గ్రామంలో అమాయక ప్రజల భూములపై వ్యాపారం మొదలు పెట్టేశారు. డేటా సెంటర్ కు 300 ఎకరాల భూమి కావలసి ఉండగా రైతులకు యిచ్చిన డి పట్టా భూమి 170 ఎకరాల వరకు ఉందని మిగిలిన 120 ఎకరాల భూమికి నాయకులు పథక రచన చేసినట్లు అరోపణలు వినిపిస్తున్నాయి. యెటువంటి పట్టా కాని అక్రమ కాని లేని నేటికీ ప్రభుత్వ స్వాధీనంలో ఉన్న 120 ఎకరాల భూమికి కొంతమంది ఆక్రమణలో ఉన్నట్లు పాత తేదీలతో పోర్ సి, పన్ను రశీదులు తయారు చేసి నష్టపరిహారం బొక్కేయడానికి అధికార పక్షం నేతలు తయారయినట్లు గ్రామాల్లో ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు. చంద్రబాబు నాయుడు యే పని ఊరకే చేయరని ప్రతీ దానిలో నా అనే పదానికి పరమార్థం వెతుక్కుంటారని విపక్షం అంటుంది.

**ప్రజల అనుమానాలను నివృత్తి చేసే భాధ్యత ఎన్డీయేదే:**

అధికార పక్షం లో ఉన్న పనులను విపక్షం విమర్శించడం సర్వ సాధారణం. కానీ డేటా సెంటర్ నిర్మించ తలపెట్టిన చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పి తీరాలి. డేటా సెంటర్ వల్ల యెన్ని గ్రామాలు రేడియేషన్ ప్రభావంకు గురౌతాయి. విస్తీర్ణం యెంత. రేడియేషన్ ప్రభావం ఉంటే ఆయా గ్రామాల ప్రజల పరిస్థితి ఏంటీ అన్నది ప్రభుత్వం భరోసా కల్పించాలి. ఈ సెంటర్ లో స్థానిక గ్రామం,మండలం, జిల్లాలో ప్రజలకు యే మేరకు ఉద్యోగ కల్పన ఉంటుందో కూడా చంద్రబాబు తేట తెల్లం చెయ్యాలని ప్రజలు కోరుతున్నారు.




## స్పీకర్ అయ్యన్నపాత్రుడు ను మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నూతన నాయకులు



**నర్సీపట్నం, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** నర్సీపట్నంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరిన పలువురు ముఖ్య నాయకులు, బుధవారం నాడు ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ను మర్యాదపూర్వకంగా కలిశారు. స్పీకర్ ను కలిసిన వారిలో మున్సిపల్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మరియు కౌన్సిలర్ ఆదిలక్ష్మి, మాజీ వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్ నరసింహమూర్తి, మరియు వైసిపి సీనియర్ నాయకులు జి. నాగేశ్వరరావు ఉన్నారు. వారు తెలుగుదేశం పార్టీలో చేరిన సమయంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు లండన్ పర్యటనలో ఉండటం వలన, అప్పుడు ఆయనను కలుసుకోలేకపోయారు. ఈ నేపథ్యంలో స్పీకర్ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన అనంతరం, బుధవారం వారంతా వచ్చి ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ, పార్టీలోకి నూతనంగా చేరిన నాయకులను సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ సతీమణి కౌన్సిలర్ చింతకాయల పద్మావతి , టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయలు విజయ్ , మరియు టిడిపి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## వైసీపీ శవ, కుల రాజకీయాలు చేస్తుంది

**- జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర**



**నర్సీపట్నం, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** కందుకూరు ఘటనపై వైసీపీ శవ, కుల రాజకీయాలు చేస్తుందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఆరోపించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కందుకూరులో జరిగిన ఘటనను బూచిగా చూపించి ఉపముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ను ఏ1గా చేర్చాలని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఏ2గా, మంత్రి నారా లోకేష్ ను ఏ3గా చేర్చాలని వైసీపీ నాయకుడు జక్కంపూడి రాజా అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. శవరాజకీయాలతో వైసీపీ పార్టీ పుట్టిందని ఎద్దేవా చేశారు. అటువంటి పార్టీ చెప్పే మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కందుకూరు ఘటనను కులాలతో ముడి పెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఒక పక్క తండ్రి చనిపోయి భౌతికకాయం ఇంటికి కూడా చేరని పరిస్థితిలో ముఖ్యమంత్రి పదవి కోసం వైయస్. జగన్ సంతకాల సేకరణ చేసిన వ్యక్తి నుండి ఇలాంటి శవ రాజకీయాలు వచ్చాయన్నారు. కులాలు, మతాలు ప్రాంతాల వారిగా రాజకీయాలు చేయడంతోనే మీకు 11 సీట్లు ఇచ్చి ప్రజలు స్విస్తి పలకారని చెప్పారు. ఇప్పుడు కూడా అటువంటి శవ, కుల రాజకీయాలు చేయాలనుకుంటే భవిష్యత్లో మీ పార్టీ కనుమరుగయ్యే ప్రమాదం ఉందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పూడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శి అల్లాడ సురేష్, గొలుగొండ మండల పార్టీ అధ్యక్షులు గండెం దొరబాబు, చోద్యం పిఏసిఎస్ డైరెక్టర్ రేగుబల్ల సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కొణతాల చొరవతో తగరంపూడికి ఊరట

**రూ.కోటితో వారం రోజుల్లో వివిధ పనులకు శంకుస్థాపన**

**గ్రామంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం**

**- సర్పంచ్ యాదగిరి అప్పారావు**



**అనకాపల్లి, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలోని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ చొరవతో తగరంపూడి గ్రామానికి ఊరట లభించిందని సర్పంచ్ యాదగిరి అప్పారావు బుధవారం అన్నారు. తగరంపూడి గ్రామానికి కేంద్ర ప్రభుత్వం ఉత్తమ పంచాయతీగా అవార్డు, నగదు రూ.కోటి బహుకరించిందని ఆ నిధులతో గ్రామంలో సీసీ డ్రైన్లు, రోడ్లు తదితర వివిధ అభివృద్ధి పనులకు వారం రోజుల్లో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ శంకుస్థాపన చేయనున్నారన్నారు. సుమారు ఏడాది కాలముగా అధికారుల అలసత్వం, నిర్లక్ష్యం కారణంగానే అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, ఎమ్మెల్యే చొరవతో ఇకపై అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని, మోడల్ గ్రామంగా తగరంపూడిని తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా ఆయన తెలియజేసారు.

# రీసర్వే షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలి



**: జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి**

**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబరు 22, మేజర్‌న్యూస్:** జిల్లాలో రీసర్వే నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెవిన్యూ శాఖ పై సమీక్ష నిర్వహించారు. ఈ సవవేశంలో పి.జి.ఆర్.ఎస్., రీసర్వే, ఎం.ఎల్.సి.సి., ఐవిఆర్ఎస్, నీటితీరువా, కోర్టుకేసులు, సివిల్ సప్లయి, స్మార్ట్ కార్డు పంపిణీ, ఆర్ఒఆర్ కోర్టు, దీపం-2 పథకం రీ పేమెంటు, ఓటరు మ్యాపింగు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. సమావేశం లో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు రెండు విడతలు రీ సర్వే చేయడం జరిగిందన్నారు. మొదటి విడత 24 గ్రామాలలో రీ సర్వే పూర్తిచేయడం జరిగిందని, రెండవ విడతలో గ్రామాలలో 30 రీ సర్వే జరుగుచున్నదని, సర్వే షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని తెలిపారు. మూడవ విడత రీసర్వే లో అనకాపల్లి డివిజనులో 15 గ్రామాలు, నర్సీపట్నం డివిజనులో 15 గ్రామాలలో అక్టోబరు 3వ తేదినుండి రీ సర్వే చేపట్టడం జరిగిందని, ఈ 30 గ్రామాలలో గ్రామసరిహద్దులు నిర్ణయించడం జరిగిందని, ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగిందని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ తెలియజేశారు. రీ సర్వే కార్యక్రమంలో 80 సర్వే బృందాలు పనిచేస్తున్నాయన్నారు. సర్వేలో ఎటువంటి ఫిర్యాదులు రాకుండా పూర్తిచేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. డివిజను, మండల స్థాయిలో నిర్వహించే పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేయాలని, వచ్చిన ప్రతి అర్జీని ఆన్లైన్ చేసి, రశీదు అందించాలని తెలిపారు. అర్జీదారునితో అధికారులు స్వయంగా మాట్లాడి సమస్యను పరిష్కరించాలని, అర్జీదారుడు సంతృపిచెందే విధంగా అర్జీ పరిష్కారవిధానం ఉండాలన్నారు. ప్రభుత్వ భూముల సర్వే చేయాలని, ఎక్కడైనా ఆక్రమణలను గుర్తించినట్లయిన ఆక్రమణదారులకు నోటీసులు అందజేయాలన్నారు. మండల స్థాయి సమన్వయ కమిటీకి సిఫార్సుచేసిన సివిల్ కేసులను శతశాతం పరిష్కరించుటకు కృషిచేయాలని తెలిపారు. కుటుంబ సభ్యుల మధ్య సివిల్ తగాదాలకు వారికి కౌన్సిలింగు నిర్వహించుటద్వారా పరిష్కారం చూపాలని తెలిపారు. నీటితీరువా వసూలు పెంచాలని, నిర్దేశించిన మొత్తాలను వసూలు చేయాలన్నారు. పౌర సరఫరాల శాఖకు సంబంధించి రేషను షాపులు, బియ్యం బిల్లు, పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీలను తహశీల్దార్లు, సివిల సప్లయి అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. రేషను స్మార్ట్ కార్డులు శతశాతం పంపిణీ పూర్తిచేయాలన్నారు. దీపం పథకానికి సంబంధించి ఎవరికైనా రీపేమెంటులో సమస్య వచ్చినట్లయిన, వెంటనే పరిష్కరించి లబ్దిదారులందరికీ డబ్బులు వారి అక్కౌంటులో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, రెవిన్యూ డిజినల్ అధికారులు వివిరమణ, షేక్ ఆయిషా, జిల్లా సప్లయి అధికారి మూర్తి, సర్వే సహాయ సంచాలకులు గోపాలరాజ, తహశీల్దార్లు పాల్గొన్నారు.

## సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ అధ్యక్షుడు నవీన్ కుమార్ తో పాటు మరో నలుగురిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు



**నర్సీపట్నం, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** అనకాపల్లిలో ప్రజా పిర్యాదుల పరిస్కార వేదిక, జిల్లా పోలీస్ కార్యాలయం లో ఉడతపల్లి జానకిరామ్ (జాన్) ఫిర్యాదు మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు అందించిన వివరాల ప్రకారం నర్సీపట్నంలో ప్రసిద్ధి చెందిన సెంటినరీ బాప్టిస్ట్ చర్చికి సంబంధించిన గత ఎన్నో సంవత్సరాలుగా ఆర్థిక వ్యవహారాల్లో అవకతవకలు జరుగుతున్నాయని విచారణ జరపాలని పిటిషనర్ ఉడతపల్లి జానకిరామ్ (జాన్) ఫిర్యాదు చేశారు. గత నెల 14వ తేదీ ఆదివారం చర్చిలో జనరల్ బాడీ నిర్వహిస్తుండగా చర్చిలో భక్తులు సమర్పిస్తున్న కానుకలు. కోర్టు కేసుల్లో ఉన్న స్థలాలు వ్యక్తులతో కుమ్మక్కై దేవాలయానికి సంబంధించిన కానుకలు సొమ్ము దుర్వినియోగం చేస్తున్నారని ప్రశ్నించగా దాడి చేశారని సెంటినరీ బాప్టిస్ట్ చర్చి అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న నెల్లూరి నవీన్ కుమార్ (బబ్బు) నెల్లూరు నిచ్చల్ రాజన్. కే రంజిత్ కుమార్. చొప్ప రోహిణి రోజ్.( జాజి) నెల్లూరి క్లారా దయాన(షైనీ) యూత్ కన్వీనర్ అనేవారు మూకుమ్మడిగా ఉడతపల్లి జానకిరామ్ (జాన్) పై హత్యాయత్నం చేశారు అని పి జి ఆర్ ఎస్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పై వ్యక్తులపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశామని నర్సీపట్నం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు తెలిపారు. తరచుగా చర్చ్ లో జరుగుతున్న అక్రమాలు అవినీతి ఏకచక్రాధిపత్యం నియంత వ్యవహారం ప్రశ్నిస్తుండడంతో నన్ను ఎలాగైనా చంపాలనే ఉద్దేశంతో దాడి చేశారని వీరి పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు . జిల్లా ఎస్పీ కార్యాలయంలో నర్సీపట్నం ఆర్డిఓ కు పట్టణ పోలీస్ స్టేషన్లోని ఫిర్యాదు చేశామని జానకిరామ్ (జాన్ ) విలేకరులకు తెలిపారు.

## సైన్యంలా కదిలారు.. గ్రామాన్ని బాగు చేశారు

**దేవరాపల్లి, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** మండలంలోని మారేపల్లి గ్రామం ప్రజలంతా సైన్యములా కదిలారు. గ్రామానికి ఇరువైపుల రోడ్డులో పేరుకుపోయిన తూప్పు, డొంకలను శ్రమదానం చేసి తొలగించారు. మాజీ సర్పంచులు ఆవుగడ్డ రామ్మూర్తి నాయుడు, కోటిపల్లి నాయుడు సారధ్యంలో గ్రామస్తులు గ్రామం బాగు చేయడం కోసం కదంతొక్కారు. ఒక్కసారిగా ఊరంతా కదిలి గ్రామ పరిసర ప్రాంతాలను శ్రమదానంతో శుభ్రం చేశారు. మారేపల్లి -దేవరాపల్లి రోడ్డులో వేచలపు వారి పొలిమేర వరకు దుర్గ వారి ఉండి కల్లాలు శ్రమదానం చేశారు. మారేపల్లి- తెనుగుపూడి రోడ్డులో మరిడమ్మ సేవా కుటుంబాలు రెండు ఉండిల కల్లాలవారు శ్రమదానం చేశారు. మారేపల్లి తారువ ఆర్ అండ్ బి రోడ్డులో తమరాన వారి కల్లాలు ప్రజలు రోడ్డును శుభ్రపరిచారు. మారేపల్లి బీసీ కాలనీ వాసులు సిసి రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తను తొలగించి శుభ్రపరిచారు. గ్రామం బాగు కోసం పిలుపు ఇవ్వగానే స్పందించిన గ్రామ ప్రజలకు రామ్మూర్తి నాయుడు, కోటిపల్లి నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.






## వెంకటరాయుని కోనేరులో గుర్రపు డెక్క తొలగింపు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని వెంకటరాయుని కోనేరు లోని గుర్రపు డెక్కను బుధవారం తొలగించారు. కార్తీక మాసం సందర్భంగా భక్తుల స్నానాలు... తెప్ప దీపాలకు అనువు ఉండే విధంగా జేసీబీతో పనులు చేయిస్తున్నారు. ఈ పనులను టీడీపీ పట్టణ అధ్యక్షుడు గంటా సంతోష్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఆయనతో పాటు కాంట్రాక్టర్ బొడ్డు రాంబాబు, కూటమి నేతలు కొంచాడ అరుణ్ కుమార్, హనుమంతు తమ్మారావు, బల్ల వెంకటరావు, నిర్మాల తదితరులు ఉన్నారు.

# పెద్దూరులో పెద్ద ఎత్తున పారిశుధ్య కార్యక్రమం

– పరిసరాలు పరిశుభ్రతకు చర్యలు చేపట్టిన ఎల్లంనాయుడు – సర్పంచ్ నారాయణమ్మ,ఉప సర్పంచ్ ఎల్లంనాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం

– గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు



**గరుగుబిల్లి, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దూరు గ్రామ పంచాయతీలో బుధవారం పెద్ద ఎత్తున పారిశుధ్యం మెరుగు పరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.అదే విధంగా పరిసరాలు పరి శు భ్రతకు గ్రామ పంచాయతీ సర్పంచ్ మత్చ నారాయణమ్మ, ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడుల ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టా రు.ప్రస్తుత సీజన్ లో గ్రామ పంచా యతీలో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ఉండేలా ఇప్పటికే గ్రామంలో పెద్ద ఎత్తున పారిశుధ్యం మెరుగు పరచడం జరిగింది.గ్రామ పంచాయ తీ పరిధిలో వ్యాధులు ప్రబలకుండా ఉండేలా ప్రధాన వీధితో పాటు ఆయా వీధులలో చెత్త చెదారం రహదారిపై లేకుండా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని గ్రామపంచాయతీ సర్పంచ్ మచ్చ నారాయణమ్మ, ఉపసర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడు లు తెలిపారు.ప్రస్తుతం గ్రామంలోని ఆయా వీధులలో పరిసరాలు పరి శుభ్రం చేసిన అనంతరం కాలువల్లో బ్లీచింగ్ ,ఫినాయిలు వేయించడం జరుగుతుందని పేర్కొన్నారు.గ్రామ పంచా యతీలో వ్యాధులు ప్రబల కుండా ఉండేందుకు మరియు దోమల నివారణకు గ్రామంలోని ప్రధాన వీధితో పాటు ఆయా వీధు ల్లోని కాలువల్లో పూడికలు తొలగిం చేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో పలు చోట్ల ఉన్న పిచ్చిమొక్కలను తొలగిం చేందుకు చర్యలు చేపడుతున్నా మని ఉప సర్పంచ్ ఎల్లము నాయుడు తెలిపారు.గ్రామ పంచాయతీలో పూర్తిస్థాయిలో పారిశుధ్య మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టడం జరుగుతోందని ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడు తెలిపారు.గ్రామ పంచాయతీలోని ఆయా వీధులలో ఎక్కడ చెత్త లేకుండా ఉండేలా పరిసరాలు పరిశుభ్రం చేయడం జరిగిందని గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు వెల్ల డించారు.రక్షిత మంచినీటి పథకాలు మరియు మంచినీటి బోరు బావులు సమీపం లో మురుగునీరు నిల్వ ఉండకుండా ఉండేలా సమీపంలోని పక్కా కాలువల్లోకి మళ్లించడం జరిగిందన్నారు.దోమల నివారణకు కాలువ ల్లో ఎప్పటికప్పుడు ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతోందని పంచా యతీ కార్యదర్శి బంటు అప్పారావు తెలిపారు.



## సీతంపేట ఏరియా ఆసుపత్రిలో ఉచితంగా క్యాన్సర్ వైద్య పరీక్షలు

– ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్



**సీతంపేట అక్టోబర్ 22 మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటిడిఏ ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీ సీతంపేట ఏరియా ఆసుపత్రిలో జెమ్స్ ఆసుపత్రిలోని ప్రముఖ వైద్యుల ద్వారా ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం ద్వారా క్యాన్సర్ వ్యాధి నిర్ధారణకు అవసరమయ్యే మోమోగ్రఫి, అల్ట్రా సౌండ్, పాప్ స్మియర్ టెస్ట్, చెస్ట్ ఎక్సరే వంటి పరీక్షలు ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు.రాగోలు జెమ్స్ ఆసుపత్రి నుంచి ప్రముఖ ఆంకాలజిస్ట్ వైద్యులు ఈ వైద్య శిబిరంలో పాల్గొంటారని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని సీతంపేట ఐటిడిఏ పరిధిలోని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఈ సందర్భంగా పీవో కోరారు.

## జనసేన కేంద్ర కార్యాలయంలో వినతులు స్వీకరించిన జయకృష్ణ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం, మంగళగిరిలో బుధవారం నిర్వహించిన జనవాణి కార్యాలయం లో పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పాల్గొని పలువురు సమస్యల్ని వినతులు రూపం లో స్వీకరించారు. పాలకొండ శాసన సభ్యులు నిమక జయకృష్ణ అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్, వీర మహిళ ప్రాంతీయ కో ఆర్డినేటర్ పార్వతి నాయుడు, లీగల్ సెల్ ప్రతినిధి శివ మహేష్ పాల్గొన్నారు.

# పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి



– మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి వెల్లడి

– మధ్యాహ్నం భోజనం పథక నిర్వాహకులు, ఆయాలతో సమావేశం

**గరుగుబిల్లి, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలతో పాటు మండల పరి షత్ ప్రాథమికోన్నత పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచా లని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు. మండల కేంద్రంలోని ఎం ఆర్ సి భవనంలో బుధవారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు మరియు పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలతో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి మాట్లాడుతూ ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా ఉండేలా పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆయాలకు సూచించారు. అదే విధంగా డొక్కా సీతమ్మ మధ్యా హ్న భోజన పథకం అమలు చేస్తున్న నిర్వాహకులు విద్యార్థులకు వేడివేడి పదార్థాలను అందించాలని సూచించారు.డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకంలో భాగముగా ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం మెనూ ను అమలు చేయాల్సి ఉందని తెలిపారు.ఈసమావేశంలో మండల విద్యాశాఖ అధికారి పి జోగారావు, మండల విద్యాశాఖ అధికారి (2) కె కొండలరావు, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేజస్విని, సిఆర్‌పిలు బోను రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్య సమస్యలపై దృష్టి సారించాలి

శంబర జడ్పీహెచ్ స్కూల్‌ను సందర్శించిన ఎంపీడీవో



**మక్కువ, అక్టోబర్ 22, (మేజర్ న్యూస్) :** మండలంలో శంబర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపీడీవో, ఎన్.అర్జునరావు తో పాటు పాఠశాల ప్రత్యేక అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, ఎన్ అర్జునరావు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ప్రధాన ఉపాధ్యాయులకు సూచించారు. పిల్లలకు ఆరోగ్య సమస్యలు ఏర్పడినట్లయితే సమీపంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. పాఠశాలలో నిర్వహిస్తున్న భోజన సదుపాయాలు , త్రాగునీటి సదుపాయములపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి శ్యామ్ సుందర్రావుతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

## పాఠశాలకు వెళుతూ మార్గమధ్యంలో ప్రమాదం

## దుఃఖ సాగరంలో భార్యా పిల్లలు




**తెర్లాం, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ :** రోజు మాదిరిగానే ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించేందుకు పాఠశాలకు వెళుతూ రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన సంఘటన పలువురిన కంటతడి పెట్టించింది. ఇక వివరాలకు వెళితే.. నెమలం ఉన్నత పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ కలమట శ్రావణ్ కుమార్( 33) బుధవారం జగన్నాధవలసలో నివసిస్తున్న అతను విధి నిర్వహణ కోసం నెమలాం జడ్పీ ఉన్నత పాఠశాలకు బాధ్యతలు స్వీకరించేందుకు తన స్కూటీపై బయలుదేరాడు. చుక్క వలస సమీపంలో గల చెరువు మలుపు దగ్గర బూరు పేట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు బైక్ తో వచ్చి ఎదురుగా వస్తున్న అతనీ వాహనాన్ని ఢీకొట్టారు. .దాంతో అక్కడ తీవ్ర గాయాలు పాలైన అతనిని స్థానికులు ప్రమాద స్థలానికి చేరుకొని ప్రాణాపాయ స్థితిలో ఉన్న అతని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సంబంధిత అధికారులు ఒక ప్రకటనలో తెలియజేశారు. మృతుడు గత ఆగస్టు నెలలో నెమలాం జడ్పీ ఉన్నత పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ గా బాధ్యతలు స్వీకరించి కొన్ని నెలల పాటు విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదానికి గురై మృతి చెందడం పట్ల తన భార్య నారాయణమ్మ కుమారుడు దుఃఖ సాగరంలో మునిగిపోయారు. జరిగిన దుస్థితి చూసి కుటుంబ సభ్యులు బంధువులు కన్నీరు మున్నీ రుగా విలపించారు . కుటుంబ భారాన్ని మోస్తున్న భర్త ఒక్కసారిగా ప్రమాదానికి గురై మృతి చెందడం పట్ల భార్య రో దన అరణ్యరోదనగా మారింది. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై సాగర్ బాబు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి శవపంచనామా జరిపించి పోస్టుమార్టం నిమిత్తం బాడంగి కమ్యూనిటీ హెల్త్ ఆసుపత్రికి తరలించారు. భార్య నారాయణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### కోటి సంతకాలుతో

# ప్రభుత్వ వైద్య కళాశాలలు కాపాడు కుందాం

### - వైకాపా అధ్యక్షులు పొట్నూరు



**గుర్ల,అక్టోబర్, 22 మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలలు ప్రైవేటు పరం చేయడానికి చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా కోటి సంతకాలుతో కాపాడు కుందామని గుర్ల మండల వైకాపా అధ్యక్షుడు పొట్నూరు సన్యాసినాయుడు, రాష్ట్ర వైయస్సార్ పార్టీ కార్యదర్శి కెవి సూర్యనారాయణ రాజు పిలుపునిచ్చారు.బుధవారం గొలగాం,రాగోలు, నాగళ్లవలస,సదానదపురం గ్రామాల్లో పర్యటించి సంతకాల సేకరణ చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు వైద్య విద్య నందించేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంతీసుకొచ్చిన వైద్య కళాశాలలను కూటమి సర్కారు ప్రైవేటు వ్యక్తుల కు ధారాదత్తం చేసే కుట్రను తిప్పికొట్టేందుకు ప్రజలు కోటి సంతకాలు తో తమ వ్యతిరేకతను వ్యక్తీకరించాలని కోరారు.ప్రభుత్వ వైద్య కళాశాలలు వలన కలిగే ప్రయోజనాలు వివరించారు.ప్రభుత్వ వైద్య విద్య పేద విద్యార్థులకు అందకుండా కూటమి సర్కారు చేస్తున్న యత్నాలను వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల జెడ్పిటిసి సభ్యులు సీర అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు జమ్ము స్వామి నాయుడు, బెల్లాన బంగారు నాయుడు, ఆయాగ్రామ సర్పంచులు అప్పలరాజు,ఎంపీటీసీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెదమానాపురంలో డిపిఓ పర్యటన.. పారిశుధ్యం అస్తవ్యస్తం..




దత్తిరాజేరు (మేజర్ న్యూస్) : మండలంలో పెదమానాపురం గ్రామంలో బుధవారం జిల్లా పంచాయతీ అధికారి మల్లికార్జున రావు పర్యటించారు. తొలుత ఎస్సీ కాలనీ వీధిలో పరిసరాలను, కాలువలను పరిశీలించారు. కాలువలో చెత్తాచెదారం పేరికిపోవడంతో ముందుగా పారిశుధ్య పనులపై చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. అలాగే యాత వీధి, కిలుగు వీధి, ఇరుకువీధి, మెయిన్ రోడ్డు, ఇలా అన్ని వీధులను పరిశీలించి మురుగు నీరు నిల్వ, అధ్వానంగా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పడడంతో నిర్మూల నకు చేయవలసిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన చర్యలపై ఈవో పి ఆర్ డి శివాజీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి తో చర్చించి వివరాలను సేకరించారు. గ్రామంలో పలు సమస్యలను, గ్రామస్తులు టిడిపి నాయకులు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ పెదమానాపురం గ్రామాన్నిసందర్శించి పారిశుధ్యం మెరుగుపరేడెందుకు, అలాగే పంచాయితీ పరిధిలో అభివృద్ధి చేపట్టేందుకు చేపట్టాల్సిన పనులను గుర్తించి నివేదిక అందించాలని మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ఆదేశించడంతో గ్రామాన్ని సందర్శించడం జరిగిందన్నారు.

ఈ నేపథ్యంలో అత్యవసర అభివృద్ధి పనులు గుర్తించడం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామ సచివాలయంలో సమావేశం నిర్వహించారు. అలాగే గ్రామపంచాయతీ ఆదాయ వనరులు అభివృద్ధి కొరకు చర్యలు చేపట్టాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. గ్రీన్ అంబాసిడర్లకు తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాత్కాలిక సర్పంచ్ గొటివాడ సుందరమ్మ, టిడిపి నాయకులు గాడి అప్పలనాయుడు, రామ సత్యం, శివాజీ రావు, గొటివాడ వినోద్, గేదెల మంగ వేణి, గంట వెంకటలక్ష్మి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో చౌడువాడ వీఆర్వో మృతి




**పూసపాటిరేగ, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ :** మండలంలోని చౌడువాడ రెవిన్యూ గ్రామానికి చెందిన చెందిన సీనియర్ వీఆర్వో టిఏవి రాజు రోడ్డు ప్రమాదంలో మంగళవారం రాత్రి దుర్మరణం చెందారు. వీఆర్వో రాజు విధులను ముగించుకొని విజయనగరం తన స్వగృహానికి వెళుతుండగా మార్గమధ్యలో కుమిలి సమీపంలోని ఆగి ఉన్న ట్రాక్టర్ను ఢీ కొట్టడంతో రాజు అక్కడకక్కడే దుర్మరణం చెందారు. దుర్మరణం చెందిన రాజుకు భార్యతో పాటు కుమారుడు ఉండగా కుమారుడు ఉద్యోగరీత్యా అమెరికాలో స్థిరపడ్డాడు. మృతుడిని విజయనగరం ప్రభుత్వాసుపత్రిలో శవ పంచనామా నిమిత్తం తరలించారు దుర్మరణం చెందిన రాజు విషాద వార్తను తెలుసుకున్న తాసిల్దార్ ఎన్వి రమణ, సిబ్బంది తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మండలానికి సీనియర్ వీఆర్వో రాజు దుర్మరణం చెందడం విచారకర్మని తాసిల్దార్ రమణతోపాటు పలు పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు విచారం వ్యక్తం చేశారు.

# 28న శ్రీ వాసవీ ఆర్యవైశ్య సేవాసంఘం కార్తీక వనభోజనం



**విజయనగరం టౌన్, అక్టోబరు 22, మేజర్ న్యూస్ :** కార్తీక వన భోజనాల వలన ఆధ్యాత్మికతతో పాటు మనుషుల మధ్య అనుబంధాలు, సంబంధాలు బలపడతాయని విజయనగరం డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి పేర్కొన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఇంటి వద్ద కంటోన్మెంట్ ఏరియా శ్రీ వాసవీ ఆర్యవైశ్య సేవాసంఘం కార్తీక వనభోజనం పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష కార్యదర్శులు తవ్వా మోహనరావు, బోండా రమేష్‌లు మాట్లాడుతూ 28వ తేదీన సంఘం ఆధ్వర్యంలో జె ఎన్ టి యు కాలేజీ సమీపంలో, బ్రిక్స్ కంపెనీ దగ్గర కార్తీక వనభోజనం ఏర్పాటు చేసామని, కార్యక్రమం ఉల్లాసంగా ఉత్సాహంగా సాగేందుకు లాస్య డాన్స్ స్టూడియో కు చెందిన రాక్ స్టార్ రాజు బృందంచే డాన్స్ ప్రోగ్రామ్, విశాఖపట్నంకు చెందిన ప్రముఖ గాయకులు కె భాగ్యలక్ష్మి, శ్కెలజ, ఎం పుండరీకుమార్, శ్రీనివాస్, బంగారయ్యలచే సినీ సంగీత విభావరి ఏర్పాటు చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిక్నిక్ కమిటీ చైర్మన్ సముద్రాల గురుప్రసాద్, సంఘం కోశాధికారి ఇమ్మిడి శెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భోగాపురం క్రీడా వేదిక... కెవ్వు కేక

**భోగాపురం, అక్టోబర్ 22: మేజర్ న్యూస్ :** జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు వేదికైన భోగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అభినందించక తప్పదు. రెండు రోజులపాటు అండర్ 17 జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపికలు బుధవారం ఘనంగా ముగిసాయి. ఈ ఎంపికలను బాలురు, బాలికలకు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలను నియోజకవర్గం ఎమ్మెల్యే లోకం నాగమధవి ప్రారంభించారు. ఉదయం నుంచి క్రీడా మైదానం క్రీడాలతో హోరెత్తింది. ఈ పోటీలను మండల క్రీడా కోఆర్డినేటర్లు ఎస్.నాగన్న,చిన్నారి ప్రత్యేక పర్యవేక్షణలో జరిగాయి. జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు ఉదయం 8 గంటల నుంచి మైదానంలో సిద్ధమయ్యారు. అయితే ఎమ్మెల్యే రావడం ఆలస్యం కావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు సైతం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 11.30కు ఎమ్మెల్యే రావడంతో విద్యార్థులకు టీ షర్టులను అందించి, కాసేపు సమావేశం నిర్వహించి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ కె. గోపాల్, విజయలక్ష్మి, ఎంపీడీవో స్వరూపరాణి, ఈఓపిఆర్ డి గాయత్రి, ఎంఈఓలు రమణమూర్తి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి పనుల్లో అక్రమాలు జరిగినట్లు సామాజిక తనిఖీల్లో వెల్లడి

## – ఉపాధి పనులు పారదర్శకంగా నిర్వహించాలి : డ్వామా పీడీ శారద




**నెల్లిమర్ల, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ :** మండలంలో జరిగిన ఉపాధి పనుల్లో అక్రమాలు జరిగినట్లు సామాజిక తనిఖీ ప్రజావేదికలో వెల్లడైంది. 2024 – 2025 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందం పరిశీలించి వారిదృష్టికి వచ్చిన అక్రమాలను వెల్లడించారు. మండల పరిషత్ కార్యాలయంలో 17వ విడత సామాజిక తనిఖీపై ప్రజావేదిక కార్యక్రమం డ్వామా పీడీ శారద ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. మండలంలో 28 గ్రామాలకు గాను 1223 పనులకు గాను రూ.18 కోట్ల 80 లక్షల 45 వేల 564 నిధులు ఖర్చు చేశారు. పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూఎస్, ఫారెస్ట్ లో పనులు 69 పనులకు గాను రూ.2 కోట్ల 20 లక్షల 56 వేలు 687 వ్యయం చేశారు. మొత్తం 1223 పనులకు గాను రూ. 21 కోట్ల ఒక లక్ష 2 వేల 200 పనులపై సామాజిక తనిఖీలు నిర్వహించారు. మండలంలోని 28 గ్రామ పంచాయతీల్లో సామాజిక తనిఖీల నివేదికలను ఎస్ఆర్ పిలు వినిపించారు. మండలంలో పారసాం, సతివాడ, మొయిద, పూతికపేట, తమ్మాపురం, గుషిణి అలుగోలులో మస్టర్ దిద్దుబాట్లు ఉన్నట్లు గుర్తించారు. జోగిరాజుపేట, బొప్పడాంలో మస్తర్లలో వేతనదారుల సంతకాలు లేనినట్లు వెల్లడించారు. అలాగే పలు గ్రామాలలో చెరువుల కొలతల్లో తేడాలున్నాయని చెప్పారు. అలాగే పారం పాండ్ పనులలో కొలతలు తేడా ఉండడం గుర్తించారు. టెక్కలి గ్రామంలో పది మామిడి మొక్కలు చనిపోయినట్లు చెప్పారు. ప్రజావేదికలో పీడీ శారదా మాట్లాడుతూ ఉపాధి పనులు పాదదర్శకంగా ఉండాలంటే ప్రతి శుక్రవారం కూలీలతో సమావేశాలు నిర్వహించాలన్నా రు. పని ప్రదేశాల్లో నేమ్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. రాబోయే రోజుల్లో వేలిముద్రలు ఉండరాదనే ఉద్దేశంతో ఉపాధి కూలీలను ఉల్లాస్ అక్షరాంధ్ర కింద అక్షరాస్యులను చేయాలన్నారు. కూలీలకు ప్రతి శుక్రవారం నిర్వహించాల్సి రోజ్‌గార్ దీవస్ ఆవశ్యకత గురించి వివరించాలన్నారు. మొక్కల విషయంలో రాజీ పడరాదన్నారు. మొక్కలు బతికే మార్గాన్ని అన్వేషించాలని ఉపాధి సిబ్బందికి సూచించారు. గ్రామాలవారీగా జరిగిన పనుల్లో అక్రమాలను నిగ్గుతేల్చి సంబంధిత వ్యక్తులపై చర్యలతో పాటు రికవరీ చేస్తామన్నారు. కార్యక్రమానికి డివిఓ వెంకట రమణ, ఏపీడీ పద్మజ, ఎంపీడీఓ రామకృష్ణ రాజు, ఎస్ఆర్ పి పున్నంనాయుడు, స్టేట్ సోషల్ ఆడిట్ ప్రోగ్రాం మేనేజర్ ఈశ్వర్, ఏపీఓలు అరుణ, రామారావు, ఇసిలు కార్తీక్, యుగేష్, సోషల్ ఆడిట్ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.

# లిక్కర్ మాఫియాలో వేల కోట్లు దోచుకున్న ప్రభుత్వం మీది

## – మీడియా సమావేశంలో వైకాపా ప్రభుత్వం పై మండిపడ్డ మార్క్ఫెడ్ చైర్మన్ బంగార్రాజు

**భోగాపురం, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ :** గత ఐదేళ్ల వైకాపా పాలనలో లిక్కర్ మాఫియా నడిపి రూ.3500 కోట్లు దోచుకున్న దగా ప్రభుత్వం మీదని, ఆ విషయాన్ని ప్రజల దృష్టి మళ్లించడానికి జగన్నాటకంలో ఇదో ఎపిసోడ్ అని రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల తెదేపా నియోజకవర్గ ఇన్చార్జి కర్రోతు బంగారు రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ మద్యపాన నివారణలో భాగంగా 'ప్రజా భద్రత ప్రచార కార్యక్రమం'లో భాగంగా భోగాపురంలో మీడియా సమావేశంలో బంగార్రాజు మాట్లాడారు. వారు చేసిన అవినీతి, అక్రమాలను ఎదుటి వారిపై నెట్టడంలో జగన్ అండ్ కో పీహెచ్డీ చేశారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతో కుట్ర పూరితంగా కల్తీ మద్యం ఫార్ములాను తాడేపల్లి ప్యాలెస్ లో తయారు చేశారని జోష్యం చెప్పారు. గత ప్రభుత్వంలో మద్యం తయారీ కంపెనీలన్నింటినీ జగన్ గుప్పిట్లో పెట్టుకొని జె బ్రాండ్లు పేరుతో మార్కెట్లో విడుదల చేసి రాష్ట్రంలో 30వేల మంది ప్రాణాలు కొల్పోయిన విషయం అందరికీ తెలిసిందేనని, 30లక్షల మంది అనారోగ్యపాలైనట్లు నివేదికలే



తేల్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో భోగాపురం మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యన్నారాయణ, క్లస్టర్ ఇంచార్జిలు పిడుగు తోటరావు, దాసరి అప్పలస్వామి, ఏఎంసీ డైరెక్టర్ గరి వెంకటరమణ, ఎంపీటీసీ ప్రతినిధి కోరాడ తాతారావు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ బొడ్డ హరిబాబు, తెలుగు యువత లోకేష్ బాబు, యూనిట్ ఇంచార్జి రమణబాబ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కాలేజ్ ఏర్పాటుకు జాప్యం ఎందుకు ? : స్టూడెంట్స్ జెఏసి




**బొబ్బిలి, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ :** బొబ్బిలి నియోజకవర్గం ఏర్పడి 74 సంవత్సరాలు అవుతున్న ఎంతోమంది ఎమ్మెల్యేలు మారారు ఎమ్మెల్యేలకి మంత్రులు , అసెంబ్లీ స్పీకర్ పదవులు, అలాగే నామినేటెడ్ పదవులు వచ్చాయి కానీ బొబ్బిలిలో ఉండే పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కొరకు ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ఏర్పాటు అవ్వలేదు. గతంలో ఉన్న 9 మంది ఎమ్మెల్యేలు తీసుకురాలేకపోయారు ప్రస్తుత ఎమ్మెల్యే గారైన విద్యార్థుల బాధని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తారని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి సాయికిరణ్, యాదవ్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు సుంకరి గణేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శ్రావణ్ కుమార్, డి ఏ వై ఎఫ్ జిల్లా నాయకులు సురేష్, వైయస్సార్ ఎస్ యు విద్యార్థి విభాగ నాయకులు ఉదయ్ కిరణ్, అలాగే ప్రవీణ్ నరేష్ ప్రకాష్ అలాగే విద్యార్థి యువజన సంఘాల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# భోగాపురంలో నేటినుండి ఆధార్ స్పెషల్ క్యాంపులు : ఎంపీడీవో స్వరూపారాణి వెల్లడి

**భోగాపురం, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ :** నేటినుండి భోగాపురం మండల పరిధిలో పలు కేంద్రాలలో కేంద్రాలను నిర్వహిస్తున్నామని డిడి స్వరూపారాణి తెలియజేశారు. ఈనెల 23 నుండి 30 తేదీ వరకు భోగాపురం మండల పరిధిలో ఉన్న భోగాపురం ఉన్నత పాఠశాల, ముంజేరు, పోలిపల్లి, రావాడ ఉన్నత పాఠశాలల్లో ఈ 8 రోజులపాటు ఆధార్ స్పెషల్ క్యాంపులను ఏర్పాటు చేసి 5 – 15 సంవత్సరాల పిల్లలకు మేన్డేటరీ బయోమెట్రిక్ అప్డేట్, 15 సంవత్సరాలు పై బడినవారికి ఆధార్ అప్డేట్ లను చేయడం జరుగుతుందన్నారు. తెలియజేసిన సంబంధిత పాఠశాలల్లో పరిధిలో ఏర్పాటు చేసిన ఆధార్ క్యాంపుల ద్వారా ఆధార్ సేవలను వినియోగించుకోవలసినదిగా కోరారు.



# ఆధార్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ సద్వినియోగం చేసుకోవాలి



**బాడంగి, అక్టోబర్ 22 (మేజర్ న్యూస్) :** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం సాంకేతిక సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వీస్ అమౌంట్ ను సకాలంలో బ్యాంకులో జమ చేయాలని ఆయన సూచించారు. అలాగే ఆధార్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ ను రేపటి నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ డ్రైవ్ వానాడ జడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో మూడు రోజులపాటు కొనసాగనుంది. కావున విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన అన్నారు అదేవిధంగా 'కౌశలం' పెండింగ్‌లను తక్షణమే క్లియర్ చేయాలని సాంకేతిక సిబ్బందిని ఆదేశించారు. సమావేశంలో సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## బాడంగి పిఎంశ్రీ జడ్పీ పాఠశాల విద్యార్థుల ఇండస్ట్రియల్ టూర్




**బాడంగి: అక్టోబర్ 22, మేజర్ న్యూస్ :** బాడంగిలో గల పిఎంశ్రీ జడ్పీ పాఠశాల 9 మరియు 10వ తరగతి విద్యార్థులు ఇండస్ట్రియల్ టూర్‌లో భాగంగా రిటైల్ మరియు ఎలక్ట్రానిక్స్ విభాగాలకు సంబంధించిన పరిశ్రమలను విద్యార్థులు ప్రత్యక్షంగా సందర్శించారు. విద్యార్థులు వివిధ రంగాల్లో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడమే ఈ పర్యటన ఉద్దేశ్యం. రిటైల్ విభాగం విద్యార్థులు రామభద్రపురంలో గల విశాఖ డైరీ,రిలయన్స్ మార్ట్ పాయింట్ మార్కెటింగ్, విక్రయ విధానాలు,కస్టమర్ సర్వీస్,జిఎస్టి,బిల్లింగ్ సిస్టమ్స్‌పై ప్రత్యక్ష అవగాహన పొందగా, ఎలక్ట్రానిక్స్ విభాగం విద్యార్థులు విద్యుత్ పరికరాల అసెంబ్లింగ్, సర్క్యూట్ డిజైన్, రిపేర్ %ú% మెయింటెనెన్స్, ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ పవర్ సప్లై అంశాలను పరిశీలించారు ఈఈ సందర్భంగాహెచ్ఎం దత్తి సత్యన్నారాయణ ఈ టూర్‌ను సమన్వయం చేయగా, ఒకేషనల్ ఉపాధ్యాయులు కె.వెంకటరమణ, జి.దినేష్ షేక్ హసీనా విద్యార్థులను నడిపించారు. విద్యార్థులు పరిశ్రమల వాతావరణాన్ని చూసి భవిష్యత్తులో తమ అభ్యాసంలో ఈ అనుభవం ఉపయోగపడుతుందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావు పాల్గొన్నారు.

## అగ్ని అస్త్రంతో పంటలకు పురుగు నివారణ



**బాడంగి, అక్టోబర్ 22 (మేజర్ న్యూస్) :** బాడంగి మండలం వీరసాగర యూనిట్ పరిధిలోని కోడూరు గ్రామంలో రైతులు రాము, సన్యాసి, శంకరరావు, లక్ష్మి సమక్షంలో సామూహికంగా 50 లీటర్ల అగ్ని అస్త్రం తయారీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వై.సత్యనారాయణ, ఐసిఆర్ పి. సుభద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు.తయారీ విధానం : 50 లీటర్ల మూత్రం, 13 కిలోల వేపాకు, 2.5 కిలోల జిలుగు ఆకులు, 2.5 కిలోల ఉమ్మెత్త ఆకులు, 2.5 కిలోల పొగాకు రద్దు, 5 కిలోల మిర్చి ముద్ద, 2.5 కిలోల వెల్లుల్లిపాయలు వీటిని ఒక పెద్ద పాత్రలో వేసి మూడు పొంగులు వచ్చే వరకు మరగబెట్టడం జరిగింది. దీని వలన అధిక సామర్థ్యం గల క్వాలిటీ అగ్ని అస్త్రం సిద్ధమైంది. ఈ ద్రావణం మూడు నెలల వరకు నిల్వ ఉంచవచ్చు.వాడే విధానం : 200 లీటర్ల నీటిలో 6 లీటర్ల అగ్ని అస్త్రం కలిపి పిచికారీ చేయాలి .ఉపయోగాలు : అగ్ని అస్త్రం ద్వారా కాండం తలుచు పురుగు, కాయ తులచే పురుగు, ఆకు మడత పురుగు, కత్తెర పురుగు వంటి పంటల ప్రధాన శత్రువులను సమర్థవంతంగా నివారించవచ్చు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ పెద్దలు, మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## సోషల్ మీడియాపై విద్యార్థినిలు అప్రమత్తంగా ఉండాలి

– బొబ్బిలి రూరల్ సీఐ నారాయణరావు



**రామభద్రపురం, అక్టోబరు 22(మేజర్ న్యూస్) :** విద్యార్థినిలు సోషల్ మిడియాపై అప్రమత్తంగా ఉండాలని బొబ్బిలి రూరల్ సీఐ కే.నారాయణ రావు తెలిపారు. పోలీసు అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా బుధవారం బూసాయవలస కస్తూరిబా పాఠశాలలో విద్యార్థినిలతో మాట్లాడారు. ముఖ్యంగా సోషల్ మీడియా వలన కలిగే నష్టాలను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే సైబర్ నేరాలు, డ్రగ్స్ వినియోగం, శక్తియాప్ల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల వారోత్సవాలపై పోలీసులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెలమల ప్రసాదరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాలువలో పూడికలు సకాలంలో తొలగించాలి : కమిషనర్ రామలక్ష్మి



**బొబ్బిలి, అక్టోబర్ 22: మేజర్ న్యూస్ :** పట్టణం పరిధిలోని ఆయా వార్డులలో కాలువలో ఉన్న పూడికలు ను సకాలంలో తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు బుధవారం కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో కంచర వీధి, మేదరబంద జంక్షన్, బాలాజీ నగర్ కాలనీ ఏరియాలలో పర్యటించారు. అనంతరం మేదరబంద జంక్షన్ ఏరియాలో ప్రధాన కాలువలో పూడికలు తొలగించాలని ఆదేశించారు. బాలాజీ నగర్ కాలనీ ఏరియాలో ఇంటింటి చెత్త సేకరణ పరిశీలించారు. ఖాళీ స్థలంలో చెత్తలను ఏరివేయించాలని, కాలువలలో డీసిల్టేషన్ చేయించాలని ఆదేశించారు.

## వైభవంగా ప్రారంభమైన కార్తీక మాసం పూజలు



**లక్క వరపు కోట, అక్టోబర్ 22 (మేజర్ న్యూస్) :** మండలంలో కార్తీక మాస శోభ బుధవారం నుంచి ప్రారంభమైంది ప్రతి పల్లెలోనూ మహిళలు బుధవారం ఉదయం నుంచి పరమేశ్వరుడికి పరమ పవిత్రమైనటువంటి ఈ కార్తీకమాస పూజలను దీపారాధనను ప్రారంభించారు ఈ సందర్భంగా ఎల్కోట మండల కేంద్రంలో గల వీరభద్ర స్వామి ఆలయంలో వేద పండితులు అక్కా జోష్యుల శ్రీహరి శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్తీక మాసం పూర్తయ్యే వరకు ప్రతిరోజు ప్రత్యేక పూజలు ఉంటాయని ఆయన తెలిపారు ఈ మాసం మొత్తం పవిత్రమైనదని భగవద్యానం లో వుంటూ శివారాధన క్రమం తప్పకుండా చేస్తే ఆ పరమేశు ను కృపను పొందే అవకాశం ఈ మాసంలోఅధికంగా లభిస్తుందని భగవధ్యానం పుణ్యకార్యాలు చేయడం ద్వారా ఈ మాసంకు మనకు మరింత పవిత్ర చేకూరుతుందని ఆయన తెలిపారు.

# గర్భకోశ వ్యాధులపై పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలి




**రామభద్రపురం, అక్టోబరు 22 (మేజర్.న్యూస్) :** గర్భకోశ వ్యాధులపై పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని పశుగణాభివృద్ధి సంస్థ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.రాధాకృష్ణ కోరారు. మండల పరిధిలోని నాయుడువలస గ్రామంలో బుధవారం ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరాన్ని నిర్వహించి రైతులకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదికి ఒక దూడ పుట్టాలనే లక్ష్యంతో పశుగణాభివృద్ధి సంస్థ పనిచేస్తుందని తెలిపారు. సకాలంలో గర్భకోశ వ్యాధులను గుర్తించి నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు పశు గణాభివృద్ధి సంస్థ ద్వారా 16 గర్భకోశ వ్యాధుల శిబిరాలు నిర్వహించామని తెలిపారు. ఎదను గుర్తించకపోవడం, అండాశయంలో వ్యాధులు, ఇతర వ్యాధులను నయం చేయడానికి ఈ శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. నవంబరు 15 తరువాత ఆడదూడల ప్రదర్శన, ఉత్తమ దూడలకు బహుమతులు కూడా ఇసా మని అన్నారు. వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల ప్రతినిధి డాక్టర్ హిమజా మాట్లాడుతూ పశువు ఆరోగ్యంగా ఉంటేనే పాల దిగుబడి వస్తుందని, టీకాలు సకాలంలో వేసుకోవాలని సూచించారు. దీనివలన పాడి పశువుల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, జబ్బులు రాకుండా ఉండేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అలాగే సంవత్సరానికి 2 సార్లు గాలికుంటు వ్యాధి టీకాలు కూడా వేసుకోవాలని సూచించారు. 2030లోగా గాలికుంటు వ్యాధిని నిరోధించడానికి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అనంతరం రైతులకు మినరల్ మిక్చర్ ప్యాకెట్లను పం పిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యశాఖ ఏడీ విష్ణు, పశువైద్యాధికారులు ఎ.అప్పలనాయుడు, సురేష్, భాగ్యరాజు, జగన్, గ్రామ సర్పంచ్ నడిమింటి లక్ష్మీ పాల్గొన్నారు.

# గ్రంథాలయ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత



**రామభద్రపురం, అక్టోబరు 22(మేజర్ న్యూస్) :** రాష్ట్రంలో గ్రంథాలయాలను అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఏపీ గ్రంథాలయ పరిషత్ మెంబర్ రెడ్డి రామ్మూర్తి నాయుడు తెలిపారు. మండల కేంద్రంలో ఉన్న శాఖా గ్రంథాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రంథాలయాల్లో ప్రధాన సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. నూతన భవనాల నిర్మాణానికి, నూతన సిబ్బంది నియామకానికి, జీరో అకౌంట్ ద్వారా సిబ్బందికి జీతాలు, గ్రంథాలయాల్లో పోటీ పరీక్షల పుస్తకాల కొనుగోలుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకుంటున్నారన్నారు. విద్యార్థులు ఈ గ్రంథాలయాలను వినియోగించుకొని పోటీ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బి.లక్ష్మీ, స్థానిక లైబ్రేరియన్ బి. సత్యవాణి, బాడంగి లైబ్రేరియన్ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సిబ్బంది ప్రతినిధి ఫణి పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**రామభద్రపురం, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ ఈ సందర్భంగా ఎక్స్ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు మాట్లాడుతూ వైసిపి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా గ్రామాల పార్టీ కమిటీలు, అనుబంధ విభాగాల నియామకం పూర్తి-చేయాలన్నారు. మెడికల్ కాలేజీలు ప్రభుత్వ రంగంలోనే నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు వైద్య విద్యను, వైద్యాన్ని అందివ్వాలన్నది ప్రధాన ఉద్దేశం అని కోరుతూ మన నాలుగు గ్రామాల ప్రజలు అందరూ సంతకాలు చేసి మీ మద్దతు ఇవ్వాలని కోరారు. అలానే రాష్ట్రంలో గత మన వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిన మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడాన్ని వైసిపి తీవ్రంగా వ్యతిరేకిస్తుంది అని అందులో బాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమం చేపట్టి ప్రజల వద్ద నుంచి సంతకాలు సేకరణ చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి మెడికల్ కాలేజీ లను ప్రైవేటు పరం చేయడం వల్ల కలిగే నష్టాలను తెలియజేస్తూ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల నుండి సంతకాలను సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చొక్కాపు లక్ష్మణరావు జడ్పిటిసి అప్పికొండ సరస్వతమ్మ ఎక్స్ బుడా చైర్మన్ ఇంటి గోపాలరావు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల ఉప అధ్యక్షులు దర్రు పైడి రాజు, జెసిఎస్ కన్వీనర్ సింహాచలం నాయుడు మాజీ డైరెక్టర్ రాయల్ వైస్ ఎంపీపీ బెల్లాన ప్రసాద్ వివిధ, యూత్ అధ్యక్షులు ఏకనాద్.వివిధ గ్రామాల సర్పంచులు, వైస్ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామాల సీనియర్ నాయకులు, సోషల్ మీడియా కన్వీనర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బేబీ నాయనను మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ సైనికులు



**బొబ్బిలి, మేజర్ న్యూస్ :** మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే బేబినాయన హామీ ఇచ్చారు. ఈ మేరకు బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కే.కే. రంగారావు (బేబీ నాయన) ను బుధవారం వీర బొబ్బిలి మాజీ సైనిక సంక్షేమ సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆ సంఘ గౌరవాధ్యక్షులు మరడ అప్పారావు ఆధ్వర్యంలో బొబ్బిలి కోటలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సైనికులు ఎమ్మెల్యేను దుశ్శాలువతో సత్కరించి, పూల బొకే అందజేశారు. అనంతరం వారు తమ సమస్యలను వివరించి వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. దేశ రక్షణ కోసం ఎన్నో సంవత్సరాలు అహర్నిశలు కష్టపడి సేవలు అందించిన తమకు ప్రభుత్వం నుండి నివాస స్థలాలు మంజూరు చేయాలని, అలాగే మాజీ సైనికుల కోసం ప్రత్యేకంగా "విశ్రాంతి భవనం (సంక్షేమ కార్యాలయం )" నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే బేబీ నాయన మాజీ సైనికుల అభ్యర్థనలను శ్రద్ధగా విని, వీరి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. దేశ రక్షణ కోసం తమ జీవితాన్ని అర్పించిన సైనికులు, మాజీ సైనికులు సమాజానికి గౌరవప్రదమైన స్థానంలో ఉండాలని ఆయన పేర్కొన్నారు. బొబ్బిలిలో మాజీ సైనికుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఎమ్మెల్యే ను కలిసిన అనంతరం బుడా చైర్మన్ తెంటు లక్ష్ము నాయుడు ను కూడా మాజీ సైనికులు ప్రత్యేకంగా కలసి తమ సమస్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనిక సంక్షేమ సంఘ సభ్యులు, మరడ అప్పా రావు, రెడ్డి అప్పలనాయుడు,బొమ్మినేని తిరుపతి రావు, తెంటు సత్య రావు, డేనియల్ పుల్లయ్య, ఆర్ వి నాయుడు, సబ్బన సతీష్ కుమార్, ఆర్ సి రావు, కె జగన్నాధం, టీవీఎస్ ఎస్ మూర్తి, సింహాచలం, నల్ల అప్పా రావు, సిహెచ్ రామా రావు, పి సింహాచలం, తిరుమల రావు,గొట్టాపు ప్రసాద్ రావు, గంట అప్పా రావు, పూడి సింహాచలం,సైనిక కుటుంబాలు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానం గల యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రావివలసలో మొక్కల చుట్టూ ట్రీ గార్డ్లు ఏర్పాటు



**గరుగుబిల్లి, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ :** హరితహారం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రావి వలస గ్రామంలో శ్రీరామ యువసేన ఆధ్వర్యంలో ఇటీవల పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈమేరకు నాటిన మొక్కలు పాడవ్వకుండా ఉండేలా బుధవారం ట్రీ గార్డ్ లను ఏర్పాటు చేశారు. పర్యావరణం పరిరక్షణలో భాగంగా గ్రామంలో పచ్చదనం ఫరిడ విల్లేలా శ్రీరామ యువసేన సభ్యులు గ్రామం పరిధిలోని పలుచోట్ల మొక్క లు నాటిన అనంతరం ట్రీ గార్డ్ లను ఏర్పాటు చేశారు. ఇటీవల గ్రామంలో పచ్చదనం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాల ,బ్రహ్మంగారిమఠం, మంచి నీటి కోనేరు చుట్టూ,అదే విధంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయం ఆవరణలో పెద్ద ఎత్తున పలు రకాల మొక్కలు నాటడం జరిగిందని శ్రీరామ యువ సేన సభ్యులు తెలిపారు.అదే విధం గా గ్రామంలో శ్రీరామ యువసేన ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని సభ్యులు గుంట్రెడ్డి సురేష్ కుమార్, గుంట్రెడ్డి రాంబాబు,చౌక్కాపు శ్రీను వాసరావు,గుంట్రెడ్డి హరేంద్ర, గుంట్రెడ్డి సత్యనారాయణ మాస్టారు, మద్రాపు వెంకటనాయుడు,అప్పల నాయుడు, సతీష్ కుమార్, గోళ్ళ రాజేంద్ర, త్రినాథ, గంట ప్రసాద్, రుగడ సురేష్,గోపీకృష్ణ, రవీంద్ర, వెంకటరమణ,మద్రాపు శ్రీనువాసరావు తదితరులు తెలిపారు.

# వసతి గృహం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

**– ఎంపీడీవో జి.పైడితల్లి,ఎస్ ఐ షేక్ ఫకృద్దీన్ – గరుగుబిల్లిలో బిసి బాలుర వసతి గృహం పరిశీలించిన అధికారులు**

**గరుగుబిల్లి, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ :** బీసీ బాలుర వసతిగృహం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం తోపాటు విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ చేయాలని మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు.మండల కేంద్రం లోని బీసీ బాలుర వసతి గృహము ను బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ షేక్ ఫకృద్దీన్ తో కలిసి పరిశీలించారు.ఈసందర్భంగా బీసీ బాలుర వసతిగృహం పరిసరాల పరిశుభ్రతను పరిశీలించడంతో పాటు,విద్యార్థులకు కేటాయించిన రూములను పరిశీలించారు.ఈసంద ర్భంగా మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జి పైడితల్లి, ఎస్ ఐ షేక్ ఫకృద్దీన్ లు బీసీ బాలుర వసతి గృహం వార్డెన్ నేరడుబిల్లి శ్రీనివాస రావుకు తగు సూచనలు సలహాలను అందజేశారు.అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి మాట్లాడుతూ వసతి గృహంలో చదువుతున్న విద్యార్థుల కు ప్రతిరోజు వేడి వేడి పదార్థాలను అందించడంతోపాటు, స్వచ్ఛమైన త్రాగునీటిని అందించాలని బీసీ బాలుర వసతిగృహం వార్డెన్ నేరడుబిల్లి శ్రీనివాసరావుకు తెలియజేశారు. స్థానిక ఎస్ఐ షేక్ ఫకృద్దీన్ మాట్లాడుతూ బీసీ బాలురు వసతి



గృహం లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు.ఈపరిశీలన లో బి సి బాలుర వసతిగృహం హాస్టల్ వార్డెన్ నేరడుబిల్లి శ్రీనివాస రావు తదితరులు వున్నారు.

## అనుకున్న లక్ష్యం.. చదువుతోనే సాధ్యం

**భోగాపురం లెండి డిగ్రీ కళాశాలలో వేడుకగా ఫ్రెషర్స్ డే**







**భోగాపురం, అక్టోబర్ 22: మేజర్ న్యూస్ :** నేటి విద్యార్థులు చదువుపై ఏకాగ్రతతో ముందుకు వెళితే భవిష్యత్తు ఉజ్వలం అవుతుందని కళాశాల కరస్పాండెంట్ సిహెచ్ కిరణ్ కుమార్ తెలిపారు. భోగాపురం లెండి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం ఫ్రెషర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ నాలుగేళ్ల పాటు ఖచ్చితమైన నిర్ణయాలే మన భవిష్యత్తుపై ఆధారపడి ఉంటాయని, విద్యనే ఒక సాధనంగా తీసుకుంటే ప్రతి విద్యార్థి ఒక స్థాయికి చేరుకుంటారన్నారు. అనంతరం కళాశాల విద్యార్థులు చే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బంగార్రాజు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పిహెచ్‌సిలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



**గరుగుబిల్లి, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథ మిక వైద్య ఆరోగ్య కేంద్రంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరంను నిర్వ హించేందుకు ఏర్పాటు చేశారు.విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రి సహకార ముతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరంను నిర్వహించడం జరుగుతుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కంటి వైద్య నిపుణులు టి.శ్రీనివాసరావు తెలిపారు. ఆపరేషన్లు అవసరమైన వారికి ఈనెల 27వ తేదీన విజయనతగరం పుష్పగిరి కంటి ఆసుపత్రికి తీసుకు వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరమును పరిసర గ్రామాల ప్రజలు వినియోగిం చుకోవాలని కంటి వైద్య నిపుణులు శ్రీనివాసరావు కోరారు.

## శత శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పనిచేయాలి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** రానున్న పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తూ అందరూ ఉత్తీర్ణత కావాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి వై.నాగేశ్వరరావు అన్నారు. డివిజన్ కేంద్రంలోని బాలుర బాలికల జూనియర్ కళాశాలలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో యూనిట్ పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు.. ప్రథమ సంవత్సరంలో పరీక్షల్లో జరిగిన మార్పులను గురించి విద్యార్థులకు తెలియజేయమని ప్రిన్సిపాల్ కు సూచించారు.. కళాశాలలో పరిసరాల పరిశుభ్రత గురించి విద్యార్థుల మెరుగైన ఆరోగ్యం గురించి కావలసిన చర్యల గురించి సూచించారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం అమలవుతున్న విధానాన్ని పరి శీలించారు... భోజనం గురించి విద్యార్థులు ను అడిగి తెలుసుకున్నారు.. విద్యార్థులు తెలిపిన విషయాలను విని సంతృప్తి చెందారు. మెనూ ప్రకారం భోజనం ఉండాలని, అవసరమైన కొలతల ప్రకారం పదార్థాలు విద్యార్థులకు అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు తెలియజేశారు... కళాశాల అడ్మిషన్ రిజిస్టర్ లను కూడా తనిఖీ చేశారు.. కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థి పబ్లిక్ పరీక్షల్లో హాజరు అయ్యే విధంగా చూడాలన్నారు.. ఈయన వెంట కళాశాల ప్రిన్సిపాల్ వేమూరు హరగోపాల్, ఎన్ఎస్ఎస్. పిఓ వెలమల అప్పారావు, గేదెల గోవిందరావు, ఇతర అధ్యాపకులు ఉన్నారు.

## కార్తీకమాసం సందర్భంగా నగర సంకీర్తన కార్యక్రమం



**గరుగుబిల్లి, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ :** కార్తీక మాసం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీషిరిడిసాయి బాబా ఆలయ భక్త బృందం ఆధ్వ ర్యంలో బుధవారం నుంచి నగర సంకీర్తన కార్యక్రమం ప్రారంభమైంది. కార్తీకమాసం ప్రారంభం రోజు నుంచి ప్రతిరోజు వేకువజాము నుంచి గ్రామంలోని ఆయా వీధుల్లో ఓం సాయి శ్రీసాయి జయ జయ సాయి నామంతో శ్రీషిరిడి సాయి భక్త బృం దం సభ్యులు భజన చేసుకుంటూ నగర సంకీర్తన కార్యక్రమంను నిర్వ హిస్తున్నారు.ఈసందర్భంగా కార్తీక మాసం ప్రారంభం నుండి పోలి పాడ్యమి వరకు గ్రామంలోని ఆయా వీధులలో ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి నామమును భజన చేసుకుంటూ నగర సంకీర్తన కార్య క్రమమును నిర్వహించడం జరుగు తుందని భక్త బృందం సభ్యులు తెలిపారు.నగర సంకీర్తన కార్యక్రమం లో భక్త బృందం సభ్యులు సతిపి డకల సతీష్, తుమ్మగుంట శంకర్రావు (రాము), రౌతు వినోద్ కుమార్, నారాయణపురం శ్రీనువాసరావు, భాస్కరరావు, ముగిది సరసమ్మ, చిట్టి చిట్టెమ్మ, గంటేడ సరస్వతమ్మ, సీరాపు సింహచలమమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలు వాడకం వల్ల యువతకు అనేక రుగ్మతలు కొనితెచ్చుకుంటున్నారు : ఎస్ఐ ఎం.రాజేష్

**సీతానగరం అక్టోబర్ 22 మేజర్ న్యూస్ :** మాదక ద్రవ్యాలు వాడకం వల్ల యువకులకు అనేక రుగ్మతలు కోని తేర్చుకుంటున్నారని ఎస్ఐ ఎం రాజేష్ అన్నారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో పై అధికారుల ఆదేశాల మేరకు జోగంపేట స్కూల్ అప్ ఎక్సలెంట్ పాఠశాలలో విద్యార్థులతో మాదకద్రవ్య నిర్మూలనలో భాగంగా విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల ప్రజలు ముఖ్యంగా దేశానికి వెన్నుముక



అయినటువంటి యువత వీటికి అలవాటు పడి అవి లేకపోతే జీవితమే లేదని అన్నట్టుగా తయారవుతారని అంతే కాకుండా యువతకు అనేక ఆశలు కల్పించే మారకద్రవ్య రవాణాకు వేరే ప్రశ్నలనే దీనిపై యువత అప్రమత్తంగా ఉండాలని మాదక ద్రవ్యాలు వాడడం వల్ల వచ్చే అనర్థాలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం పాఠశాల విద్యార్థులతో పాటు అధ్యాపకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బల్క్ డ్రగ్ పార్క్‌ను రద్దు చెయ్యాలి

**- రాజయ్యపేట మత్స్యకారులపై నిర్బంధం అపాలి**

**: సిపిఎం**



**అచ్చుతాపురం, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్య పేట గ్రామంలో బల్క్ డ్రగ్ పార్క్ వద్దు, గంగమ్మ తల్లి ముద్దు అంటూ గత 38 రోజులుగా శాంతియుతంగా ఆందోళన తెలియజేస్తున్న మత్యకారుల కు అండగా పూడిమడక గ్రామంలో గోడపత్రిక విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం అచ్చుతాపురం కన్వీనర్ ఆర్ రాము ,పూడిముడక శాఖ కార్యదర్శి చాపల తాతయ్య, మండల కమిటీ సభ్యులు కె సోమునాయుడు మాట్లాడుతూ రాజయ్యపేట వద్ద 1270 ఎకరాల్లో అత్యంత కాలుష్యకారక బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకే రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంటున్నది దీన్ని నిరసిస్తూ మత్స్యకారులు శాంతియుత ఆందోళన చేస్తున్న మత్యకార గ్రామంలో సెక్షన్ 30 , పోలీస్ పికెట్లు పెట్టి ప్రజానీకాన్ని భయభ్రాంతులను గురిచేస్తున్నారు పోరాటానికి మద్దతు తెలుపుతున్న నాయకులను నిర్బంధిస్తున్నారు గతంలో తెలుగుదేశం బల్క్ డ్రగ్ పార్క్ ని తీవ్రంగా వ్యతిరేకించింది అధికరంలోకి వచ్చిన తర్వాత నిర్బంధం ప్రయోగించి మత్స్యకారులను భయభ్రాంతులకు గురిచేస్తుంది సముద్రంపై ఆధారపడి జీవిస్తున్న మత్యకారులకు కాలుష్య కారక పరిశ్రమ లు పెట్టి మత్య వృత్తి కి దూరం చేస్తున్నారు మత్స్యకారులకు స్థానిక పరిశ్రమల్లో పనులు కల్పించడం లేదు దీంతో మరింత దుర్భర పరిస్థితుల్లోకి మత్స్యకారులు నెట్ట బడుతున్నారు ప్రభుత్వం పోలీసు నిర్బంధం ఎత్తివేసి ప్రజాబిష్టం మేరకు బల్క్ డ్రగ్ పార్కు ప్రతిపాదనలు విరమించుకోవాలని, మత్స్యకారులు చేస్తున్న పోరాటానికి మత్యకార గ్రామాలందరూ మద్దతు తెలియజేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో కృష్ణ ,అమ్మోరు, గంటల రావు , రమణ, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## త్రిదండి చిన్న జీయర్ స్వామి 69వ తిరు నక్షత్రం మహోత్సవాలు



**పాయకరావుపేట, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** వికాస్ తరంగణి ఆండాళ్ రిందాదేవమ్మ ఆధ్వర్యంలో త్రిదండి చిన్న శ్రీ మన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి 69వ తిరునక్షత్రం మహోత్సవాలు పాయకరావుపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా పాయకరావుపేట మంగవరం రోడ్డులో గల శ్రీ సీతారామ స్వామి కోవెలలో భక్తులు సామూహిక విష్ణుసహస్రపారాయణం,పంచాయుధ స్తోత్రం పారాయణం,నేతి దీపాలతో స్వామి వారికి హారతి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. హారతి కార్యక్రమం అనంతరం తీర్ధ ప్రసాదాలను అందజేశారు.

## పంచాయతీల ఆర్థిక స్వయం సమృద్ధిపై శిక్షణ



**దేవరాపల్లి, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** గ్రామ పంచాయతీలో వివిధ రకాలుగా వచ్చే ఆదాయమును గ్రామపంచాయతీ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని ఎంపీడీవో ఎం వి సువర్ణరాజు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రెండు రోజులపాటు జరిగే ఈ శిక్షణలో పంచాయతీలకు స్వంత ఆదాయ వనరులు సమకూర్చుకునే విధానాలపై వేచలం కార్యదర్శి సుధాకర్ బాబు అవగాహన కల్పించారు. గ్రామీణ అభివృద్ధికి ఆర్థిక స్వయం సమృద్ధి అవసరమని ఆయన పేర్కొన్నారు. ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కళ్యాణ్ వరప్రసాద్ పరిపాలన అధికారి డి.వి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టి సిరస పల్లిలో మెడికల్ కాలేజీ పై కోటి సంతకాల సేకరణ ఉద్యమం



**మునగపాక, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** మండలంలో టి సిరసపల్లి గ్రామంలో సర్పంచ్ మద్దాల నాగ అప్పారావు, ఎంపీటీసీ మద్దాల వీరి నాయుడు ఆధ్వర్యంలో బుధవారం మెడికల్ కాలేజీ పై కోటి సంతకాల సేకరణ ఉద్యమంపై అనకాపల్లి పార్లమెంట్ వైసిపి సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ మా వైసీపీ ప్రభుత్వ హయంలో మంజూరైన మెడికల్ కాలేజీని నిర్వీర్యం చేయడం కూటమి ప్రభుత్వం నిరం క్వశంగా గా వ్యవహరించడం నీచమైన చర్యని ప్రసాద్ అన్నారు, రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెబుతారని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ ఆడారి గణపతి అచ్చుయ్య నాయుడు, మాజీ ఎంపీపీ దాసరి అప్పారావు, సర్పంచులుకాండ్రేగుల నూకరాజు, దిమ్మల అప్పారావు, బి శెట్టి గంగప్పలనాయుడు, బొడ్డెడ శ్రీనివాసరావు, వైసిపి నాయకులు పొలమరశెట్టి నాయుడు అప్పలనాయుడు, పిట్ట చిన్న మంగారెడ్డి, బొడ్డేడ లిల్లీ, రవీంద్ర రాజు,బుద్ధ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో అన్న సమారాధన

**మునగపాక, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** మండలం లో వెంకటాపురం గ్రామంలో గల నీలకంఠేశ్వర స్వామి ఆలయము నందు నేటి నుండి కార్తీక మాసం నెల 30 రోజులు ప్రతిరోజు 12 గంటల నుండి నిత్య అన్న సమారాధన కార్యక్రమం జరుగును. ఈ అన్న సమారాధన ను అనకాపల్లి పార్లమెంట్ వైయస్సార్ పార్టీ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచకర్ల ప్రసాద్, మండల పార్టీ నాయకులు ఆడారి గణపతి అచ్చినాయుడు, దాసరి అప్పారావు, పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, వెంకటాపురం గ్రామ సర్పంచ్ సుందరపు తాతాజీ, మాజీ సర్పంచ్ సుందరపు వెంకట కనక అప్పారావు, రాష్ట్ర వీఆర్వో సంఘం నాయకులు బొమ్మరెడ్డిపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ మద్దాల వీరు నాయుడు, పాల సంఘం అధ్యక్షులు సుందరపు వెంకట కాసుల బాబు, ఉపసర్పంచ్ బొమ్మిరెడ్డిపల్లి సాయి వజ్రం, బుద్ధరాజు మాధవర్మ, చిన్ని రాము, పందురి నూకరాజు, గనిరెడ్డి శ్రీనివాసరావు, సుందరపు అర్జున్ కుమార్, కరణం రామకృష్ణ, దళాయి రామారావు, కడియం శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాస్థాయి ఆటల పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**రావికమతం, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నర్సీపట్నంలో బుధవారం జరిగిన డివిజన్ స్థాయి ఆటల పోటీల్లో మండలంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కొత్తకోట హైస్కూల్ చెందిన గోరెంట మహేంద్ర అండర్ 14 కబాడీ పోటీలకు, కిముదు శివకుమార్ అండర్ 17 వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. అలాగే రావికమతం హై స్కూల్ చెందిన ముచ్చకర్ల గౌతం అండర్ 17 వాలీబాల్ పోటీలకు, చిన పాచిల హై స్కూల్ కు చెందిన కే భాను ప్రసాద్ అండర్ 14 వాలీబాల్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఈ పోటీల నిర్వాహకులు ఉత్తర్వులు జారీ చేశారని ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.



## దీపావళి ముహూర్తం ట్రేడింగ్21 అక్టోబర్ 2025 సందర్బంగా

**: ఆశిష్ కుమార్ చౌహాన్**

**- MD & CEO, NSE ఇలా ట్వీట్చేశారు**

**విజయవాడ, 22 అక్టోబర్, మేజర్‌న్యూస్:** "ముహురత్ ట్రేడింగ్ అనేది విశ్వాసం, జ్ఞానం, క్రమశిక్షణతోమన ఆర్థిక ప్రయాణాన్ని రూపొందించే సమయం. పెట్టుబడి అంటే కేవలం సంపదను సృష్టించడం మాత్రమేకాదు, భారతదేశం యొక్క అద్భుతమైన ఆర్థిక వృద్ధి గాథలో భాగం కావడం కూడా."ఎక్కువ మంది ప్రజలు మూలధన మార్కెట్లలో ప్రవేశిస్తున్న సమయంలో,విశ్వాసాన్ని పెంపొందించడానికి మరియు దీర్ఘకాలిక శ్రేయస్సును సాధించడానికి పెట్టుబడిదారులఅవగాహన మరియు సమాచార ఆధారిత నిర్ణయాలు తీసుకోవడం చాలా కీలకం.నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్లో, ప్రతి పెట్టుబడిదారుడు విశ్వాసం మరియుబాధ్యతతో వృద్ధి చెందగల పారదర్శకమైన మరియు సమ్మిళిత వాతావరణాన్ని పెంపొందించడం పట్లమేము నిబద్ధతగా ఉన్నాము. కొత్త ప్రారంభాల స్ఫూర్తితో, జ్ఞానం మన ఎంపికలకు మార్గనిర్దేశంచేస్తుంది, విజయం మన సొంతమవుతుంది. ఈ పండుగ ప్రతి ఒక్కరికీ సంపద, ఆరోగ్యం, ఆనందం మరియుశాంతిని తీసుకురావాలని కోరుకుంటూ, అందరికీ దీపావళి శుభాకాంక్షలు," అని ట్వీట్ చేశారు.



# ఎరువుల సరఫరాలో కూటమి ప్రభుత్వం విఫలం

**– సిపిఎం**



**అనకాపల్లి, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** ఖరీఫ్ సీజన్లో రైతులకు సరిపడా ఎరువుల సరఫరా చేడయంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, రైతులకు అవసరమయ్యే ఎరువులు, విత్తనాలను అందుబాటులో వుంచకుండా రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరైనదికాదని, తక్షణమే ఎరువులను రైతులకు అందుబాటులో వుంచాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన పత్రికా సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శంకరావులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా యూరియా ఎరువుల కొరత రైతులలో తీవ్ర ఆందోళనకు దారితీస్తోంది. ఎస్.రాయవరం మండలం సైతారుపేట గ్రామంలో మంగళవారం రైతులు యూరియా కోసం బారులుతీరి చివరికి తోపులాటకు దిగడం, పోలీసులను పిలిపించి పంపిణీ నిలిపివేయడం వంటి ఘటనలు చోటుచేసుకోవడం ప్రభుత్వ వ్యవసాయ శాఖ వైఫల్యానికి తార్కాణమన్నారు. సైతారుపేట, పేటసూధిపురం గ్రామాల రైతులు తమకు సమానంగా ఎరువులు ఇవ్వాలని డిమాండ్ చేయగా, కూటమి నాయకులకు ప్రాధాన్యం ఇవ్వడం రైతులు మండిపడుతున్నారు. ప్రభుత్వం ఎరువుల సరఫరాలో పారదర్శకత పాటించకపోవడం వల్లే ఇలాంటి సంఘర్షణలు చోటుచేసుకుంటున్నాయని ఎద్దేవా చేశారు. అదేవిధంగా కశింకోట మండలంలోని నూతలగుంటపాలెం, కశింకోట గ్రామాల్లో కూడా రైతులు యూరియా స్లిప్పుల కోసం గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, స్లిప్పులు జారీ చేసే యంత్రం పనిచేయకపోవడం, రైతులకు ఎరువులు అందకుండా అవస్థలపడే పరిస్థితి నెలకొన్నాయి వాపోయారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేశామంటున్న సీఎం చంద్రబాబు చేతల్లో ఘోరంగా విఫలమైయ్యారని, వ్యవసాయ పనులు జరుగుతున్న సమయంలో ఎరువులు, విత్తనాలను అరకొరగా సరఫరా చేయడం విచారకరమన్నారు. ఏ ప్రాంతంలో చూసినా ఎరువుల కొరత ఉందని, యూరియా, డీఏపీ కొరత రైతులను కలవరపెడుతోందన్నారు. రైతులు అధిక ధరలు చెల్లించి ప్రైవేట్ షాపుల్లో కొనుక్కోవాల్సి వస్తోందని, ఖరీఫ్, రబీ సీజన్లకు ముందుగానే రైతు భరోసా కేంద్రాలకు ఎరువులు తరలించి పూర్తిస్థాయిలో రైతులకు ఎరువులను అందుబాటులో వుంచకుండా ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అరకొరగా సరఫరా చేస్తున్న ఎరువుల కోసం రైతులు క్యూలో నిలబడాల్సిన దుర్భర పరిస్థితి ఈ సర్కారు పనితీరుకు నిదర్శనమని, రైతు సేవా కేంద్రాల్లో రైతులకు సరిపడా యూరియా, ఎరువులు అందుబాటులో వుండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తోందని అన్నారు.

# ఇంటి యజమానుల ఫోన్ నెంబర్లను సర్వేకు లింక్ చేయండి

**: డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి**



**రావికమతం, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** ఇంటి యజమానుల మొబైల్ ఫోన్ నెంబర్లను హౌస్ హెూల్డ్ సర్వే కు లింక్ చేయాలని డిప్యూటీ ఎండిఓ ఎన్ సీతారామస్వామి ఆదేశించారు. బుధవారం అయిన గుడివాడ సచివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో 699 ఇళ్లకు గాను కేవలం 159 ఇళ్ళు యజమానుల ఫోన్ నెంబర్లను హౌస్హోల్డ్ సర్వేకు లింక్ చేశామని సిబ్బంది తెలిపారు. సమయం తక్కువ ఉన్నందున సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి యుద్ధ ప్రాతిపదికన ఫోన్ నెంబర్ల లింక్ చేయాలని ఆదేశించారు. మండలంలో 17047 ఇల్లు ఉండగా వీటిలో 9505 ఇళ్లకు సంబంధించిన యజమానులు ఫోన్ నెంబర్లను సర్వే కు లింక్ చేశామని విలేఖరులకు తెలిపారు. ఇంకను 8542 ఇళ్ల యజమానుల ఫోన్ నెంబర్లను లింక్ చేయాల్సి ఉందని వివరించారు.

# మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తే సహించబోం

**– మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు**

**– మామిడిపల్లిలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభం**



**దేవరాపల్లి, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసి పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయాలని చూస్తే సహించబోమని మాజీ డిప్యూటీ సిఎం, వైఎస్సార్సీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు బూడి ముత్యాలనాయుడు అన్నారు. ఈ మేరకు దేవరాపల్లి మండలం మామిడిపల్లిలో బుధవారం నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మహిళా విభాగం జోన్-1 వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్లె అనురాధతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రచ్చబండ కార్యక్రమంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో పేద, మధ్య తరగతి విద్యార్థులకు, ప్రజలకు జరిగే అన్యాయం, నష్టాన్ని వివరించారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించగా, స్థానిక ప్రజలు, యువకులు, విద్యార్థులు స్వచ్ఛందంగా తరలివచ్చి ఆయన సమక్షంలో ప్రైవేటీకరణకు వ్యతిరేఖంగా సంతకాలు చేసి మద్దతు ప్రకటించారు. అనంతరం మాజీ డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేయడంతో పాటు ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందించాలనే సంకల్పంతో గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్రెడ్డి 17 మెడికల్ కాలేజీలను తీసుకువచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ పేరుతో కార్పోరేట్ శక్తులకు ధారాదత్తం చేయాలని చూడటం దుర్మార్గమన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకోవడమే లక్ష్యంగా వైఎస్సార్సీపీ కోటి సంతకాల" ఉద్యమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మహిళా విభాగం జోన్-1 వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్లె అనురాధ, స్థానిక జెడ్పీటీసీ కర్రి సత్యం, ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, స్థానిక సర్పంచ్, మండల యువజన విభాగం అధ్యక్షుడు కర్రి సూరినాయుడు, వైస్ ఎంపీపీ పంచాద సింహాచలంనాయుడు, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబురావు, స్థానిక ఉప సర్పంచ్ చల్లా సుధాకర్, వేచలం సర్పంచ్ నాగిరెడ్డి శతారినాయుడు, సీనియర్ నాయుకులు చల్లా మహేష్, జూరెడ్డి గోవింద, వేచలపు చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులు నిర్దేశించిన సర్వేలు పూర్తి చేయాలి

**: ఎండిఓ మహేష్**



**రావికమతం, అక్టోబర్ 22, మేజంన్యూస్:** సచివాలయ ఉద్యోగులు నిర్దేశించిన సర్వేలు పూర్తి చేయాలని ఎండిఓ మహేష్ ఆదేశించారు. బుధవారం మండలంలో తట్టబంద, టి అర్జపురం సచివాలయాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు సమయపాలన పాటించాలని, వివిధ రికార్డులు అప్డేట్ చేయాల్సి ఉందని సిబ్బందికి తెలిపారు. ఇకేవైసీ తదితర సర్వేలు పూర్తి చేయాలని సూచించారు. త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం పనులపై పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజు సమీక్షించాలని వివరించారు. ఈ సందర్భంగా తట్టబంధ సర్పంచ్ గోకివాడ రమణ పంచాయతీ పరిధిలో అసంపూర్తిగా మిగిలిపోయిన కసిరెడ్డిపాలెం రక్షిత మంచిరెడ్డి పథకం, బూరుగుపాలెం కసిరెడ్డిపాలెం లో పునాదులకే పరిమితమైన అంగన్వాడి కేంద్రాల భవనాలు, కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న కసిరెడ్డిపాలెం పాఠశాల భవనాన్ని ఎండిఓ దృష్టికి సర్పంచ్ రమణ తీసుకెళ్లారు. వీటిపై సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

# బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం



**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం నేపథ్యంలో ప్రభావిత జిల్లాల కలెక్టర్లలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అత్యవసర సమీక్ష నిర్వహించిన హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత రాబోయే 24 గంటల్లో ఉత్తర తమిళనాడు,పుదుచ్చేరి,దక్షిణకోస్తా తీరాల వైపు కదిలే అవకాశం తీవ్ర అల్పపీడన ప్రభావంతో ఈరోజురాత్రి బాపట్ల, నెల్లూరు, ప్రకాశం రాయలసీమలో కొన్నిచోట్ల అతిభారీ వర్షాలు రేపు ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లతో హెూం విపత్తుల శాఖ మంత్రి అనిత ప్రత్యేకంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా . మంత్రి అనిత మాట్లాడుతూ రానున్న 5 రోజులు విస్తృతంగా పిడుగులతో కూడిన వర్షాలు 35-55కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని శనివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని అన్నారు: ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు కలెక్టర్లు, ఎస్పీలు, ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉండాలి .ఇవాళ, రేపు అత్యంత కీలకం. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో అధికారులను అందుబాటులో ఉంచాలని ఆదేశం ప్రాణ నష్టం జరగకుండా చూడాలి ముందస్తుగా సహాయక చర్యల కోసం నెల్లూరులో ఎన్టీఆర్ ఎఫ్ ఎస్ టి ఆర్ ఎఫ్ బృందాలు ప్రకాశం, కడప, తిరుపతి జిల్లాల్లో ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు మోహరింపు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిది అని అన్నారు.శిథిలావస్థలో నిర్మాణాల్లో ఉండే వారిని సురక్షితమైన ప్రదేశాలకు తరలించాలని ఆదేశం నెల్లూరు, చిత్తూరు, తిరుపతి వంటి పట్టణాల్లో డ్రైనేజి బ్లాక్స్ క్లియర్ చేసుకోవాలనీ సూచించారు. జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లను 24/7 ఆపరేట్ చేయాలి రోడ్డు మార్గాలకు అడ్డుగా విరిగిపడే కొమ్మలు, హెూర్డింగ్స్ వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలి గ్రౌండ్ లెవెల్లో విద్యుత్తు, పంచాయితీరాజ్, ఇరిగేషన్, ఆర్%ఇ%బి, ఇతర శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలనీ అన్నారు. అనుకోని ఇబ్బందులు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలనీ అన్నారు . తుఫాను తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తగిన ప్రచారం చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో విపత్తుల శాఖ స్పెషల్ సీఎస్ జి.జయలక్ష్మీ, మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్, ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 24న అచ్యుతాపురంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎంపికలు

**అనకాపల్లి, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా అండర్ 17 వాలీబాల్, అండర్ 14, అండర్ 17 చెస్ బాలబాలికల జట్ల ఎంపిక ఈనెల 24 వ తేదీన శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎంజేపురం అచ్యుతాపురం మండలం నందు నిర్వహించబడునని జిల్లా డీఈవో ఇన్చార్జి అప్పారావు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఐదు డివిజన్ల నుండి ఎంపికైన క్రీడాకారులు ఈ ఎంపికలో పాల్గొంటారని తెలియజేశారు.

## ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలి



**దేవరాపల్లి, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** ఆడపిల్లలు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి అన్నారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా సచివాలయం పరిధిలో గల పాఠశాలలో పెట్టిన ఆటల పోటీలు, ఎస్సే రైటింగ్, వక్రత్వ పోటీల్లో విజేతలకు సిడిపిఓ పీ. లలిత కుమారి ఆధ్వర్యంలో బుధవారం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఎంపీడీఓ ఎం.వి సువర్ణ రాజు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ మాట్లాడుతూ ఏదైనా సమస్య ఉంటే అందుబాటులో ఉండే అంగన్వాడి వర్కర్, మహిళా పోలీస్, స్కూల్ టీచర్లకు సమస్యలను తెలియజేయాలని అన్నారు. సిడిపిఓ లలిత కుమారి మాట్లాడుతూ ఆడపిల్లలకు చదువు ఉంటేనే గౌరవం ఉంటుందని, చదువు ద్వారానే ఏమైనా సాధించవచ్చు అని అన్నారు. బాల్యవివాహాలు చట్ట విరుద్ధమని అలా జరిగినట్లయితే వారికి జైలు శిక్ష, జరిమానా ఉంటుందన్నారు. అమ్మాయికి 18, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే పెళ్లి చేయాలన్నారు. రైవాడ కేజీబీవీ విద్యార్థిని మిడతాడ హైమ తో కొంతమంది విద్యార్థినులు గుడ్ టచ్ బ్యాట్ టచ్, చిన్న వయసులో పెళ్లిళ్లు జరిగితే జరిగే అనార్థాలు, లింగ వివక్షత పై అనార్కలంగా మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ లు కళ్యాణి, ఆదిలక్ష్మి, రాములమ్మ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణకు తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు



**పాయకరావుపేట, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్ లో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణకు పాయకరావుపేట నుండి టిడిపి శ్రేణులు భారీగా తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు,పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు,మాజీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు,పెదిరెడ్డి శ్రీను,పల్లా విలియం కేరి,కంకిపాటి వెంకటేశ్వరరావు,జూరెడ్డి ప్రసాద్,మండల యూత్ అధ్యక్షుడు గొల్లపల్లి నాగు, వేములపూడి అప్పారావు,బోడపాటి శ్రీను,ఆది రాజన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన మత్స్యకారుడు కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సాయం



**పరవాడ, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** మరణించిన మత్స్యకార కుటుంబానికి 25000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన గ్రామ సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు

# ప్రతి నియోజకవర్గానికి ఒక ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలి

**– మద్యం దుకాణాల్లో సురక్ష యాప్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరగాలి**

**: జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర**



**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** సామాన్య ప్రజలకు జిల్లాలో ఇసుక కొరత లేకుండా ఉండేందుకు ప్రతి నియోజకవర్గానికి ఇసుక స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర భూగర్భ గనుల మరియు ఎక్సైజ్ శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి పేర్కొన్నారు. బుధవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో గనులు మరియు భూగర్భ, ఎక్సైజ్ శాఖల పురోగతి పై రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, మాడుగుల, పెందుర్తి, చోడవరం శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, పంచకర్ల రమేష్ బాబు, కె సూర్యనారాయణ రాజు తో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ఇసుక కొరత లేకుండ చూడాలన్నారు. అవసరానికి మించి ఇసుక అవసరం అయితే మరికొన్ని స్టాక్ పాయింట్లు ఏర్పాటు చెయ్యాలని జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ అధికారి ఎం శ్రీనివాస్ కి ఆదేశించారు. 1 నుండి 3 వరకు గల ఇసుక రీచ్ లలో ఎడ్ల బండి మరియు ట్రాక్టర్ ల సహాయం తో వాళ్ల సొంత అవసరలకు ఇసుకను తరలించుకోవచ్చని తెలిపారు. దానికి అనుగునంగా జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ అధికారి పై నా తెలిపినటువంటి ఇసుక రీఛాలు 44 ఉన్నాయని ఇంచార్జి మంత్రి కి తెలియజేసారు. ఎక్సయిజ్ శాఖ పై ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ ఎ పి ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా మాత్రమే మద్యం దుకాణాల్లో అమ్మకాలు జరిగేలా చూడాలని మరియు జిల్లాలో ఇప్పటికే నిర్మూలించిన బెల్ట్ షాపులను పునరావృత్తం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎక్సైజ్ అధికారి వి. సుధీర్ కు ఆదేశించారు. వినియోగదారుడు తన యాండ్రైడ్ మొబైల్ లో ఎ.పి ఎక్సైజ్ సురక్ష యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని మద్యం కొనుగోలు చేసుకునే ముందు మద్యం సీసా పై క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసుకొని మద్యం సీసా అసలుదో, నకిలీదో నిర్ధారించుకొని మద్యాన్ని కొనుగోలు చేసుకోవాలని మద్యం ప్రియులకు మంత్రి పిలుపునిచ్చారు.

పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ జిల్లాలో గ్రావెల్ అక్రమ తవ్వకాలు మరియు తరలింపును అర్ధరాత్రి పూట జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు, ఇంచార్జి మంత్రి స్పందిస్తూ ఈ గ్రావెల్ మాఫియాను అరికట్టాలాసంటే ఒక్క గనుల మరియు భూగర్భ శాఖ సరిపోదు గనుక రెవెన్యూ మరియు పోలీస్ శాఖ లను సమన్వయ పరిచి. ఈ సమస్య కు పరిష్కరింస్తామని తెలియజేశార. సమావేశం అనంతరం మీడియా సమావేశంలో ఇంచార్జి మంత్రి మాట్లాడారు .ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, డి అర్యో వై సత్యనారాయణ రావు, అనకాపల్లి, నర్సీపట్నం ఆర్డీఓ లు షేక్ అయిషా, వి వి రమణ, జిల్లా ఎక్సయిజ్ అధికారి వి సుదీర్, జిల్లా భూగర్భ గనులు శాఖ అధికారి ఎం శ్రీనివాస్, నీటి పారుదల శాఖ డి ఈ ఈ త్రినాధ్. వివిధ రాష్ట్ర కార్పొరేషన్ ల చైర్మెన్లు పీలా గోవిందా సత్యన్నారాయణ, మళ్ళా సురేంద్ర బాబు, బత్తుల తాతయ్య బాబు, కె విజయ్ కుమార్, డి సి ఎం ఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిని గోకులాల షెడ్ లను సద్వినియోగం చేసుకోండి

**– మండలంలో 42 గోకులాలు మంజూరు**

**– ఇప్పటి వరకు 15 పూర్తి**

**– మార్చి లోగా మిగిలిన నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి**

**– పశుపోషకులకు సూచిస్తున్న ఉపాధి హామీ ఎపిఓ రాజు,**

**: పశుసంవర్ధక శాఖ ఏడి చంద్రశేఖర్**



**చింతపల్లి, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం మంజూరు చేసిన మిని గోకులాలు షెడ్ల నిర్మాణాలను పశు పోషకులు త్వరితగతిన పూర్తి చేసుకుని, సద్వినియోగం చేసు కోవాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అడిషనల్ ప్రోగ్రాం అధికారి రాజు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సమన్వయం తో ప్రభుత్వం "మినీ గోకులాలు షెడ్ల" పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని చింతపల్లి మండలానికి 42 గోకులాల షెడ్ లు మంజూరు చేసిందన్నారు. వాటిలో ఇప్పటి వరకు మండలంలో 15 గోకులాలు షెడ్లు నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలినవి పూర్తి కావాల్సి ఉంద న్నారు. పూర్తి కాని నిర్మాణాలు మార్చి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించామన్నారు. ఇలా ఉండగా రైతులు వారికి ఉన్నటు వంటి పశు సంపదను బట్టి ఒక్కొక్క మిని గోకులాల షెడ్ ల నిర్మాణానికి గాను 90 వేల రూపాయల నుంచి సుమారు రెండు లక్షల 50 వేల రూపాయల వరకు ఇవ్వడం జరుగు తుందన్నారు. అర్హులైన లబ్ధిదారు లకు ప్రభుత్వం మంజూరు చేసిన ఈ పథకాన్ని మండలంలోని గిరి రైతులు సద్వినియోగం చేసు కోవాలని ఆయన సూచించారు. ఈ మేరకు నిర్మాణంలో ఉన్న గోకులం షెడ్ల ను త్వరితగతిన పూర్తి చేయాలని పశు పోషకులకు సూచించినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పశుసంవర్ధక శాఖ ఏడి చంద్రశేఖర్ మాట్లాడుతూ మినీ గో కులాలు పశు పోషకులకు ఎంతో ఉపయోగకర మన్నారు. గో కులాల వలన పశువులకు రక్షణ ఏర్పడు తుందన్నారు. మన్యంలో శీతల వాతావరణం, వర్షాకాలంలో ఈ గోకులాలు పశువులకు రక్షణ కల్పిస్తాయన్నారు. అవకాశం ఉన్న ప్రతి రైతు (పశు పోషకులు) గో కులాల నిర్మాణానికి ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికే మండలం లో 42 గోకులాలు మంజూరు కాగా 15 మంది వాటి నిర్మాణాలు పూర్తి చేసుకుని పశువులకు రక్షణ కల్పించుకున్నారన్నారు. మిగిలిన వారు కూడా వేగంగా మినీ గో కులాల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు.

## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించండి

**చింతపల్లి, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** గూడెంకొత్తవీధి మండలం రింతాడ గ్రామం వద్ద బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన గిరిజనులకు మెరుగైన వైద్యం అందించాలని టిడిపి పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి వైద్యులకు సూచించా రు. స్థానిక ఏరియా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను బుధవారం ఆమె పరామర్శించారు. ప్రమాదం ఎలా జరిగింది,? ఎంతమంది గాయపడ్డారు? తదితర వివరాలను తెలుసు కున్నారు. ప్రమాదంలో మహిళ మృతి చెందడం, 9 మంది గాయపడడం బాధకారమ న్నారు. మెరుగైన వైద్య సేవల నిమిత్తం ఒకరిని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించి మిగిలిన 8 మందికి స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స అందించడం జరుగుతుం దన్నారు. ఈ ప్రమాదంలో గిరి మహిళ మృతి చెందిన విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నా రు. గాయపడిన వారు త్వరగా కోరుకునేందుకు వైద్యులు, వైద్య సిబ్బంది మెరుగైన వైద్యం అందించా లని ఈ సందర్భంగా ఆమె సూచించారు. కార్యక్రమంలో టిడిపి పాడేరు, చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లు గబ్బాడి కుమారి, రోబ్బా హశ్వంత్, ఆ పార్టీ చింతపల్లి మండల అధ్యక్షుడు పూర్ణ చంద్రరావు, చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్, ఆంద్రాబు లక్ష్మణ్, షేక్ ఖాసిం వల్లి, వరి కోటి మహేంద్ర, చల్లంగి సురేష్, రుత్తల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ విధులపై అవగాహన



**నరసన్నపేట, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా నరసన్నపేట పోలీస్ స్టేషన్ బుధవారం విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని సంపత్ సాయి జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థులకు పోలీస్ స్టేషన్లో అందిస్తున్న సేవలు వివరాలు, పోక్సో చట్టం, ట్రాఫిక్ నియమాలు, పోలీసులు ప్రజలకు అందించే సేవలు, పోలీస్ విధులు పోలీస్ ఆఫీసర్ల వివరాలు, తెలియజేశారు. విహెచ్ఎఫ్ సెట్ లో మాట్లాడటం, ప్రజల నుండి పిర్యాదులు స్వీకరణ, పరిష్కారం, కోర్టు విధులు, రిసెప్షన్ పని తీరు, కంప్యూటర్ ఆపరేటర్ పని తీరు, లాకప్ రూము, పిర్యాదులు ఇచ్చేటప్పుడు గౌరవించే పద్ధతులు అన్ని విషయాలు తెలియజేశారు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై ప్రమీల దేవి, శేఖరరావు ఎస్సై 2 , శంకరరావు ఏఎస్ఐ నరసన్నపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు..

# లిటిల్ ఐడల్స్ విద్యార్థి వెన్నెల ప్రతిబ

**- వీరు మామ ఫ్యాషన్ షోలో మొదటి స్థానం**
**- అభినందించిన విశ్రాంత డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి ఫెదరిక్**
**- విద్యార్థుల ఆల్ రౌండ్ డెవలప్మెంట్ మా లక్ష్యం**
**: ప్రిన్సిపల్ బి. స్వాతి**






**నరసన్నపేట, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణం శ్రీరామ్ నగర్ రెండవ వీధిలోని లిటిల్ ఐడల్స్ ప్లే స్కూల్ విద్యార్థి సకళాభక్తుల వెన్నెల ఇటీవల వైజాగ్ లో వీరు మామ నిర్వహించిన రన్ వే గ్లాన్ ఫ్యాషన్ షోలో పాల్గొని మొదటి స్థానం సాధించడం నరసన్నపేట పట్టణానికి గర్వకారణమని విశ్రాంత డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి ఫెదరిక్ అన్నారు. బుధవారం లిటిల్ ఐడల్స్ పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో ఆమె మాట్లాడుతూ చిన్నారుల నైపుణ్యాన్ని వెలికి తీసి ఆల్ రౌండ్ డెవలప్మెంట్ విద్యనందిస్తూ మూడేళ్ల వయసు నుండి చదువు, ఆటపాటలతో పాటు, అంతర్గత నైపుణ్యాలకు శిక్షణ అందించడం అభినందించదగ్గ విషయమని, విద్యార్థులకు అవసరమైన మోరల్ వాల్యూస్, కమ్యూనికేషన్స్ స్కిల్స్, స్వయం రక్షణ విషయాలపై పాఠశాల ప్రిన్సిపల్ బి. స్వాతి అందిస్తున్న శిక్షణ అత్యంత అద్భుతమని కొనియాడారు. విద్యార్థి వెన్నెలను తల్లిదండ్రులు సకలభక్తుల స్వర్ణకుమారి, నవీన్ కుమార్ లను అభినందించారు. కార్యక్రమంలో లిటిల్ ఐడల్స్ ప్లే స్కూల్ డైరెక్టర్ కం ప్రిన్సిపల్ బి.స్వాతి మాట్లాడుతూ నరసన్నపేట పట్టణంలో జాతీయస్థాయి విద్యను అందించేందుకు కృత నిశ్చయముతో విద్యార్థుల ఆల్ రౌండ్ డెవలప్మెంట్ కు అవసరమైన విద్య, అంతర్గత నైపుణ్యాలపై శిక్షణ అందించేందుకు లిటిల్ ఐడల్స్ పాఠశాల కృషి చేస్తుందని, తక్కువ ఫీజులతో అత్యంత నాణ్యతతో కూడిన విద్యనందించడమే తన దృక్పదమని అన్నారు. చిన్నారి వెన్నెల విశాఖపట్నంలో నిర్వహించిన ఫ్యాషన్ షోలో పాల్గొని మొదటి స్థానం సంపాదించడం, రానున్న సౌత్ జోన్ పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించడం నరసన్నపేట పట్టణానికి గర్వకారణం అని, జాతీయస్థాయిలో శ్రీకాకుళం పేరు ప్రతిష్టలు ఇనుమడింప చేసేందుకు చిన్నారి వెన్నెల ద్వారా తనకు అవకాశం కలిగిందని, తన పాఠశాలలో చిన్నారులకు ప్రత్యేక శిక్షణ అందించడంలో అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని తెలియజేశారు. తల్లిదండ్రులు శ్రీరామ్నగర్ రెండవ వీధిలోని లిటిల్ ఐడెల్స్ పాఠశాలను సందర్శించి, పాఠశాలలో అందిస్తున్న వివిధ రకాల అంతర్గత నైపుణ్యాల శిక్షణా కార్యక్రమాలను స్వయంగా తిలకించవచ్చునని, లిటిల్ ఐడల్స్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు జంక్ ఫుడ్, చరవాణిలకు దూరంగా ఉన్నారని, తల్లిదండ్రులు సహకారమే తమ సంస్థ అభివృద్ధికి మూల కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సెలవుపై కొత్తూరు తహసీల్దార్ బాలకృష్ణ



**కొత్తూరు, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** కొత్తూరు తహసీల్దార్ కొప్పల బాలకృష్ణ సెలవు పై వెళ్లారు.స్వంత పనులపై వెళ్లేందుకు టెక్కలి ఆర్డీఓ యం కృష్ణమూర్తి కి తహసీల్దార్ దరకాస్తు చేసుకోగా ఈ నెల 21 నుండి 25 వరకు సెలవు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంచార్జి తహసీల్దార్ గా హిరమండలం తహసీల్దార్ వై జోగారావుకు అప్పగించారు. రీ సర్వే లో భాగంగా గూనభద్ర గ్రామం లో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా ఇటీవల మండలంలో జరిగిన పరిణామాలతో ఆయన సెలవు పెట్టినట్లు తెలుస్తోంది. ఐతే 25తర్వాత తిరిగి ఆయన విధుల్లో చేరుతారా, లేక మళ్ళీ సెలవు కొనసాగిస్తారా అన్న విషయం సంధిగ్ధం ఉంది. బలద గ్రామానికి చెందిన అరుబోలు కమల తన ఇంటికి పొజిషన్ సర్టిఫికెట్ కోసం దరకాస్తు చేసుకోగా ఆమెపై అసభ్యకరంగా ప్రవర్తించారని జిల్లా కలెక్టర్ కు, మంత్రి అచ్చెన్నాయుడు కు పిర్యాదు చేసింది. జరిగిన సంఘటన పై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా యస్ పి కి పిర్యాదు చేసింది. ఇక పోతే తహసీల్దార్ కార్యాలయం కు వచ్చి ఆమె, మరియు ఆమె అనుచరులు దౌర్జన్యం చేశారని వారి పై యస్ సి అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఇక పోతే మండల సర్వ సభ్య సమావేశం లో వైస్ యంపిపి యల్ తులసీ వర ప్రసాదరావు ప్రోటో కాల్ పాటించ కుండా వేదిక పై ఆశీనులయ్యారని, ప్రశ్నిస్తూ దరువులు పడతాయని పరుష పదజాలం తో వాగ్వివాదం జరిగిన సంఘటన తీవ్ర సంచలనం రేకెత్తించింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన తహసీల్దార్ కఠిన చర్యలు తీసుకోవాలని వైస్ యంపిపి తో సహా మెజార్టీ యంపిటిసి లు కలెక్టర్, మంత్రి అచ్చెన్నాయుడు కు పిర్యాదు చేశారు. ఈ సమయంలో తహసీల్దార్ బాలకృష్ణ సెలవు పెట్టడం పలు అనుమానాలు రికేత్తుతున్నాయి.

# 26 న నాగులపల్లి లో భారీ అంబలం పూజ



**మునగపాక, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** మండలంలో నాగులపల్లి గ్రామంలో పాటిమీద శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ఈనెల 26 ఆదివారం భారీ అంబలం పూజ ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీ అన్నపూర్ణమ్మ అయ్యప్ప పీఠం నిర్వహకుడు పోలమర శెట్టి మురళి నూకలయ్య తెలిపారు, గురుస్వాములు బి రాము, రాయి అర్జున్, డి రాము ల పర్యవేక్షణలో భారీ అంబలం పూజ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు స్వాములు శివ, రాజు, సోమేశు, మోహను,లోకేష్,అప్పలనాయుడు, హరీష్, వంశీ, మాధవ, దేవకుమార్, తదితరులు తెలిపారు

# న్యాయమైన సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆగదు

**- సిఐటియు జిల్లా అధ్యక్షుడు చిన్నయ్య పడాల్**



**చింతపల్లి, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** న్యాయమైన సమస్య లు పరిష్కారం చేసే వరకు సమ్మె ఆగదని సిఐటియు జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. స్థానిక ఆసుపత్రి ఒప్పంద పారిశుద్ధ్య కార్మికులతో ఆయన సమావేశం అయ్యా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 రోజుల క్రితం సంబంధిత సూపరిండెం డెంట్ ల ద్వారా పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరి ష్కరించాలని వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ, కనీసం సమస్య పరిష్కారానికి గుత్తేదారులు ముందుకు రాకపోవడం బాధా కరమని అన్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లోనే సమ్మెకు దిగడం జరిగిందన్నారు. ధరలు ఆకాశాన్ని అంటుతున్న ప్రస్తుత రోజుల్లో పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చే వేతనాలలో కోత విధిస్తున్నారని, 2024 అక్టోబర్లో పెరిగిన ధరల ప్రకారం కనీసం 18,600 రూపాయల వేతనం ఇవ్వాలని, కానీ 11వేల రూపాయలు మాత్రమే వేత నంగా ఇస్తున్నారని ఈ సందర్భంగా ఆయన మండిపడ్డారు. రోజు ఏ పని చేయాలో నిర్దిష్టంగా క్యాలెండర్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో డి, రామారావు, డి, ఈశ్వరావు, డి, గిరిబాబు, గిరి, రాములమ్మ, గున్నమ్మ, గంగమ్మ, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**శ్రీకాకుళం, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** పశు సంరక్షణకు కృషి పశు వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే అన్నారు. కిల్లిపాలెంలో పశువైద్య శిబిరాన్ని ప్రారంభించి పశువుల సంరక్షణకు వైద్యులు కృషి చేయాలని శాసనసభ్యులు గొండు శంకర్ పేర్కొన్నారు. పశు వుల సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. లేగ దూడల ప్రదర్శన నిర్వహించి , బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు, ప్రజా ప్రతినిధులు, పశుసంవర్ధక శాఖ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి

**: డిప్యూటీ లేబర్ కమిషనర్ దినేష్ కుమార్**



**శ్రీకాకుళం, అక్టోబరు 22, మేజర్‌న్యూస్:** దుఖాణాలు, సంస్థలలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ దినేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. అక్టోబరు 22వ తేదీన శ్రీకాకుళం కార్యాలయంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ (EODB) ప్రకారంగా ఆన్లైన్ లో తనిఖీ నిర్వహించమని వచ్చిన దుకాణం, సంస్థలును తనిఖీ చేసి అందులో పనిచేసిన పదమూడు కార్మికులకు కనీస వేతనంల చట్టం ప్రకారం తక్కువ వేతనాలు చెల్లిస్తున్నట్లు తనిఖీ సమయములో కనుగొన్నట్లు పేర్కొన్నారు. సంబంధిత యజమానుల నుండి 92874/- (అక్షరాల తొంబై రెండు వేల ఎనిమిది వందల డెబ్బై నాలుగు రూపాయలు) తేడా ఉండటంతో తేడా ఉన్న వేతనాన్ని డి.డి. ల రూపంలో చెల్లించినట్లు ఆ ప్రకటనలో వివరించారు.

# డాక్టర్ మాదినకు పద్మశ్రీ

### - వి సుబ్బారావుకు రైతు నేస్తం పురస్కార

**శ్రీకాకుళం, అక్టోబర్ 22, మేజర్న్యూస్:** డా. మాదినకు పద్మశ్రీ ఐ. వి.సుబ్బారావు "రైతు నేస్తం" పురస్కారం ఈ నెల 26 న హైదరాబాదులో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడుచే ప్రదానం"పద్మశ్రీ ఐ.వి సుబ్బారావు రైతు నేస్తం పురస్కారానికి" డా.మాదిన ప్రసాదరావు ను ఎంపిక చేసినట్టు రైతు నేస్తం చైర్మన్ పద్మశ్రీ యడ్లపల్లి వెంకటేశ్వరరావు పత్రిక ప్రకటనలో తెలియజేశారు. ఈ పురస్కారాల కార్యక్రమం అక్టోబర్ 26, 2025న హైదరాబాద్ లో శంషాబాద్ దగ్గరలో ఉన్న స్వర్ణభారత్ ట్రస్ట్ లో ఉదయం 11 గంటలకు రైతు నేస్తం మరియు ముప్పవరపు ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పూర్వ ఉప రాష్ట్రపతి గౌరవనీయులైన శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు గారు పాల్గొని ఈ పురస్కారం అందచేస్తారు. డా. మాదిన ప్రసాదరావు విశాఖపట్నంలో సహాయ సంచాలకునిగా పనిచేస్తున్నారు.పశు సంవర్ధక కార్యక్రమాలను విశేషంగా ప్రజల్లోకి తీసుకొని రైతుల్లో అవగాహన పెంచేలా విశేష సేవలు అందించారు. పాడి,జీవాలు, కోళ్లు మొదలైన రంగాల్లో ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు ఎంతోమందికి శిక్షణ తరగతులు బోధిస్తూ మార్గనిర్దేశుకులుగా పనిచేశారు. వాట్సాప్ వంటి సోషల్ మీడియా ద్వారా రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలకు పశు వైద్యం అందిస్తూ పాడి రైతులకు వెన్నుదన్నుగా నిలిచారు. పశు వైద్యంపై పలు వ్యాసాలు, పుస్తకాలు, అభ్యుదయ రైతుల విజయ గాథలు రచించారు. 31 సంవత్సరాలుగా మూగ జీవాలకు సేవలు అందిస్తూనే



రైతులకు, పశు వైద్య సిబ్బందికి ప్రయోగాత్మక శిక్షణ ఇచ్చేందుకు పలు లఘు చిత్రాలను, 300 పైగా వీడియోలను రూపొందించారు. రైతులకు ఎప్పటికప్పుడు ప్రభుత్వ పథకాలను,సూచనలు,సలహాలను ఇచ్చేందుకు స్వంతగా యూట్యూబ్ చానెల్ ను ప్రారంభించి లక్షకు పైగా సబ్స్క్రైబ్ తో సిల్వర్ క్రియేటర్ అవార్డు ను కూడా అందుకున్నారు.ఇప్పటికీ రాష్ట్ర స్థాయి లో బంగారు పతకం తో పాటు రెండు రాష్ట్ర స్థాయి అవార్డులు, ఒక జాతీయ స్థాయిలో అవార్డును, జిల్లా స్థాయిలో 10 స్వతంత్ర దినోత్సవ పురస్కారాలను కూడా పొందివున్నారు. డా.మాదినకు రైతు నేస్తం పురస్కారం ప్రకటించడం పట్ల రాష్ట్ర పశు సంవర్ధక డైరెక్టర్ డా.దామోదర్ నాయుడు, అదనపు డైరెక్టర్ డా.ఎండ సింహాచలం, విశాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ డా.శంకరరావు, ఉప సంచాలకులు డా.చంద్రశేఖర్ తో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# పెసా కమిటీ లు ఎదు ర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### - ప్లాస్టిక్ వినియోగంపై గ్రామాలలో అవగాహన కల్పించండి
### - పర్యాటక ప్రాంతాలలో ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేదిద్దాం
### - పెసా కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శులకు సూచించిన
### : ఎంపీడీవో సీత మహాలక్ష్మి



**చింతపల్లి, అక్టోబర్ 22, మేజర్న్యూస్:** పెసా కమిటీ లు ఎదు ర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎంపీడీవో సీతామహాలక్ష్మి అన్నారు. పెసా కమిటీ మండల కన్వీనర్ దూరి రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన పె సా కమిటీ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా పెసా కమిటీ సభ్య లు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆమె ముందు ఉంచా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ పీసా కమిటీలు ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు సమావేశాలు నిర్వహించు కోకపోవడంతో పీసా కమిటీ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి రాలేద న్నారు. ఇప్పటికైనా సమావేశం ఏర్పాటు చేసుకొని సమస్యలపై చర్చించుకోవడం సంతోషకర మన్నారు. సమిష్టిగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలని, పరిష్కారం కాని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అదే క్రమంలో ప్లాస్టిక్ రహిత సమాజం కోసం గ్రామాలలో ప్లాస్టిక్ వినియోగం పై అవగాహన కార్యక్రమాలు నిర్వ హించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకం వలన అనేక అనర్ధాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం ప్లాస్టిక్ వాడకం పెనుముప్పుగా మారింద న్నారు. ప్లాస్టిక్ వినియోగం వలన వాతావరణ కాలుష్యమే గాక, నీటి కాలుష్యం ఏర్పడు తుందన్నారు. అదే క్రమంలో కాలువలలోను ప్లాస్టిక్ వ్యర్ధాలు వేయడం వలన మురుగు నీరు పారే అవకాశం లేకపోవడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయని, తద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా తదితర దోమ కారక వ్యాధులు వ్యాపించే అవకాశం లేకపోలేదన్నారు. ఇటువంటి వాటన్నింటిపై పీసా కమిటీ సభ్యులు గ్రామాలలో అవగాహన కల్పించా లని, అదేవిధంగా పి ఎస్ ఆర్ కమిటీ సభ్యులకు ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకు రావాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ కార్య క్రమంలో పీసా కమిటీ మండల కన్వీనర్ సరమండ నాగరాజు, చిలకమ్మ, వివిధ పంచాయతీ లకు చెందిన పీసా కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# అపరిస్కృత సమస్యలు పరిష్కరించాలని సమ్మె




**అరకులోయ, అక్టోబర్22, మేజర్న్యూస్:** అపరిస్కృత సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అరకులోయ వైద్య విధాన పరిషత్ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు,సెక్యూరిటీ గార్డులు సమ్మె చేపట్టారు. న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం పారిశుధ్య కార్మికులు,సెక్యూరిటీ గార్డులు బుధవారం నుంచి సమ్మె బాట పట్టారు.స్థానిక ఏరియా ఆసుపత్రి ముంగిట ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి విధులు బహిష్కరించి సమ్మెకు దిగారు.సిఐటియు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు,సెక్యూరిటీ గార్డులు సమ్మె బాట పట్టడంతో ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రత,భద్రత లోపించిందని చెప్పక తప్పదు. ఈ సందర్భంగా సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి వి. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ 2024 వ సంవత్సరంలో వేతనాలు పెంచుతూ ఇచ్చిన జీవోను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కనీస వేతనం 18, 600 రూపాయలు వంతున చెల్లించాలని,పెంచిన వేతన జీవో ప్రకారం 2024 వ సంవత్సరం ఏరియర్స్ చెల్లించాలని ఆయన తెలిపారు.కొత్త కార్మికులకు పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని,ప్రతి నెల 5వ తేదీలోగా వేతనాలు చెల్లించేలా చర్యలు చేపట్టాలని,కార్మికుల భద్రత కోసం గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, డ్యూటీ చార్ట్ ను ఏర్పాటు చేసి కార్మికులకు అదనపు పనులు అప్పగించరాదని,టెండర్ల విధానాన్ని పూర్తిగా రద్దు చేసి ప్రభుత్వమే కార్మికులకు నేరుగా వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని,మహిళా కార్మికులకు జీతంతో కూడిన మెటర్నటీ లీవ్స్,చట్టప్రకారం 9 జాతీయ సెలవులు మంజూరు చేయాలని వి.ఉమామహేశ్వర రావు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా సిఐటియు సహాయ కార్యదర్శి భగత్ రామ్,స్థానిక ఏరియా ఆసుపత్రి శానిటేషన్, సెక్యూరిటీ గార్డు వర్కర్స్ యూనియన్ అల్లూరి జిల్లా కార్యదర్శి రఘు, కార్యనిర్వహక సభ్యులు ద్రౌపతి,బాలన్న,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా అటవీ సంపద దోపిడి,స్పందించని అధికారులు.

**అనంతగిరి, అక్టోబర్ 22, మేజర్న్యూస్:** అనంతగిరి మండలం శివలింగపురం గ్రామంలో ప్రధాన రహదారిపై విచ్చలవిడిగా గిరిజనేతరులు, అటవి సంపాదను రోడ్డు పై లైసెన్స్ వ్యాపారంలా అమ్ముకుంటున్నారని గ్రామ ప్రజలు పలుమార్లు హెచ్చరించిన రాజకీయ నాయకులకు ముడుపులు చెల్లించి వారి ప్రోద్బలంతో కొనసాగిస్తున్నారనీ, గ్రామ ప్రజలంతా వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి అటవీ సంపాదన కాపాడాలని గ్రామ ప్రజలందరూ కోరుకుంటున్నారు

# ఆదివాసీ మహిళా సమస్యలపై సమరశీల పోరాటాలు

**అరకులోయ, అక్టోబర్22, మేజర్న్యూస్:** ఏజెన్సీ ప్రాంతంలో దీర్ఘకాలంగా ఆదివాసీ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని కార్యకర్తలకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)జాతీయ కమిటీ కోశాధికారి ఎస్.పుణ్యవతి పిలుపునిచ్చారు.అరకులోయ





గిరిజన సంఘం కార్యాలయ భవనంలో మహిళలకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతుల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని బుధవారం మాట్లాడారు.పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని,ఈ నేపథ్యంలో ఆదివాసీ మహిళల సమస్యలపై నిరంతరం పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆమె చెప్పారు.ఆదివాసీ మహిళలు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని,భారత రాజ్యాంగబద్ధంగా ఆదివాసీ మహిళలకు సంక్రమించిన చట్టాలు,హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు.ఆదివాసీ మహిళలకు ఐద్వా అండగా ఉండడమే కాకుండా వారి సమస్యలపై ఉద్యమిస్తుందని ఆమె తెలిపారు.దేశంలో కోటి 60 లక్షల సభ్యత్వాలు ఉన్న ఐద్వా అతి పెద్ద సంఘమని, ఈ సంఘం సమస్యలు ఎక్కడుంటే అక్కడ ప్రత్యక్షమవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతంలో కార్పొరేట్ కంపెనీలు చొరబడి గిరిజన చట్టాలను ఉల్లంఘించి,వారి హక్కులను కాలరాస్తూ సంపదను కొల్లగొట్టె ఆలోచనల్లో ఉన్నాయని,ఈ మేరకు ఆదివాసులు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు.గిరిజన సంపదను దోచుకోవడానికి ప్రయత్నించే వారిని తరిమి తరిమి కొట్టాలని ఆమె పిలుపునిచ్చారు.కేంద్రంలో బిజెపి,రాష్ట్రంలో టిడిపి కార్పొరేటర్లకు అనుకూలంగా ఉన్నాయని,జగమెరిగిన ఈ నగ్న సత్యాన్ని గిరిజనులంతా గమనించాలని ఐద్వా జాతీయ కమిటీ కోశాధికారి ఎస్. పుణ్యవతి కోరారు.ఈ కార్యక్రమంలో గిరిజన మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.హైమా,అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం అల్లూరి జిల్లా నాయకులు వి.వి.జయ, దేవుడమ్మ,శశికళ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలు-హక్కులపై అవగాహన అవశ్యం

**అరకులోయ, అక్టోబర్22, మేజర్న్యూస్:** మహిళా చట్టాలు,హక్కులపై విద్యార్థినులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు అన్నారు.స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినులకు మహిళా చట్టాలు,హక్కులపై క్షుణంగా బుధవారం అవగాహన కల్పించారు.స్టూడెంట్స్ ఇండక్షన్ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి.చలపతిరావు మాట్లాడుతూ మహిళల భద్రత కోసం రాజ్యాంగం పక్కాగా చట్టాలు రూపొందించి హక్కులను కల్పించిందన్నారు.ఈ చట్టాలు, హక్కులను మహిళలు సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు.మహిళా చట్టాలు,హక్కుల అవగాహన సదస్సులో రాష్ట్ర మానవ హక్కుల నేర నిరోధక సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు కె.కృష్ణకుమారి మాట్లాడుతూ ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థినులు మహిళా చట్టాలు,హక్కుల కోసం పూర్తిగా తెలుసుకోవాలన్నారు. మహిళా చట్టాలు,హక్కులపై అవగాహన కలిగి ఉన్న నాడు జీవితంలో ఆ చట్టాలు, హక్కులు ఎంతగానో ఉపయోగపడుతోందన్న అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేశారు.గిరిజన ప్రాంతంలో చట్టాలు,హక్కులపై హెచ్ ఆర్ ఏ సి ఏ అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి గిరిజనులను చైతన్య పరుస్తోందని ఆమె తెలిపారు.నిరుపేద కుటుంబాలను ఆదుకోవడం, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు,గిరిజన చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించడం.పాఠశాలలు, కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు లక్ష్యంపై దిశ, నిర్దేశం చేయడం,చెడును వీడి మంచి మార్గాలపై పయనిచండంటూ వివరించడం తదితర వంటి కార్యకలాపాలు చేపడుతున్నట్టు హెచ్ఆర్ఏసిఏ రాష్ట్ర అధ్యక్షురాలు కె.కృష్ణకుమారి తెలిపారు.అనంతరం మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కె.కృష్ణకుమారిని కళాశాల ప్రిన్సిపాల్,సిబ్బంది కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ ఇండక్షన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ సుభాన్ బడ్నాయక్,కళాశాల అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి మున్సిపల్ విభాగం జిల్లా కార్యదర్శిగా కన్నేటి సుబ్బారెడ్డి



**ఆరిలోవ, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసిపి పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జీవీఎంసీ, 12వ వార్డు ప్రాంతానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు కన్నేటి సుబ్బారెడ్డికి జిల్లా మున్సిపల్ విభాగం కార్యదర్శిగా నియమతులు జారీ చేశారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 12 వ వార్డు పార్టీ అధ్యక్షులుగా పనిచేశానని , పార్టీ మీద, జగన్మోహన్ రెడ్డి అభిమానంతో పార్టీ బలోపేతానికి కృషిచేసి, పార్టీ అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు. నేను చేసిన సేవలను గుర్తించి నాపై నమ్మకంతో పదవి అప్పగించిన జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఈ పదవి రావడానికి సహాయ సహకారాల అందించిన ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త కురసాల కన్నా బాబు కు, విశాఖ జిల్లా అధ్యక్షులు కేకే రాజు, విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు, 12 వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి రామన్నకు పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎల్ఆర్ఎస్ ని వినియోగించుకోండి

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)



అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసి 2025 జూన్ 30 లోపు రిజిస్ట్రేషన్ చేసుకొన్న మధ్యతరగతి ప్రజలకు వాటిని క్రమబద్ధీకరించుకొనే అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తున్నట్టు వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్ కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవడం ద్వారా సులువుగా భవన నిర్మాణ అనుమతులు పొందవచ్చునన్నారు. అదేవిధముగా లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు కల్పించబడతాయని కావునా విధించిన గడువు అక్టోబర్, 23వ తేదీ ముగుస్తోందని చెప్పారు. కావున నిర్దేశిత దస్తావేజులు మరియు సంబంధిత పత్రాలతో స్వయంగా గాని, లైసెన్స్ టెక్నికల్ పర్సన్ ద్వారా గానీ దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ పిలుపునిచ్చారు.

## ఉచిత ఆరోగ్య పరీక్షలు ను సద్వినియోగం చేసుకోండి

**- విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి**



**ఆరిలోవ, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు పరిధి లో గల ఆరిలోవ కాలనీ లాస్ట్ బస్టాప్ దగ్గర గల జీవీఎంసీ కళ్యాణమండపం లో మెప్మా ఆధ్వర్యంలో సఖి సురక్ష కార్యక్రమం లో భాగంగా సుమారు మూడు వందల మహిళలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు , వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ స్థానిక కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సఖి సురక్ష కార్యక్రమం ద్వారా మహిళలకు దీర్ఘకాలిక వ్యాధులు రక్తపోటు మధుమేహం థైరాయిడ్ కొలెస్ట్రాల్ గుండు జబ్బులు ప్రమాదం రక్తహీనత మహిళలు ప్రత్యేక క్యాన్సర్లు (రొమ్ము గర్భాశయం నోటి క్యాన్సర్లు ముందస్తు గుర్తింపు), పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడి శ్రీరామ్ సిఓ అప్పలకొండ 12, 13 వ వార్డు అధ్యక్షులు గాడి సత్యం, పోత్రకొండ. ధర్మారావు, 12,9 వార్డు ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు, బుడుమూరి గోవింద్, పార్లమెంట్ పార్టీ సెక్రెటరీ ఏడువాక సన్యాసిరావు, జనసేన పార్టీ అధ్యక్షులు నీలి పైడ్రాజు, క్లస్టర్ ఇంచార్జ్ బాలస్వామి సెక్రటరీ సురేష్ మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, వడిసెల శ్రీను,జక్కన్న, నాయకులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోండి

**పద్మనాభం, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం అయినాడ గ్రామం లో వైఎస్ఆర్సిపి భీమిలి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కోటి సంతకాల సేకరణలో భాగంగా బుధవారం అయినాడ గ్రామంలో ప్రభుత్వ వైద్య కాలేజీలు ప్రైవేటు పరం చేయొద్దంటూ సంతకాల సేకరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వైద్యం ప్రజల హక్కుని రాజ్యాంగంలో విద్యా వైద్యం ప్రభుత్వం బాధ్యతని తెలియజేశారని కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వాళ్లు స్వలాభం కోసం ప్రభుత్వ ప్రజా అవసరాలకు ఉపయోగకరమైనవన్నీ వారి సొంత లాభాపేక్ష కోసం ప్రైవేటు వ్యక్తులు చేతుల్లో పెడుతున్నారని దీనిలో భాగంగా ప్రజలకి అందాల్సిన ఉచిత వైద్యాన్ని ప్రైవేటుపరం చేస్తున్నారని, దేశంలో ఎక్కడా లేని విధంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలను తీసుకువస్తే కొన్ని నిర్మాణం పూర్తి అవ్వగా మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని వాటిని నడపడం మా వల్ల కాదని ప్రైవేట్ వ్యక్తులు చేతుల్లో పెట్టడానికి కూటమి ప్రభుత్వం సిద్ధమయ్యిందని అన్నారు. కూటమి మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి ప్రజలకు జ్వరం వస్తే నాదా బాధ్యత నాకు జ్వరం వస్తే ఎవరిది బాధ్యత అని పేద ప్రజలను చూసి వ్యంగంగా మాట్లాడుతుంటే ప్రస్తుత ప్రభుత్వం తీరు ఇంకా ఎలా ఉంటుందో అని అన్నారు. ఈనెల 28వ తారీఖున భారీ ఎత్తున నియోజకవర్గ స్థాయిలో ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ప్రతి గ్రామాలలో కూడా గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు అందులో భాగంగా అయినాడ గ్రామంలో గ్రామ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఈ గ్రామ కమిటీలను



అయినాడ గ్రామంలో వైఎస్ఆర్సిపి నాయకులు పార్టీ అభిమానులు కార్యకర్తలు అందరూ కలిసి ఏకాస్తులై నిర్ణయించినవని తెలియజేశారు.

గ్రామస్థాయి వైసిపి పార్టీ ప్రెసిడెంట్ కోరాడ రమేష్, యూత్ ప్రెసిడెంట్ చందక సతీష్, సోషల్ మీడియా అధ్యక్షులు జి ఆంజనేయులు, బీసీ సెల్ అధ్యక్షులు టి అప్పలనాయుడు, రైతు రైతు విభాగం అధ్యక్షులు చెందక రమణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు బి సూర్యనారాయణ, మహిళా విభాగం అధ్యక్షులు టి సునీత లను నియమించడం జరిగినది. ఈ నియామకం అయినాడు సర్పంచ్ మామిడి ఆరంజ్యోతి శివరామకృష్ణ, ఏఎంసి ఎక్స్ వైస్ చైర్మన్ కోరాడ పాపారావు, కోరాడ రమణమ్మ రామేశ్వరరావు ల ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు స్థానిక ఎంపీపీ రాంబాబు జడ్పీ వైస్ చైర్మన్ ఎస్ గిరిబాబు ఇతర మండలాల నాయకులు మండల వైసీపీ పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణహిత గ్రీన్ క్రాకర్స్ తోనే దీపావళి వేడుకలు చేసుకోవాలి

**నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి**

(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

విశాఖ నగర వాసులు ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకున్న ఈ సంవత్సర దీపావళి వేడుకలలో గత మూడు సంవత్సరాల కంటే చాలా తక్కువ వాయు కాలుష్యం నమోదు కావడం నగర వాసుల ఆరోగ్యంతో పాటుగా పర్యావరణానికి ఎంతో మేలు కలిగించే అంశమని నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి తెలిపారు. అనధికార బాణసంచా సామాగ్రి, అక్రమ మందుగుండు నిల్వల పై నిరంతరం దాడులు జరిపి, నగర ప్రజలు నకిలీ మందు గుండు సామాగ్రి కాకుండా పర్యావరణహిత గ్రీన్ క్రాకర్స్ మాత్రమే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నగరంలో తక్కువ వాయు కాలుష్యం నమోదు కావడానికి ఇది కూడా ఒక కారణమని చెప్పారు. ఈ దీపావళి సందర్భముగా కమిషనరేట్ పరిధిలో ప్రతీ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్లకు వారి వారి స్టేషన్ పరిధిలలో అనధికార (లైసెన్స్ లేని) బాణసంచా సామాగ్రి , నాన్-గ్రీన్ క్రాకర్స్ పై మెరుపు దాడులు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. అదే నిజంగా నగర టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ లకు తగు అదేశాలు జారీచేసి, నగర వ్యాప్తంగా నాన్-గ్రీన్ క్రాకర్స్ ను నిర్వీర్యం చేసామని తెలిపారు. అనధికార (లైసెన్స్ లేని) బాణసంచా సామాగ్రి, నాన్-గ్రీన్ క్రాకర్స్ పై మెరుపు దాడులు జరిపి



39 కేసులు నమోదు చేసి, రూ. 7,62,892 ల విలువ గల 743 బాణసంచా సామాగ్రి ప్యాకెట్లను సీజ్ చేయడం జరిగిందన్నారు. తద్వారా ఈ సంవత్సరం దీపావళి తర్వాత, గత మూడు సంవత్సరాల కంటే తక్కువగా నగరంలో వాయు కాలుష్యం నమోదు కావడం గమనార్హం అని చెప్పారు. ఈ సంవత్సరం మాదిరి గానే, ప్రతీ సంవత్సరం దీపావళిని ఆనందోత్సాహాలతో జరుపుకుంటూ, అనధికార (లైసెన్స్ లేని) బాణసంచా నిల్వలకు, అమ్మకాలకు, కొనుగోళ్లకు దూరముగా ఉండి పర్యావరణహిత గ్రీన్ క్రాకర్స్ తో దీపావళి వేడుకలు చేసుకోవాలని నగర ప్రజలకు సూచించారు.

# వందే వృషభం....వృషభోత్సవం



(మేజర్ న్యూస్, విశాఖపట్నం)

సింహాచలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు గారి ఆదేశాల మేరకు బుధవారం శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం వారి గోశాలలో గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సేవా సంఘం, ఆంధ్రప్రదేశ్ వారి సౌజన్యం తో అత్యంత వైభవం గా వృషభోత్సవం జరిగింది.. గోశాల సూపరింటెండెంట్ జీ వీ ఎస్ కే ప్రసాద్, వాసు ల ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం జరిగింది.. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం లో గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సేవా సంఘం, అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, కార్యదర్శి అశోక్ చేవ్వాకుల, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా దాట్ల వర్మ మాట్లాడుతూ.. మన భారతీయ వ్యవసాయ వృత్తికి ప్రధాన ఆధారం వృషభం(ఎద్దు). సనాతన భారతీయ సంస్కృతిలో వృషభ విశిష్టత చాలా గొప్పదని అన్నారు. మహాశివుని వాహనం మొదలుకొని మన వైదిక ధర్మంలో అడుగడుగునా వృషభ విశిష్టత మనం దర్శిస్తూనే ఉన్నామని, అంతటి విశేషమైన వృషభాన్ని మన పూర్వికులు సదా ఆరాధిస్తూ వృషభ ఆరాధన గావించేవారని చెప్పారు . అలా మన పూర్వికులు ఆచరించి ఆరాధించిన ఉత్సవాలలో వృషభోత్సవం ఒకటని, ఈ వృషభోత్సవ సందర్భంగా మనకి పరోక్షంగాను ప్రత్యక్షంగాను మానవాళిని ఆహారాన్ని సేద్యం చేసి అందిస్తున్న రైతులని మనం సన్మానించడం విశేషమని పేర్కొన్నారు. దేశం సుభిక్షంగా ఉంది అని చెప్పడానికి రైతు అంతర్గత బహిర్గత కృషి చాలా ఉన్నదని,అలాంటి రైతుని మనం వృషభోత్సవ పండుగనాడు సన్మానించి మన కృతజ్ఞతలు తెలపడం ప్రతి మానవుని భాద్యతగా భావించాలని చెప్పారు. ఈ వృషభోత్సవం ఆచరించడం వలన వాతావరణం లోని మార్పుల వల్ల వాటిల్లే రోగాలను మనం అరి కట్టగలమని, ఒక ఋతువు నుంచి మరో ఋతువు మారుతున్న సమయంలో వాతావరణం లో మార్పు వస్తుందని వివరించారు. మన పూర్వికులు ఆచరించి కనుమరుగు అయిన ఈ వృషభోత్సవం అనే ఉత్సవాన్ని మళ్ళీ తిరిగి మానవాళికి పరిచయం చేస్తూ మానవాళిని ఉత్తేజ పరుస్తూ వైదిక వ్యవసాయ విషయంపైన విశేష కృషి చేస్తున్నట్లు గా గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సేవా సంఘం, ఆంధ్రప్రదేశ్ ప్రతిఏటా వృషభోత్సవాలను నిర్వహిస్తోందని తెలిపారు.

## మాలధారణ భక్తులకు అన్నప్రసాద వితరణ ప్రారంభించిన ఎరుమేలి అయ్యప్ప అన్నదాన సమారాధన సేవా ట్రస్ట్



**అక్కయ్యపాలెం, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** ఎరుమేలి అయ్యప్ప అన్నదాన సమారాధన సేవా ట్రస్ట్ ఆద్వర్యంలో ఆంధ్రజ్యోతి ప్రెస్ ప్రక్కన, పోర్టు హాస్పిటల్ ఎదురుగా ఖాళీ స్థలంలో ప్రతీ ఏటా లాగే ఈ సంవత్సరం కూడా అయ్యప్ప, భవాని మాల ధరించిన దీక్ష స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఋషి పీఠం అధిపతి శ్యామ్ , శ్రీ నృసింహ భాస్కర జ్యోతిష్యాలయ భాస్కర్ శర్మ , విశాఖ సమాచార్ దినపత్రిక వీరభద్ర రావు, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యులు గంట్ల శ్రీనుబాబుహాజరై వారి చేతుల మీదగా ప్రారంభించారు. ఈ అన్న ప్రసాద వితరణన ఈనెల 22 తేదీ నుండి డిసెంబర్ 5 వ తేదీ వరకు (45 రోజులు) పాటు జరుగుతుందని ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు. గత 16ఏళ్లుగా నిర్విరామంగా మాల ధరించిన భక్తులకు 45 రోజులు పాటు అన్న సమాధాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వేలాది భక్తులకు బిక్ష ఏర్పాటు చేస్తున్నామని, దాతలు కూడా ఈ కార్యక్రమానికి అన్ని విధాలా సహకరిస్తున్నారని ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేట్ కర్ణకు వ్యతిరేకంగా వైసీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల ఉద్యమం



**అనందపురం, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం గిడిజాల పంచాయతీలో కూటమి ప్రభుత్వ అధికారులకు వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డి స్థాపించిన 17 మెడికల్ కాలేజీ లు అందులో ఐదు మెడికల్ కాలేజీలు పూర్తి కాగా వాటిని చంద్రబాబు నాయుడు పి పి పి విధానం ద్వారా ప్రైవేట్ వ్యక్తులకు కట్టపెట్టేయాలని చూస్తున్నారని ఇలా జరిగితే పేదవారికి వైద్యం దూరమవుతుందని 17 మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నడిపించాలని ప్రైవేట్ ప్రైవేట్ వ్యక్తులకు ధారాధత్వం చేయకూడదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ మజ్జి శ్రీను (చిన్న శ్రీను) ఆదేశాలతో ఆనందపురం మండల నాయకులు సమక్షంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ పై వ్యతిరేకంగా కోటి సంతకాల ఉద్యమ కార్యక్రమ భాగంగా బుధవారం సంతకాల సేకరణ చేయడం జరిగింది కార్యక్రమంలో పార్టీ మండల ప్రెసిడెంట్ బంక సత్యం జడ్పిటిసి కోరాడ వెంకటరావు వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు వైస్ ఎంపీపీ పాండ్రింకి శ్రీను స్థానిక సర్పంచ్ షినగం అప్పలరాజు.కోరాడ ముసలి నాయుడు షినగం రాంబాబు మిగతా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంటా శ్రీనివాసరావుకు 500 మోటార్ సైకిల్ తో ఘన స్వాగతం

**ఆనందపురం, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కూటమిని గెలిపించుకుని సత్తా చాటాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. కొత్తగా ఎంపికైన టీడీపీ ఆనందపురం మండల కమిటీతో బుధవారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా తర్లువాడలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో 26 పంచాయతీల్లో ప్రతి పంచాయతీలోనూ తనకు మెజారిటీ ఇచ్చిన విధంగానే ఏకపక్ష ఫలితాలు తీసుకు రావాలని పిలుపునిచ్చారు. టీడీపీకి ఆవిర్భావం నుంచీ ఆనందపురం మండలం పార్టీకి ఎప్పుడూ కంచుకోటేనని.. పదవిని బాధ్యతగా భావించి బలోపేతం చేయాలని కమిటీకి సూచించారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఒకే కుటుంబమని.. వర్గ, విభేదాలు పక్కన పెట్టి సమష్టిగా పని చేయాలన్నారు. 2014- 19 మధ్యలో మంత్రిగా ఉంటూ నియోజకవర్గాన్ని రూ. 4,700 కోట్లతో అభివృద్ధి చేశానని తెలిపారు. 93 వేల ఓట్ల మెజారిటీ ఇచ్చిన ప్రజలకు అభివృద్ధి కానుకగా ఇచ్చి రుణం తీర్చుకుంటానని పేర్కొన్నారు.

గూగుల్ డేటా సెంటర్ రాకతో మండలంలోని తర్లువాడ పేరు ప్రపంచమంతా మార్మోగిపోతోందని గంటా శ్రీనివాసరావు చెప్పారు. భూములు తీసుకునే కంపెనీతో పాటు భూములిచ్చిన రైతులు కూడా ఆనందంగా ఉండాలని.. దీని కోసం అవసరమైతే ప్రభుత్వ పాలసీ మార్చడానికి కూడా సిద్ధమని తర్లువాడ పరిహారం విషయంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేశారన్నారు. గూగుల్ డేటా సెంటర్ కోసం భూముల్ని కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం సహా ఉద్యోగాలు.. ఉపాధి.. ఇళ్ల స్థలాలు.. ఇస్తామని తెలిపారు. నోటిఫికేషన్ ఇచ్చిన భూముల పరిహారాన్ని పెంచడం జరగదని, ప్రత్యేక కేసుగా పరిగణించి తర్లువాడలో ప్రభుత్వం పెంచుతూ నిర్ణయం తీసుకుందన్నారు. గంభీరం ఐ.ఐ.ఎం. భూసేకరణ పరిహార విధానం దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్, సిఫీ, సత్వా వంటి కంపెనీల రాకతో విశాఖ ఐటీ



హబ్ గా మారనుందని చెప్పారు. పెన్షన్ మొదలుకుని తల్లికి వందనం వరకూ అన్ని పథకాల అమలులో వైసీపీ ప్రభుత్వం ప్రజల్ని దారుణంగా మోసం చేసిందని.. కూటమి ప్రభుత్వం షరతులు లేని సంక్షేమం అందిస్తుందన్నారు. అంతకుముందు ఆనందపురం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నుంచి తర్లువాడ జంక్షన్ వరకూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. తర్లువాడ సర్పంచ్ బి.ఆర్.బి. నాయుడు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఆనందపురం, భీమిలి, పద్మనాభం మండల పార్టీ అధ్యక్షులు తాట్రాజు అప్పారావు, కోరాడ రమణ, సరగడ అప్పారావు, కూటమి నాయకులు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, చిక్కాల విజయ్ బాబు, గాడు వెంకటప్పుడు, ఆబోతు అప్పల రాము ఎర్ర రాజు, కె. శ్రీకాంత్ రాజు, కర్రి శ్రీనివాస్, గంట్రెడ్డి సోంబాబు, లొడగల రమణ , బమ్మిడి ఉమా. కాకర రమణ, బంకు రాజు, నాగోతి సత్యనారాయణ, కసిరెడ్డి దామోదరరావు, వాండ్రాసి అప్పలరాజు, చెట్టిపల్లి గోపీ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఈపీడీసీఎల్ లో నూతన విద్యుత్ కనెక్షన్ విధానం

- **"ఈస్ అఫ్ లివింగ్ " లో భాగంగా కొత్త విద్యుత్ కనెక్షన్ ఛార్జీల సరళీకరణ**
- **రాష్ట్రవ్యాప్తంగా ఒకే రకమైన ఛార్జీలు**
- **పారదర్శకతతో కూడిన సత్వర సేవలు**
- **ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి**



**విశాఖపట్నం, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** కొత్త విద్యుత్ కనెక్షన్ల జారీలో విద్యుత్ వినియోగదారులకు పారదర్శకతతో కూడిన సత్వర సేవలు అందించేందుకు ఏపీఈఆర్సీ నియమావళికి అనుగుణంగా కొత్త విద్యుత్ కనెక్షన్ విధానాన్ని తీసుకురావడం జరిగిందని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా, ప్రభుత్వ సేవలను పారదర్శకంగా, వేగంగా, సులభంగా పొందే విధంగా చేయాలనే లక్ష్యంతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "ఈస్ అఫ్ లివింగ్ " కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, సింప్లిఫికేషన్ అఫ్ ప్రొసీజర్స్ ద్వారా విద్యుత్ కనెక్షన్ ప్రక్రియను సులభతరం చేయడం, ఛార్జీల అమలులో పారదర్శకతను తీసుకురావడమే లక్ష్యంగా కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఎలక్ట్రిసిటీ (రైట్స్ అఫ్ కన్స్యూమర్స్) రూల్స్, 2020 కు అనుగుణంగా, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఏ పి ఈ ఆర్ పి) 2013 నాటి రెగ్యులేషన్స్ లో అవసరమైన సవరణలు చేసిందని సీఎండి తెలిపారు.తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ అన్ని సర్కిళ్ళలో ఒకే విధమైన, పారదర్శక ఛార్జీలను అమలు చేయనున్నామని సీఎండీ తెలిపారు. ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్లు, ఎస్టిమేట్ తయారీ అవసరం లేకుండా వేగవంతమైన సేవలు అందించడం వలన వినియోగదారులు ముందుగానే కనెక్షన్ ఛార్జీలపై స్పష్టమైన అవగాహన పొందగలరని తెలిపారు. ఈ విధానం ద్వారా వినియోగదారులు ఎవరి మీదా ఆధారపడవలసిన అవసరం ఉండదన్నారు. ఏపీఈఆర్సీ కొత్త నియమావళి అమలుతో విద్యుత్ కనెక్షన్ జారీ ప్రక్రియ మరింత సరళంగా, పారదర్శకంగా, వేగవంతంగా మారనుందని సీఎండీ పృథ్వీతేజ్ తెలిపారు. ఈ కొత్త విధానంలో భాగంగా 150 కిలోవాట్ల వరకు ఉన్న కనెక్షన్లకు ఫిక్సడ్ కనెక్షన్ ఛార్జీలు నిర్ణయించబడ్డాయని ఆయన పేర్కొన్నారు. సైట్ ఇన్స్పెక్షన్, ఎస్టిమేట్ తయారీలపై ఆధారపడకుండా, సగటు కనెక్షన్ ఖర్చు ఆధారంగా ఈ ఛార్జీలు నిర్ణయించబడతాయని తెలిపారు. కనెక్షన్ ప్రక్రియ వేగవంతం కావడం ద్వారా వినియోగదారుల సంతృప్తి గణనీయంగా పెరుగుతుందని సీఎండీ తెలిపారు. అలాగే 1 కి.మీ పరిధిలో ఇప్పటికే విద్యుదీకరణ జరిగిన ప్రాంతాల్లో, 150 కిలోవాట్ల వరకు లోటెన్షన్ (ఎల్టీ) విద్యుత్ కనెక్షన్ కోరే వినియోగదారులు ఈ స్థిర ఛార్జీలకు అర్హులని తెలిపారు. 1 కి.మీ దూరానికి మించి ఉన్న ప్రాంతాలకు, కొత్త లేఅవుట్ల విద్యుదీకరణకు, వ్యవసాయ మరియు అనుబంధ కనెక్షన్లకు, అండర్‌గ్రౌండ్ కేబులింగ్ అవసరమయ్యే సందర్భాలలో ఈ ఎస్ టీ ఐ ఛార్జీలు వర్తించవన్నారు. అప్లికేషన్ ఫీజు, సెక్యూరిటీ డిపాజిట్ వంటి ఇతర రుసుములు మాత్రం ప్రస్తుత నియమావళి ప్రకారం కొనసాగుతాయని తెలిపారు. పాత విధానం ఇదివరకు కొత్త విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసిన తరువాత సైట్ ఇన్స్పెక్షన్, ఎస్టిమేట్ తయారీ వంటి ప్రక్రియల ఆధారంగా కనెక్షన్ ఛార్జీలు నిర్ణయించబడేవి.

## కోటి సంతకాల సేకరణ విజయవంతం చేద్దాం

**- పిలుపునిచ్చిన మొల్లి అప్పారావు**

**ఆరిలోవ, అక్టోబర్ 22, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఇప్పుడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం,ప్రభుత్వ మెడికల్ కాలేజిలను ప్రైవేట్ పరం చేస్తున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు. 12 వ వార్డు కార్యకర్తలు,నాయకులతో వార్డు అధ్యక్షుడు మొల్లి హేమంత్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు పాల్గొన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజిలను,ఇప్పటి కూటమి ప్రభుత్వం,పిపిపి పద్ధతిలో ప్రభుత్వ కాలేజీలను ప్రయివేట్ పరం చేసి,పేదవారికి వైద్య విద్య దూరం చేయడాన్ని నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ చేయాలని,దీనికి మీరు ప్రతీ ఒక్కరు ఇంటిఇంటికి వెళ్ళి,కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు చేస్తున్న మోసాన్ని తెలియపరచి,మద్దతుగా వారి వద్ద సంతకాలను సేకరించాలని, కార్యక్రమం 12 వ వార్డులో అత్యధికంగా సంతకాలు సేకరించాలని



అన్నారు. అనంతరం జిల్లా మునిసిపల్ విభాగం కార్యదర్శిగా నియమితులైన కన్నే టి సుబ్బారెడ్డిని సాలువ కప్పి మొల్లి అప్పారావు సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ విభాగం ప్రధాన కార్యదర్శి సత్తి మందారెడ్డి,రాష్ట్ర సోషల్ మీడియా విభాగం కార్యదర్శి బెవర జగదీష్,జిల్లా మునిసిపల్ విభాగం ప్రధాన కార్యదర్శి కన్నెటి సుబ్బారెడ్డి,జిల్లా ప్రచార విభాగం ప్రధాన కార్యదర్శి వి.జ్యోతి ప్రకాష్,ఈగల బుజ్జి, వినోద్, సీనియర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖ లో నకిలీ కరెన్సీ కలకలం..!

- మధ్యప్రదేశ్ ముఠా గుట్టు విప్పిన టాస్కోర్స్
- మిషనరీ..ప్రింటింగ్ పేపర్స్ స్వాధీనం..
- ఎంవిపి స్టేషన్ 100 మీటర్ల దూరం లో నకిలీ కరెన్సీ డెన్

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖలో గుట్టు చప్పుడు కాకుండా నకిలీ కరెన్సీ నోట్లను తయారు చేస్తున్న ముఠా గుట్టురట్టయింది.

టాస్క్ ఫోర్స్ కార్యాలయం 100 మీటర్ల సమీపంలోనే ఒక ఇంట్లో నిందితులు దొంగ నోట్లు తయారు చేస్తున్నట్లు పక్కా నిర్ధారణకు రావడంతో టాస్ఫోర్స్ పోలీసులు ఆకస్మిక దాడులు చేశారు. టాస్ఫోర్స్ దాడుల్లో పూర్తిస్థాయిలో నకిలీ కరెన్సీ వ్యవహారం వెలుగు చూసింది. ఈ దాడులలో టాస్క్ ఫోర్స్ పోలీసులు మిషనరీ తో పాటు నోట్లు, పేపర్లు కూడా సీజ్ చేశారు. మధ్యప్రదేశ్ కు చెందిన శ్రీ రాం గుప్త,పాల వరప్రసాద్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని ఎంవిపి



పోలీసులకు అప్పగించారు. వీరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. గత కొంతకాలంగా గుట్టు చప్పుడు కాకుండా మీరు అదే ప్రాంతంలో నకిలీ నోట్ల వ్యవహారం నడిలిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు తయారు చేసిన నోట్లు ఎక్కడికైనా తరలించారనే దానిపై పోలీసులు విచారణ చేస్తున్నారు. వీరి నుంచి ఢిల్లీ ప్రింటర్, లాప్టాప్, కరెన్సీ మధ్యలో వాడే థ్రెడ్స్ ను స్వాధీనం చేసుకున్నారు.



విశాఖపట్నం ఎయిర్పోర్ట్ చేరుకున్న రాష్ట్ర గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ గారికి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్, నగర పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చి, డీసీపీ మేరీ ప్రశాంతి తదితరులు.

### స్త్రీ శక్తి పథకంలో మార్పులు చేసి

# విద్యార్థులు, అరవై ఏళ్ళు పూర్తయ్యిన వృద్దులకు అమలు చేయాలి

- విద్యార్థులు ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న విద్యార్థులు

**మధురవాడ, అక్టోబర్ 22, మేజర్న్యూస్:** స్త్రీ శక్తి పథకం వల్ల ఉద్యోగస్తులు లబ్ధి పొందటం వల్ల బస్సు లు రద్దీ పెరిగి విద్యార్థులు తగిన సమయంలో కళాశాలకు చేరుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మారికవలస జంక్షన్ బస్సు స్టాప్ లో ఆర్ టీ సి బస్సుల కొరకు విద్యార్థులు, ప్రయానికులు అవస్థలు పడుతూ గంటల కొద్ది నిరీక్షస్తున్నారు. బుధవారం ఏ బస్సు వచ్చిన ఆర్ టీ సి బస్సు కు ముందు వెనుక వేలాడుతూ ప్రమాదకరంగా ప్రయాణిస్తూ



బస్సు లు కనిపించాయి. ఆ బస్సు స్టాప్ లో బస్సు ల కొరకు వేచి చూస్తున్న ప్రయానికులకు నిరీక్షణ తప్పటంలేదు. కొన్ని బస్సు లు ఎక్కేందుకు అవకాశంలేక బస్సు స్టాప్ లో నిలపకుండా వెళ్తున్నారు. బస్సు స్టాప్ దాటిన వెంటనే సిగ్నెల్స్ ఉంటాయి అక్కడ రెడ్ సిగ్నెల్ ఉన్న బస్సు రద్దీగా ఉన్నదని ఆపితే ఇంకొంత జనం ఎక్కుతారని రెడ్ సిగ్నెల్ ఉన్న లెక్క చేయకుండా ప్రమాదకరంగా బస్సు లను డ్రైవర్ లు లాగించేస్తున్నారు. దాంతో ఆ బస్సు స్టాప్ లో ఎక్కవలసిన ప్రయానికులేకాకుండా దిగవలసిన ప్రయానికులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకునే పరిస్థితి ఏర్పడుతుంది. బస్సు లు రద్దిగా ఉండటంతో ప్రమాదం అని తెలిసి వేలాడుతూ ప్రయాణించవలసి వస్తుంది. ఈ సమస్య అంతా స్త్రీ శక్తి పథకం ప్రారంభించిన అప్పటి నుండి మరింత ఎక్కువ అయ్యిందని స్థానిక ప్రయానికులు ఆవేదన వ్యక్తం చేసారు. అసలు స్త్రీ శక్తి పథకం ప్రభుత్వానికి చాలా భారం అని స్త్రీ శక్తి పథకం వల్ల ఎటువంటి ప్రయోజనం లేదని విశ్లేషకులు తెలుపుతున్నారు. ప్రభుత్వానికి మేనిఫెస్టోలో పొందుపరచిన పథకం అమలు చేశామని చెప్పుకునేందుకు తప్ప ఆ పథకం వల్ల చాలా నష్టమని తెలిపారు. ఆ పథకం అమలులో పరిశీలించి విద్యార్థులకు 60 ఏళ్ళు పైబడ్డ వృద్దులకు ఉచితం పెడితే బాగుంటుందని సూచిస్తున్నారు. స్త్రీ శక్తి పథకం వల్ల వేలకు వేలు తీసుకునే మహిళలు కూడా ఉచిత పతకం వల్ల ఆర్ టీ సి బస్సు లు ఎక్కుతున్నారని అందువల్ల ఈ పథకం లో మార్పులు చేసి విద్యార్థులు, వృద్దులకు అమలయ్యేవిధంగా మార్పు చేయాలనీ మహిళ విద్యార్థులు కోరుతున్నారు. స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం నిరూపయోగం అవుతుంది మహిళా విద్యార్థులు. ఉద్యోగస్థులకు స్త్రీ శక్తి పథకం వర్తింపచేయటంతో వారి సొంత వాహనాలను విడిచి ఉచిత బస్సులు ప్రయాణం ఉపయోగించుకుంటున్నారు. వేలకు వేలు ఆదాయం ఉన్న మహిళలకు ఈ పథకం వర్తింపచేయటం వల్ల ఆర్ టీ సి బస్సు లకు వచ్చే బస్సు పాస్ లు తగ్గిపోయాయి. ఆర్టీసీ పై పెను భారం పడుతుందో. ప్రభుత్వం మోయలేని భారాన్ని మోస్తూ ఈ స్త్రీ శక్తి పథకం అమలు చేయటం ఉపయోగం లేదని కొందరి అభిప్రాయం. బస్సు లు రద్దీ పెరిగి విద్యార్థులు, పాఠశాలలకు, కళాశాలాలకు ఆలస్యం గా వెళ్ళటం, వచ్చే సమయం లో మరింత ఆలస్యం అవుతుండటం తో అలసిపోయి వస్తున్నారని విద్యార్థుల తల్లి తండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలసిపోయి రావటం తో ఇంటికి వచ్చి రివిజన్ చేసుకోలేకపోతున్నారని అంటున్నారు. అందువల్ల అనారోగ్యాలా పాలవుతున్నారని వాపోతున్నారు. కావున ఈ పథకం పై ఆలోచన చేసి కూటమి ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం లో మార్పులు చేయాలని కోరుతున్నారు.

### ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లుతున్న

# అయ్యప్ప స్వామి సేవాపీఠం...

**భీమునిపట్నం, అక్టోబర్ 22, మేజర్న్యూస్:** భీమునిపట్నం మండలం లక్ష్మీపురం అయ్యప్పస్వామి సేవాపీఠంలో నిర్వహిస్తున్న మహా నారాయణసేవ నిత్యాన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు



గంటా శ్రీనివాసరావుకు అయ్యప్పస్వామి సేవాపీఠం ధర్మకర్త గాడు తాతినాయుడు మంగళ వాయిద్యాలతో మేళ తాలాలతో స్వాగతం పలుకుతూ ఆహ్వానించారు. తదుపరి ఎమ్మెల్యే అయ్యప్పస్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురుస్వామి గాడు తాతినాయుడు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును సాలువా సత్కరించి వేదమంత్రాలుతో ఆశీర్వదించారు గత తొమ్మిది సంవత్సరాల నుండి ధర్మకర్త గాడు తాతి నాయుడు పర్యవేక్షణలో నిర్వహిస్తున్న 41 రోజులు మహానారాయణసేవ నిత్య అన్నసమారాధన కార్యక్రమం భీమిలి నియోజకవర్గం పరిధిలోగల భీమిలి,పద్మనాభం, ఆనందపురం మండల గ్రామాల నుండి వందలాదిమంది దీక్షాపరులు అయ్యప్ప,భవాని,శివ వెంకటేశ్వరస్వామి దీక్షపరులుకు ఎంతో నియమనిష్ఠలతో దాతలు సహాయ సహకారాలతో గత 9 ఏళ్లుగా నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహించడం గొప్ప అభినందనీయమణి స్వామివారి కృపాక టాక్షముతో ఇంతటి గొప్ప సేవా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించడం చాలా అభినందనీయమని గురు స్వామి తాతి నాయుడును ఆయన శిష్య బృందాన్ని గంటా శ్రీనివాసరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ఇన్చార్జ్ చిక్కాల. విజయబాబు, జడ్పిటిసి

# అష్ఫకుల్లా ఖాన్ వర్ధంతిని ప్రభుత్వం నిర్వహించాలి

- ఆయన గురించి ఎంతమందికి తెలుసు?
- బ్రిటిష్ ప్రభుత్వం ఆయన్ను ఉరితీసింది
- ఆయనా భగత్సింగ్, చంద్రశేఖర ఆజాద్ లాంటివారే
- ఏఐబీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి నిర్వహిస్తాం
- పార్టీ జాతీయ సమన్వయకర్త పూర్ణచంద్రరావు




**విశాఖపట్నం, అక్టోబర్ 22, మేజర్న్యూస్:** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు అష్ఫకుల్లా ఖాన్ గురించి ఎవరికీ పెద్దగా తెలియకపోవడం దురదృష్టకరమని ఆలిండియా బహుజన సమాజ్ పార్టీ (ఏఐబీఎస్పీ) జాతీయ సమన్వయకర్త, మాజీ డీజీపీ జె.పూర్ణచంద్రరావు అన్నారు. భారత దేశపు ముద్దుబిడ్డ, ప్రముఖ స్వాతంత్ర సమర వీరుడు షహీద్ ఆష్ఫాకుల్లా ఖాన్ 125వ జయంతి, ఉత్సవ వేడుకలు సందర్భంగా సీఐ ఇలియాస్ అహమ్మద్ ఆధ్వర్యంలో విశాఖపట్నం ద్వారకానగర్లోని గల పౌర గ్రంథాలయంలో ఆయన తమ పార్టీ నాయకులతో కలిసి బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆషాఫాకుల్లా ఖాన్ చిత్ర. పటానికి గులాబీ పుష్పలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా పూర్ణచంద్రరావు విలేఖరులతో మాట్లాడుతు "కాకోరి రైలు దాడి లో పాల్గొన్నందుకు అష్ఫకుల్లా ఖాన్ను బ్రిటిష్ ప్రభుత్వం 1927 డిసెంబర్ 19న ఉరితీసిందిన్నారు. అక్టోబర్ 22 ఆయన జయంతి ఉరితీసే సమయానికి ఆయన వయసు కేవలం 27 సంవత్సరాలు మాత్రమేనని,అష్ఫకుల్లా ఖాన్ హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్లో పనిచేశారన్నారు.దేశమాత రక్షణ కోసం ఆయన కృషి చేసిన కృషి అమోఘం అని, తన ప్రాణాలను లెక్కచేయకుండా భగత్ సింగ్ లాగే పోరాటం చేశారన్నారు.ఇటీవల అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారని,చంద్రశేఖర ఆజాద్ కూడా అష్ఫకుల్లా ఖాన్తో కలిసి పనిచేశారన్నారు. ఆయన్ని బ్రిటిష్ ప్రభుత్వం కాల్చిచంపిందని, కానీ మతవివక్ష ఎలా ఉంటుందో చూడండని,భగత్ సింగ్, చంద్రశేఖర ఆజాద్ గురించి అందరికీ తెలుసు నని,. వాళ్ల జయంతి, వర్ధంతులను ఘనంగా నిర్వహిస్తారు,ప్రస్తుతిస్తారు కానీ అష్ఫకుల్లాఖాన్ గురించి ఎంతమందికి తెలుసు? నన్నారు. ఆయన జయంతిని, వర్ధంతి నాడు ప్రభుత్వం నివాళు లు అర్పించకపోవడం సరికాదని, డిసెంబరు 19వ తేదీన అష్ఫకుల్లా ఖాన్ వర్ధంతి ఉందని,ఆ కార్యక్రమాన్ని ప్రభుత్వ పరంగా నిర్వహించాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు.. ఏఐబీఎస్పీ తరపున అన్ని జిల్లాల్లో ఈ వీరుడికి నివాళులు అర్పించే కార్యక్రమాలు చేస్తాం మని,ముస్లిం బీసీ ల వివక్షకు కారణం చట్టసభల్లో వారికి తగిన ప్రాతినిధ్యం లేకపోవడమేనని, అందుకే అష్ఫాకుల్లా ఖాన్ కి నివాళులు అర్పించారని అన్నారు. ముస్లిం ఎమ్మెల్యేలు రాష్ట్రంలో ముగ్గురే ఉన్నారని మన ముస్లిం జనాభా కన్నా తక్కువ జనాభా ఉన్న తమిళనాడు ముస్లిం లకు 9 ముస్లిం ఎమ్మెల్యేలు ఉన్నారని తెలిపారు. ముస్లిం జనాభా కన్నా తక్కువ జనాభా ఉన్న రెడ్డి కమ్మ ఎమ్మెల్యేలు 67 మంది ఉన్నారని అందుకనే రాష్రపాలన బీసీ ఎస్సీ ఎస్టీ ముస్లింలకు న్యాయం చేసే విధంగా ఉండదని ఏఐబీఎస్పీ ముస్లిం హక్కులకోసం పోరాటం చేస్తుందని పూర్ణ చంద్రరావు తెలిపారు.సీఐ ఇలియాస్ అహమ్మద్ మాట్లాడుతు. స్వాతంత్ర పోరాటం లో దేశం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన త్యాగ ధనులైన అమర వీరులలో మొదటి ముస్లిం అమర వీరుడు అస్ఫాకుల్లా ఖాన్ అని తెలియజేసారు. అస్ఫాకుల్లా ఖాన్ ను హిందూ ముస్లిం లు ఐక్య పోరాటానికి ప్రతీకగా స్మరించు కోవాలన్నారు. స్వేచ్ఛా దేశంలో యువకులు, జాతీ నిర్మాతలు కావాలని కోరుకున్న అస్ఫాకుల్లా ఖాన్ త్యాగాన్ని స్మరించు కుంటూ రాజ్యాంగం నిర్దేశించిన స్వేచ్ఛ సమానత్వం తో,, సోదర భావం గల సమాజాన్ని స్థాపించేందుకీ మనం అంతా ముందుకు నడవాలని అని అన్నారు. ముందుగా మౌలానా ఇదాయ్ తుల్లా ఖురాన్ పారాయణం తో ప్రారంభమైన, ఈ కార్యక్రమం లోపాడేరు మాజీ ఎమ్మెల్యే లకే రాజారావు, సీనియర్ అడ్వకెట్ హాబిబుల్లా, ప్రొఫెసర్ ఇక్బాల్, డా ఖాజా, టీడీపీ మైనార్టీ లీడర్ చిన రెహమాన్, ఆల్ మాస్క్ అధ్యక్షులు అహ్మదుల్లా ఖాన్, కార్పొరేటర్ బర్కత్ అలీ, తులసి దాస్, ఎస్ ఎం ఫైసిద్దున్, తదితరులు పాల్గొన్నారు.